


visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

శనివారం | 29 మార్చి 2025 | హైదరాబాద్


సంపుటి 18 | సంచిక 157

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహళ. అమావాస్య సా.5.02, ఉత్తరాభాద్ర రా.8.18 వర్జ్యం ఉ.6.44 నుంచి 8.14 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.22 నుంచి 7.56 వరకు

## ఇక మీ మెసేజ్‌లు అన్నీ చదివేస్తారు




6లో

● కేంద్రం సంచలన నిర్ణయం ● ఆదాయపు పన్ను 2025 బిల్లుపై కేంద్ర ఆర్థిక మంత్రి వ్యాఖ్యలు

మరికొద్ది రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. అలాంటి వేళ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు.

## హనుమకొండలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ



2లో

● కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాజకీయాల్లో కొత్త మార్పులు ● సభ కోసం భారీ ఏర్పాట్లు

హనుమకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ గురించి బీఆర్ఎస్ నేతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

● 191 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 72 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ ● 3.57 శాతం పతనమైన ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు

## దుబ్బాకలో స్కిల్ వర్సిటీ ఏర్పాటుకు స్థల పరిశీలన



2లో

ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

సీఎం రేవంతడ్డిని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రేవంతడ్డి సానుకూలంగా స్పందించారు. స్థల పరిశీలనకు దుబ్బాక వెళ్లాలని సీఎంవోకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు హబ్సీపూర్–లచ్చపేట్ 2 వరుసల రోడ్డుకు రూ.35 కోట్లు మంజూరు చేశారు.

# మయన్మార్‌లో భారీ భూప్రళయం

● కూలిన 1,000 పడకల ఆసుపత్రి ● మయన్మార్ రాజధాని నేపిడాలో ఘటన ● రిక్టర్ స్కేల్‌పై 7.7గా నమోదు బెంబేలెత్తిపోయిన ప్రజలు ● చైనా, బంగ్లాదేశ్, దావోస్‌లోనూ భూప్రకంపనలు ● భూకంపాలపై ప్రధాని మోడీ ఆరా ● బ్యాంకాక్, మయన్మార్‌కి అండగా ఉంటామని హామీ



6లో

తాజా భూకంపం తీవ్రతకు మయన్మార్ రాజధాని నేపిడాలోని 1,000 పడకల ఆసుపత్రి కుప్పకూలింది. దీంతో అత్యధికంగా క్షతగాత్రులు ఇక్కడే ఉండొచ్చని అనుమానిస్తున్నారు. కొత్తగా నిర్మించిన ఈ ఆసుపత్రికి ఇంకా పేరు పెట్టలేదు. ఈ ప్రాంతంలో ఆందోళనకర పరిస్థితి నెలకొంది. ఇక్కడ అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఓ ఆంగ్లవార్తా సంస్థ కూడా పేర్కొంది. చాలా మంది తమ ఆత్మీయుల కోసం శిథిలాల్లో గాలింపు కొనసాగిస్తున్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు డిజిటల్ ఇండియా

## వాట్ ఇండియా థింక్స్ టుడే శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోడీ

● పదకొండు సంవత్సరాలలో దేశం సాధించిన పురోగతిపై వ్యాఖ్యలు ● జిడిపిని రెట్టింపు చేయడం అంటే సంఖ్యలను మార్చడం కాదు ● 25 కోట్ల మంది పేదలను పేదరికం నుంచి బైటకు తీసుకురావటం ● 2 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని హర్షం ● దేశం సాధించిన అద్భుతమైన విజయాల ప్రస్తావన



6లో

భారతదేశం నేడు ఏం ఆలోచిస్తుందో, ప్రపంచం రేపు ఆ ఆలోచన చేస్తుందనేది ఈ మధ్య కాలంలో అనేక సందర్భాల్లో జరుగుతున్న వాదన. అందుకే ఈ విషయాన్ని నొక్కి చెప్పేందుకు భారతదేశంలోనే అతి పెద్ద న్యూస్ నెట్‌వర్క్ టీవీ 9 ఢిల్లీ వేదికగా నిర్వహిస్తోన్న ప్రతిష్ఠాత్మక వాట్ ఇండియా థింక్స్ టుడే శిఖరాగ్ర సదస్సు ది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం



2లో

● బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు ● ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య రావొద్దు ● జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలి ● మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం ● రివ్యూ మీటింగులో మంత్రి పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క, వేం నరేందర్ రెడ్డి

## పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనగరం



2లో

● 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అభాగ్యనగరం ● ట్విట్టర్ వేదికగా కేటీఆర్

ఎదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనగరం.. 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అభాగ్యనగరం: కేటీఆర్ హైదరాబాద్: పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనంగరంగా ఉన్న హైదరాబాద్ 15 నెలల అసమర్థ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

## స్పీకర్ గడ్డం V/S మంత్రి పొన్నం


● కరాటే ఛాంపియన్‌షిప్‌లో అసక్తికర సన్నివేశం ● గచ్చిబౌలిలో కరాటే ఛాంపియన్షిప్ గ్రాండ్ ఓపెనింగ్ ● ప్రముఖ నేతల సమక్షంలో పోటీలు ప్రారంభం! ● ప్రత్యేక ఆకర్షణగా నిఖత్ జరీన్



2లో

తెలంగాణ రాజకీయ వేదిక నుంచి కరాటే మ్యాట్పైకి.. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేరుగా కరాటే రింగ్లో తలపడ్డారు! ఇదేదో యాక్షన్ సినిమా సన్నివేశం కాదు, హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో వాస్తవంగా జరిగిన విశేషం. శుక్రవారం గచ్చిబౌలి స్టేడియంలో 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 ఘనంగా ప్రారంభమైంది.

## అంతా ఇంతే!



అయితే ప్రయోగరాజ్‌లో నిర్వహిద్దాం సార్

## నేరస్తులపై డేగ కన్ను

● నేరస్తుల గుర్తింపులో ముందడుగు ● బాధితులకు సహాయం చేయడంలో సైబర్ క్రైమ్ పోలీసులు




2లో

పెరుగుతున్న జనాభాతో, నేర సంఘటనలు సహజంగానే అదే నిష్పత్తిలో పెరుగుతాయని భావిస్తున్నారు. అయితే చట్టాన్ని అమలు చేయడంలో తెలంగాణ పోలీసులు సమర్థమైన ప్రయత్నాలు చేస్తున్నారు. నేరాల గుర్తింపు, నివారణ మరియు సైబర్ క్రైమ్ బాధితులకు వారు కోల్పోయిన మొత్తాన్ని తిరిగి వారికి చెల్లించడంలో ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ పోలీసులు విధి నిర్వహణలో జాతీయస్థాయిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. శాంతి భద్రతలను కాపాడడంలో తెలంగాణ పోలీసు శాఖ దేశంలోనే పేరు సంపాదించుకుంది. కేసుల పెరుగుదలకు ముఖ్య కారణాలలో ఒకటి తెలంగాణ పోలీసుల స్వేచ్ఛాయుతమైన రిజిస్ట్రేషన్ విధానం, ప్రతి ఫిర్యాదును నమోదు చేయడం జరుగుతుంది.

# అత్యంత శక్తిమంతుల జాబితాలో సీఎం రేవంత్ రెడ్డి

● 2025 సంవత్సరానికి ద ఇండియన్ ఎక్స్ప్రెస్ జాబితా ● వంద మంది అత్యంత శక్తిమంతుల్లో 28వ స్థానం ● గతేడాదితో పోల్చితే 11 స్థానాలు మెరుగైన సీఎం స్థానం

తన పరిపాలనా నైపుణ్యం.. ప్రభావంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. ద ఇండియన్ ఎక్స్ప్రెస్ 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు.



2లో

# తాగు నీటి సరఫరాకు ఇబ్బందులు రావద్దు

● క్షేత్రస్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు నివేదించండి ● వారంలో 4 రోజులు మిషన్ భగీరథ ఇంజనీర్లు అందుబాటులో ఉండాలి ● అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునే విధంగా ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయిస్తున్నాం ● మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



2లో

తెలంగాణలో తాగు నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మహిళా, శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారలను ఆదేశించారు. శుక్రవారం జిల్లాల వారీగా తాగు నీటి సరఫరా పై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి సీతక్క. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు నివేదించాలన్నారు.



# హనుమకొండలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ

● కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాజకీయాల్లో కొత్త మార్పులు ● సభ కోసం భారీ ఏర్పాట్లు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: హనుమకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ గురించి బీఆర్ఎస్ నేతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎల్కతుర్తిలో జరగబోయే రజతోత్సవ సభ కొత్త తరానికి కొత్త ఆలోచనలు కలిగించే వేదికగా మారుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపిన ఘనత బీఆర్ఎస్దే అని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్పై విమర్శలు చేశాయని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటికన్నా ప్రత్యేకమని అన్నారు. మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, 25 వసంతాల పండుగకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుందని చెప్పారు.

కేసీఆర్ స్పెషల్ ఆదేశాల మేరకు సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ 25 వసంతాల పండుగను వరంగల్లో జరపడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల వసతులు అందించాలని కేసీఆర్ ఆదేశించారని తెలిపారు.

ఈ సభ కోసం విశాల స్థలాన్ని కేటాయించామని, సభ నిర్వహణ కోసం రైతులు ఎన్వోసీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సభతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకుంటాయని నేతలు అభిప్రాయపడ్డారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

● బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు ● ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య రావొద్దు ● జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలి ● మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం ● రివ్యూ మీటింగులో మంత్రి పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క, వేం నరేందర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై.., అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టి పరిస్దితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తి చేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీటి సరఫరాకు ఇబ్బందులు రావద్దు

● క్షేత్రస్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు నివేదించండి ● వారంలో 4 రోజులు మిషన్ భగీరథ ఇంజనీర్లు అందుబాటులో ఉండాలి ● అత్యవసర పరిస్థితుల్లో వినియోగన్చుకునే విధంగా ప్రత్యేక బడ్జెట్ ను కేటాయిస్తున్నాం ● మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణలో తాగు నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మహిళా, శిశుసంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) అధికారలను ఆదేశించారు. శుక్రవారం జిల్లాల వారీగా తాగు నీటి సరఫరా పై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి సీతక్క. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు నివేదించాలన్నారు. వారంలో నాలుగు రోజులు మిషన్ భగీరథ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలోనే ఉండాలి. మండలంను యూనిటీగా తీసుకుని ఎంపీడీవో, ఇంట్రా ఏఈ, గ్రిడ్ ఏఈ, మండల స్పెషల్ ఆఫీసర్ లతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం. ఈ కమిటీలు సమన్వయంతో పని చేసి ఎక్కడ తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి. వరుసగా పండుగలు వస్తున్నాయి.. ప్రజలంతా ఊర్లలోనే ఉంటారు..మూడు రోజుల పాటు తాగు నీటి సరఫరాకు ఇబ్బందులు రావద్దు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగన్చుకునే విధంగా ప్రత్యేక బడ్జెట్ ను కేటాయిస్తున్నాం. పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, ఎలక్ట్రిసిటీ పనుల వల్ల ఎక్కడెక్కడ మిషన్ భగీరథ పైపులు దెబ్బతింటున్నాయి

దీనివల్ల అక్కడక్కడ తాత్కాలికంగా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్లతో, వర్క్ ఇన్స్పెక్టర్లతో సమన్వయం చేసుకొని అభివృద్ధి పనుల సందర్భంగా మిషన్ భగీరథ పైపులు డ్యామేజ్ కాకుండా చూసుకోవాలి. ఏదైనా ఆవాసాల్లో నీటి సరఫరా లో ఏదైనా సమస్యలు తలెత్తితే.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలి. స్థానికంగా నీటి వనరులు అందుబాటులో ఉన్నచోట బోర్ వెల్స్ ను హైర్ చేసుకోవాలి. గత పది సంవత్సరాల్లో వేల సంఖ్యలో బోర్లను పట్టించుకోలేదు. మేము వాటన్నిటిని మరమత్తులు చేసి సిద్ధంగా ఉంచాం. మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు గాని గ్రామాలను ప్రత్యేకంగా పరిగణించాలి. కొందరు తమ వీధుల్లో బోర్లు వేయించుకునేందుకు తాగునీటి సమస్యలు ఉన్నట్టుగా చెబుతున్నారు. తాగునీటి సరఫరాకు అవసరమైనంత నీటి నిల్వలు ఉన్నాయి. కొత్త బోర్ల వైపు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పించండి. ఎమ్మెల్యేలతో మిషన్ భగీరథ అధికారులు సమావేశం కావాలి.వారి అభిప్రాయాలకు అనుగుణంగా నీటి సరఫరాపై చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.

# స్పీకర్ గడ్డం వర్సెస్ మంత్రి పొన్నం

● కరాటే ఛాంపియన్షిప్లో ఆసక్తికర సన్నివేశం ● గచ్చిబౌలిలో కరాటే ఛాంపియన్షిప్ గ్రాండ్ ఓపెనింగ్ ● ప్రముఖ నేతల సమక్షంలో పోటీలు ప్రారంభం! ● ప్రత్యేక ఆకర్షణగా నిఖత్ జరీన్




తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: తెలంగాణ రాజకీయ వేదిక నుంచి కరాటే మ్యాట్పైకి.. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేరుగా కరాటే రింగ్లో తలపడ్డారు! ఇదేదో యాక్షన్ సినిమా సన్నివేశం కాదు, హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో వాస్తవంగా జరిగిన విశేషం. శుక్రవారం గచ్చిబౌలి స్టేడియంలో 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం రసవత్తరంగా సాగుతున్న వేళ, నిర్వాహకులు స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్లకు గౌరవార్థం కరాటే బ్లాక్ బెల్ట్లు ప్రదానం చేశారు. కరాటే బెల్టు అందుకున్న వెంటనే, ఇద్దరు నేతలు కరాటే పోజులిస్తూ ఫోటోలకు ఫోజులిచ్చారు. నేతల సరదా పోజులు చూసి వేదికపైనే కాక, ప్రేక్షక లోకంలోనూ కాసేపు హర్షధ్వానాలు మార్మోగాయి. మామూలుగా సభల్లో మాటలతోనే ఎదిరించే రాజకీయ నాయకులు, ఇప్పుడు కరాటే రింగ్లో తలపడుతున్నట్టుగా కనిపించడం విశేషమైంది. మూడురోజుల పాటు కొనసాగనున్న ఈ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ ప్రారంభోత్సవానికి భారత బాక్సింగ్ ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్ హాజరవ్వడం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆమె తన స్పీచ్లో యువ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రీడా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో ప్రతిభ చూపే క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది. క్రీడల ద్వారా యువత శారీరకంగా, మానసికంగా బలపడాలి అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, క్రీడలు మన జీవితంలో చాలా ప్రాముఖ్యత కలిగి ఉంటాయి. క్రీడల్లో పాల్గొంటే లైఫ్లో ఎదురయ్యే ప్రతీ సవాలును ధైర్యంగా ఎదుర్కోవచ్చు అని తెలిపారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం క్రీడల్లో ముందంజలో ఉండాలని, ప్రభుత్వ సహాయంతో క్రీడా సౌకర్యాలు మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం అని తెలిపారు. క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, ఈ ఛాంపియన్షిప్ ద్వారా ఎంతోమంది యువ క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. రాబోయే రోజుల్లో మరింత గొప్ప స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నాం అని చెప్పారు. ఈ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో దేశవ్యాప్తంగా వేలాది మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. క్రీడాభిమానులకు ఇది ఒక అద్భుతమైన అనుభూతిని అందించే అవకాశముంది. రాబోయే మూడు రోజుల్లో వివిధ విభాగాల్లో ఆసక్తికరమైన పోటీలు జరగనున్నాయి. క్లుప్తంగా చెప్పాలంటే, ఈ కరాటే ఛాంపియన్షిప్ ప్రారంభోత్సవం నేతల సరదా ముమ్మరాలతో, క్రీడా ప్రాధాన్యతను చాటిచెప్పే ప్రసంగాలతో, యువ క్రీడాకారుల ఉత్సాహంతో జయప్రదంగా సాగింది.

# దర్యాప్తునకు సహకరించండి

నటి విష్ణుప్రియకు హైకోర్టు ఆదేశం



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: బెట్టింగ్ యాప్స్ కేసులో నటి విష్ణుప్రియ దాఖలు చేసిన పిటిషన్పై హైకోర్టు లో విచారణ జరిగింది. మియాపూర్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ను కొట్టివేయాలని నటి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎఫ్ఐఆర్ కొట్టివేయడానికి, దర్యాప్తుపై స్టే విధించేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దర్యాప్తునకు సహకరించాలని విష్ణుప్రియను ఆదేశించిన కోర్టు.. చట్ట ప్రకారం ముందుకెళ్లాలని పోలీసులకు స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్స్కు ప్రచారం చేసిన పలువురు నటీనటులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనగరం


● 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అభాగ్యనగరం ● ట్విట్టర్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనగరం.. 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అభాగ్యనగరం: కేటీఆర్ హైదరాబాద్: పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనంగరంగా ఉన్న హైదరాబాద్ 15 నెలల అసమర్థ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని, అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురకలంటించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనగరం.. 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అభాగ్యనగరం. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్లో తగ్గిన ఇండ్ల కొనుగోళ్లు. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు. రియల్ ఢమాల్.. ఇన్ఫ్రా సజీవ సమాధి. మూసీ, హైడ్రా పేరుతో మూటలు కడుతున్న కాంగ్రెస్ గద్దలు. అమ్మకాలు జరగక ఆందోళనలో రియల్టర్లు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి. హైదరాబాద్లో గత త్రైమాసికంలో 49 శాతం తగ్గిన ఇళ్ల విక్రయాలు. ఆఫీస్ లీజింగ్ కూడా అధఃపాతాళానికి. 2025 జనవరి-మార్చి మధ్య 41 శాతం తగ్గుదల. కాంగ్రెస్ సర్కార్ దూరదృష్టి లేని, అసమర్థ విధానాలే ఈ పతనానికి కారణం. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోండి. అబద్ధాలు చెప్పడం కాదు.. అభివృద్ధి చేయడం నేర్చుకోండి. అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# నేరస్తులపై డేగ కన్ను

● నేరస్తుల గుర్తింపులో ముందడుగు ● బాధితులకు సహాయం చేయడంలో సైబర్ క్రైమ్ పోలీసులు




**2023, 2024–2025 సంవత్సరాలకు సైబర్ నేరాల వివరాలు....**

వివరణ 2023 2024- 2025
1 మొత్తం సిమ్ము బ్లాక్ 24,227 15,020 319
2 మొత్తం ఐ ఎం ఈ ఐ లు బ్లాక్ 171 10,214 5,212
3 మొత్తం యు ఆర్ ఐ లు బ్లాక్ 2,202 1,962 124.

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పెరుగుతున్న జనాభాతో, నేర సంఘటనలు సహజంగానే అదే నిష్పత్తిలో పెరుగుతాయని భావిస్తున్నారు. అయితే చట్టాన్ని అమలు చేయడంలో తెలంగాణ పోలీసులు సమర్థమైన ప్రయత్నాలు చేస్తున్నారు. నేరాల గుర్తింపు, నివారణ మరియు సైబర్ క్రైమ్ బాధితులకు వారు కోల్పోయిన మొత్తాన్ని తిరిగి వారికి చెల్లించడంలో ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ పోలీసులు విధి నిర్వహణలో జాతీయస్థాయిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. శాంతి భద్రతలను కాపాడడంలో తెలంగాణ పోలీసు శాఖ దేశంలోనే పేరు సంపాదించుకుంది. కేసుల పెరుగుదలకు ముఖ్య కారణాలలో ఒకటి తెలంగాణ పోలీసుల స్వేచ్ఛాయుతమైన రిజిస్ట్రేషన్ విధానం, ప్రతి ఫిర్యాదును నమోదు చేయడం జరుగుతుంది. సైబర్ క్రైమ్ నేరాలకు సంబంధించి బాధితులు కోల్పోయిన మొత్తాన్ని తిరిగి రాబట్టేందుకు స్వేచ్ఛగా ఫిర్యాదులను రిజిస్టర్ చేయడం జరుగుతుంది. తద్వారా ప్రజలలో పోలీసు శాఖ పట్ల నమ్మకాన్ని కలిగించడం మరియు బాధితులకు న్యాయం జరిగేలా చూడటం లక్ష్యంగా పెట్టుకుంది. ఫిర్యాదుదారులు ఏ రకమైన సంకోచం లేకుండా ముందుకు వచ్చి తమ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చును. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరాలు ముఖ్యమైన సవాలుగా మారాయి. తెలంగాణ పోలీసులు ఈ ధోరణిని గుర్తించి, ఆన్లైన్ మోసాలు, ఫిషింగ్ స్కామ్లు, ఆర్థిక మోసాలు, దొంగతనం వంటి సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి చర్యలు తీసుకుంటున్నారు. న్యాయం చేయడానికి మాత్రమే కాకుండా, బాధితులు కోల్పోయిన డబ్బును తిరిగి పొందడంలో సహాయపడటానికి కూడా సైబర్ నేరాల కేసులను నమోదు చేస్తున్నారు.బాధితులకు డబ్బును తిరిగి ఇవ్వడానికి తెలంగాణ పోలీసులు ముందస్తుగా నమోదు చేసిన కేసుల కారణంగా నేరల సంఖ్య పెరిగినట్లుగా గణాంకాలు చెప్తున్నాయి. దొంగిలించబడిన మొత్తాలను బాధితులకు త్వరగా తిరిగి ఇవ్వడం కోసం ఫిర్యాదులను స్వేచ్ఛగా నమోదు చేస్తున్నారు. సైబర్ నేరాల గుర్తింపు మరియు రికవరీలో 2024 సంవత్సరంలో బాధిత వ్యక్తులకు ₹183 కోట్ల తిరిగి రాబట్టగలిగారు. హత్యలు, దొంగతనాలు, దోపిడీలు, భౌతిక దాడులు మరియు ఆస్తులకు సంబంధించిన నేరాలు వంటి సాంప్రదాయ నేరాలు గత కొన్ని సంవత్సరాలుగా తగ్గుముఖం పడుతున్నప్పటికీ, సైబర్ నేరాలు గణనీయంగా పెరిగాయి. ఈ మార్పుకు ప్రధానంగా సాంకేతిక నైపుణ్యం మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాల కోసం డిజిటల్ ప్లాట్ఫామ్లను ఉపయోగించే నేరస్థులలో పెరుగుతున్న అవగాహన కారణం. సైబర్ బెదిరింపుల నుండి ముందుండటానికి తెలంగాణ పోలీసులు తమ సైబర్ సామర్థ్యాలు, ట్రాకింగ్ విధానాలు మరియు నివారణ వ్యూహాలను నిరంతరం అప్గ్రేడ్ చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా బాధితులకు పోలీసుల చర్యలు ఉపశమనం కలిగించాయి. బాధితుల కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు విస్తృత ప్రయత్నం చేస్తున్నారు. కేసులు నమోదు చేయడం, బాధితులకు సహాయం చేయడం, శాంతిభద్రతలను కాపాడటమే కాకుండా ప్రజల నమ్మకాన్ని పొందుతున్నారు. సాంకేతికతతో నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రయత్నిస్తున్నారు.తెలంగాణ పోలీసులు ఇతర చర్యలు తీసుకోవడంతో పాటు, పెద్ద సంఖ్యలో నేరస్థుల సిమ్ము, ఐ ఎం ఈ ఐ ఎస్ లు యు ఆర్ లను బ్లాక్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

## దుబ్బాకలో స్కిల్ వర్సిటీ ఏర్పాటుకు స్థల పరిశీలన

ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః సీఎం రేవంతడ్డిని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రేవంతడ్డి సానుకూలంగా స్పందించారు. స్థల పరిశీలనకు దుబ్బాక వెళ్లాలని సీఎంవోకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు హబ్సీపూర్-లచ్చపేట్ 2 వరుసల రోడ్డుకు రూ.35 కోట్లు మంజూరు చేశారు. హామ్ మోడల్లో ఆ రోడ్డును అభివృద్ధి చేస్తామని అధికారులు తెలిపారు. అడిగిన వెంటనే స్పందించిన రేవంతడ్డికి దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన కొత్త ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## శాసన మండలిలో బీఆర్ఎస్ బలమైన వాయిస్ వినిపించింది

ఎమ్మెల్సీగా రిటైర్ అవుతున్న వారు..
ప్రజలకు పార్టీకి ఎంతో సేవ చేశారు.. : ఎమ్మెల్సీ కవిత



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ప్రజల పక్షనా శాసన మండలిలో బలమైన వాయిస్ వినిపించారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, మిర్చి పంటకు మద్దతు ధర, పెళ్లి చేసుకునే ఆడ పిల్లలకు తులం బంగారంపై గట్టిగానే ప్రభుత్వాన్ని ప్రశ్నించామన్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి మహిళలను ఉద్దేశించి పరుష పదజాలు ఉపయోగించారని పేర్కొనింది.

ప్రభుత్వాన్ని ఎన్ని సార్లు నిలదీసిన వారి దగ్గర నుంచి కనీస సమాధానం కూడా రాలేదని చెప్పుకొచ్చింది. అలాగే, ఎమ్మెల్సీలుగా రిటైర్ అవుతున్న వారు.. ప్రజలకు పార్టీకి ఎంతో సేవ చేశారు అని ఎమ్మెల్సీ కవిత వెల్లడించింది.

## ఎస్ఎల్బీసీ టన్నెల్లో నిర్విరామంగా సహాయక చర్యలు

ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి సమీక్ష

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః నాగర్కర్నూల్ జిల్లాలోని దోమలపెంట ఎస్ఎల్బీసీ సొరంగంలో సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. సొరంగం లోపల జరుగుతున్న సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక బృఎందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్ లోపల చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు నిరంతరాయంగా పనిచేస్తున్న సహాయక బృఎందాల సహాయక చర్యలపై అభినందిస్తూ, రెట్టింపు వేగంతో సహాయక చర్యలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారీ కేడింగ్ చేసినట్లు, జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు టెలిటెల్, బాక్స్ క్రీప్ స్ట్రక్చర్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పర్యవేక్షణ జరువుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల సహాయక చర్యలలో భాగంగా సొరంగంలో మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు, తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ను తొలగిస్తూ, ఎప్పటికప్పుడు ఊట నీటిని పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్ను బయటకు తీసేందుకు, సహాయక బృఎందాలు పూర్తిస్థాయిలో చర్యలు వేగవంతం చేస్తున్నాయన్నారు. ప్రమాద ప్రదేశం సమీపంలో ఉన్న పెద్దపెద్ద బండరాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ, టీబీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్తో కట్ చేస్తూ వాటి భాగాలను లోకో ట్రైన్ ద్వారా బయటకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. తవ్వకాల ద్వారా తీస్తున్న మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా బయటకు తరలిస్తున్నట్లు, ప్రమాద ప్రదేశ సమీపం వరకు కన్వేయర్ బెల్ట్ను పొడిగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్డీఆర్ఎఫ్ అధికారి కిరణ్ కుమార్, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, జీఎస్ఐ అధికారి పంకజ్ తిరుగున్, హైడ్రా అధికారి యజ్ఞ నారాయణ, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి దొరికిన విద్యుత్ శాఖ ఏఈ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బౌరంపేటకు చెందిన ప్రసాద్.. 11కేవీ విద్యుత్ లైన్ను పక్కకు మార్చడానికి దుండిగల్ మునిసిపాలిటీలోని దొమ్మర పోచంపల్లి సబ్స్టేషన్ ఏఈ సురేందర్రెడ్డిని సంప్రదించారు. పని జరగాలంటే లంచం ఇవ్వాలని డిమాండ్ చేసిన విద్యుత్ శాఖ ఏఈ ఏసీబీకి చిక్కాడు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేటకు చెందిన ప్రసాద్11కేవీ విద్యుత్ లైన్ను పక్కకు మార్చడానికి దుండిగల్ మునిసిపాలిటీలోని దొమ్మర పోచంపల్లి సబ్స్టేషన్ ఏఈ సురేందర్రెడ్డిని సంప్రదించారు. అయితే ఏఈ డబ్బులు డిమాండ్ చేయడంతో ప్రసాద్.. ఏసీబీని ఆశ్రయించారు. అధికారుల సూచన ప్రకారం గురువారం మధ్యాహ్నం సబ్ స్టేషన్లో సురేందర్రెడ్డికి రూ.30 వేలు ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ పట్టుకున్నారు. కాగా, ప్రసాద్ గతంలో ఇదే సబ్ స్టేషన్లో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేశారు. ఆ తర్వాత పని మానేసి అదే ప్రాంతంలో విద్యుత్ కాంట్రాక్టర్గా మారారు.

## పేదలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తా

యువ న్యాయవాది నితిన్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు సిద్దంగా ఉన్నానని యువ న్యాయవాది మంద నితిన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సికింద్రాబాద్ హకీంపేటకు చెందిన స్పెషల్ మెజిస్ట్రేట్ మంద మురళి తనయుడు నితిన్ ఆల్ ఇండియా బార్కౌన్సిల్ నిర్వహించిన పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, మెరుగైన ర్యాంకును సాధించారు. దీంతో తెలంగాణ బార్కౌన్సిల్ హైదరాబాద్లో న్యాయవాదిగా పేరును నమోదు(రిజిస్టర్) చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఎంతో కష్టపడి, ఎన్నో ఒడిదొడుకులను ఎదర్కొని న్యాయశాస్త్రం చదవడం జరిగిందన్నారు. అందుకు తన తల్లిదండ్రుల సహాయం మరువలేనిదని, గత 26 ఏళ్లుగా తన తండ్రి మంద మురళి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అందుకోసం ఇక నుంచి నా జీవితం పేద ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు. పేదలకు, వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు ఎలాంటి వృత్తి ఫీజు లేకుండా వారికి న్యాయ సేవలు అందిస్తానని తెలిపారు. ఈ స్థానానికి ఎదిగిన నాకు సహకరించిన స్నేహితులకు, బంధువులకు మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.



# రేపు రవీంద్రభారతిలో పంచాంగ శ్రవణం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మార్చి 30న ఉదయం 10 గంటలకు రవీంద్ర భారతిలో శ్రీ విశ్వవసు నామ ఉగాది వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది.
రాష్ట్ర భాషా సాంస్కృతిక కార్యాలయంలో ఉగాది వేడుకలు నిర్వహణ గురించి వివిధ శాఖల అధికారులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన అనుమతి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు.
ఈ సందర్భంగా ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. భాషా సాంస్కృతిక శాఖ దేవాదాయ ధర్మాదాయ శాఖలు సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించే ఈ కార్యక్రమం లో పౌరులు పాల్గొనాలని కోరారు.



# అత్యంత శక్తిమంతుల జాబితాలో సీఎం రేవంత్ రెడ్డి

- 2025 సంవత్సరానికి ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జాబితా
- వంద మంది అత్యంత శక్తిమంతుల్లో 28వ స్థానం
- గతేడాదితో పోల్చితే 11స్థానాలు మెరుగైన సీఎం స్థానం

న్యూ ఢిల్లీ బ్యూరో, ప్రతినిధి: తన పరిపాలనా నైపుణ్యం.. ప్రభావంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం. దేశంలో రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో భారత రాజకీయాల్లో ఆయన చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాలతో ఆయన ర్యాంకు మెరుగుపడింది. ఒక ప్రాంతీయ నాయకుడినే కాకుండా దేశంలోనే అత్యంత శక్తిమంతమైన, చురుకైన ముఖ్యమంత్రుల్లో ఒకరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిర్భవించారు. ఈ జాబితాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియా కూటమిలోని ఇతర ప్రముఖులైన సీఎంల సరసన నిలిపింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యతలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్ రెడ్డిని కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి. శక్తిమంతులైన వంద మంది జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మొదటి 10 స్థానాల్లో ఉన్నారు.



**విధానపరమైన నిర్ణయాలతో...**

రైతు కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా స్వయం సహాయక సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంక్లు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యువతను నిపుణులుగా తీర్చిదిద్దే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ విభాగంలో ట్రాన్స్జెండర్ల నియామకం వంటి అనేక విధానపరమైన వినూత్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాదరణ పెరగడానికి కారణమయ్యాయి. నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన దృఢమైన అభిప్రాయాలు కూడా ఆయనకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం దక్కేలా చేశాయి. పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందునే ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అత్యంత శక్తిమంతుల జాబితా–2025లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తింపు లభించిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అన్నారు. ఈ గుర్తింపుతో దేశ, తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి గారి బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు. భారతీయ శక్తిమంతులైన జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చోటు లభించడం భారత రాజకీయాల్లో కీలక మార్పునకు సంకేతమని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ నేతలు ఇప్పుడు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శనమని వారు పేర్కొన్నారు.

**తెలంగాణ ప్రభుత్వం**
శంషాబాద్ మునిసిపాలిటీ వారి కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**
Lr నెం. E1/SHBM/50/2025 తేది: 26-03-2025
"1. కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, 2. డ్వాక్రా భవన్ నిర్మాణం & ధోబీ ఘాట్ నిర్మాణం, 3. వనమహోత్సవం కార్యక్రమం కింద గుంతలు తీయడం మరియు మొక్కలు నాటడం, 4. ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడానికి మరియు మొక్కలను బ్యాగుల్లో తరలించడానికి ఇంటి స్థలాలను పెంచడం మరియు 5. శంషాబాద్ మునిసిపాలిటీలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం" కోసం రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి ఆహ్వానించబడిన టెండర్లను శంషాబాద్ మునిసిపాలిటీ కమిషనర్ 04-04-2025 ఉదయం 11.00 గంటలకు స్వీకరిస్తారు మరియు అదే తేదీన ఉదయం 11.15 గంటలకు టెండరుదారుల సమక్షంలో లేదా వారి ప్రతినిధుల సమక్షంలో శంషాబాద్ మునిసిపాలిటీ కమిషనర్ తెరుస్తారు. **పిలిచిన టెండర్ల షెడ్యూల్ క్రింద ఇవ్వబడింది:** 1. టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేది: 26-03-2025 ఉ॥ 11.00 గం॥లకు. 2. ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్లు సమర్పించు తేది: 04-04-2025 ఉ॥ 11.00 గం॥లకు. టెండర్లు తెరచు తేది: 04-04-2025 ఉ॥ 11.15 గం॥లకు. మరిన్ని వివరాల కోసం ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫామ్‌ను సందర్శించండి, అనగా https://tender.telangana.gov.in లేదా శంషాబాద్ మునిసిపాలిటీ కార్యాలయాన్ని సంప్రదించండి. సంప్రదించండి: 7337323577/7337336191
DIPR.RO.No.12342-DP/CL/Advt/1/2024-25 , Dt: 28-03-2025 సం/- కమీషనర్, శంషాబాద్ మునిసిపాలిటీ

# తెలంగాణ గడ్డపై బహుజన రాజ్యం స్థాపిద్దాం

## డాక్టర్ సిహెచ్ భద్ర పిలుపు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సామాజిక తత్వవేత్త ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రముఖ పర్యావరణవేత్త బహుజన ఉద్యమకారుడు ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యవర్గ సభ్యుడు బి.ఎస్.పి పార్టీ తెలంగాణ రాష్ట్రం సెంట్రల్ కోఆర్డినేటర్ గా నియమితులైన ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు దాగిల్ల దయానందరావు అభినందన సభల డాక్టర్ సిహెచ్ భద్ర మరియు సంస్థ సలహాదారులు గ్రాండ్ మాస్టర్ గల్లా ప్రకాష్ గారు మాట్లాడుతూ ఈరోజు తెలుగు రాష్ట్రాలలో బహుజనవాదం ఒక అగ్నిపర్వతంలాగా బద్దలు కొడుతూ ముందుకు సాగుతుంది ఈ కీలక సమయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాల కోసం మాన్యశ్రీ కాన్షిరామ్ గారు ఈ దేశంలో ఎవరూ చేయలేనని త్యాగాలు చేసి బహుజన సమాజాన్ని తన కుటుంబం గా భావించి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని స్థాపించిన మహోన్నత నాయకుడు ఆశయాలతో మన బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జి కుమారి మాయావతి గారి ఆశయాలను గత 30 సంవత్సరాలుగా నిరంతరం పని చేస్తూ ఒకే పార్టీని ఒకే సిద్ధాంతాన్ని నమ్ముకొని దయానందరావు గారు ఉన్నారు. ఈరోజు చాలామంది డబ్బు కోసం పదవుల కోసం కులం కోసం మతం కోసం సిద్ధాంతాలు తుంగలో తొక్కి పుటకు వేషం రోజుకో పార్టీల తిరుగుతున్న ఈ తరుణంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలో తెలుగు రాష్ట్రాలలో బహుజన రాజ్యం రావాలని ముఖ్యంగా బీసీలు ముఖ్యమంత్రి పీఠం ఆదేశించాలని బి.ఎస్.పి పార్టీ జెండా మోస్తూ పార్టీకి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత గొప్ప నాయకుడు దయానందరావు గారిని దయానందరావు అంబేద్కర్ గారి సిద్ధాంతాలను 100 100% పాటిస్తూ తన ఇద్దరు పిల్లలు చనిపోయిన కూడా పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాల కోసం బహుజన రాజ్య స్థాపన కోసం ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్ని అవమానాలు ఎదురైనా జీవితంలో ఎన్నో త్యాగాలు చేసి ఒకటే జీవితం ఒకటే పార్టీ ఒకటే జెండా ఒకటే సిద్ధాంతం అది బహుజన రాజ్యం సిద్ధాంతమని నమ్మినవాడు ఏ ప్రలోభాలకు లొంగనివాడు ఇటువంటి గొప్ప నాయకున్ని సన్మానించుకోవడం అంటే యావత్ బహుజన సమాజాన్ని సన్మానించడమే ఈ సందర్భంగా భద్ర గారు వారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ కోఆర్డినేటర్ గా నియమితులైన దయానందరావు మాట్లాడుతూ నేను ఎప్పుడూ పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ముందు తీసుకెళ్లడానికే పని చేస్తాను తప్ప నా వ్యక్తిగత ఎజెండా కోసం జెండా కోసం పని చేయను కులం మతం ప్రాంతంతో సంబంధం లేకుండా మహనీయుల ఆశయాల కోసం మహనీయుల సిద్ధాంతాల కోసం ఈ జీవితాన్ని అంకితం చేశాను ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో మునుపెన్నడూ లేని విధంగా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బహుజన రాజ్యాన్ని స్థాపించాలని మహనీయుడు భరతమాత ముద్దుబిడ్డ మన బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షిరామ్ గారు ఎన్నో అద్భుతమైన ప్రయత్నాలు ప్రయోగాలు చేశారు ఆనాడు ఉన్నటువంటి నాయకుల స్వార్థానికి మన బహుజన రాజ్యం రాకుండా బలైపోయింది కానీ భవిష్యత్తులో దానిని తప్పకుండా సరిదిద్దుతాం ముఖ్యంగా భద్ర గార్లంటి బహుజన ఉద్యమకారులను కలుపుకొని తెలుగు రాష్ట్రాలలో ఒక ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటు చేస్తాం ముఖ్యంగా యువతను మహిళలను బీసీలను ఎస్సీలను ఎస్టీలను అగ్రవర్ణ పేదలకు దామాషా ప్రకారంగా టికెట్లు కేటాయిస్తాను వారి గెలుపు కోసం ఈ రోజు నుంచే ప్రయత్నం చేస్తాం కాన్సిరాం గారు చెప్పిన బాటలో బెహన్జి కుమారి మాయావతి గారి ఆశారు నెరవేర్చడానికి నా కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు పనిచేస్తానని మీ అందరి సాక్షిగా ప్రమాణం చేసి చెప్తున్నాను. ఈ కార్యక్రమంలో పర్యావరణవేత్తలు నిఖిల్ రిజ్వాన్ శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్టు లక్ష్మీనారాయణ రాజేష్ ప్రశాంత్ పాల్గొన్నారు.

**CORRIGENDUM TO THE PUBLIC ANNOUNCEMENT, DETAILED PUBLIC STATEMENT AND DRAFT LETTER OF OFFER FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF**

**NACL INDUSTRIES LIMITED**

A listed public company incorporated under Companies Act, 1956
(**Corporate Identification Number**: L24219TG1986PLC016607)
**Registered Office**: No: 8-2-248/1-7-78, Plot No.12-A, C-Block, Lakshmi Towers, Nagarjuna Hills, Panjagutta, Hyderabad - 500082, Telangana, India; **Tel**: +91 40 2440 5100; **Fax**: +91 40 30702299; **Website**: https://naclind.com

**Open Offer for acquisition of up to 5,24,62,320 (Five Crore Twenty-Four Lakh Sixty Two Thousand Three Hundred Twenty) Equity Shares representing 26.00% (Twenty Six percent) of the Voting Share Capital of NACL Industries Limited ("Target Company"), from the Public Shareholders of the Target Company by Coromandel International Limited ("Acquirer") ("Open Offer", "Offer") pursuant to and in compliance with the requirements of the Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent amendments thereto ("SEBI (SAST) Regulations").**

This corrigendum to the PA (*as defined below*), DPS (*as defined below*) and the DLoF (*as defined below*) ("**Corrigendum**") is being issued by JM Financial Limited, the manager to the Open Offer ("**Manager**" or "**Manager to the Offer**"), for and on behalf of the Acquirer, in compliance with the SEBI (SAST) Regulations.

This Corrigendum should be read in continuation of and in conjunction with:(a) the Public Announcement dated March 12, 2025 ("**PA**");(b) the Detailed Public Statement that was published in all editions of Financial Express (English), Jansatta (Hindi), the Hyderabad edition of Surya (Telugu), and the Mumbai edition of Navshakti (Marathi) on March 20, 2025 ("**DPS**"); and (c) the draft letter offer that was filed with the Securities and Exchange Board of India ("**SEBI**") on March 27, 2025 ("**DLoF**"). This Corrigendum is being published in all the newspapers in which the DPS was published. Capitalised terms used but not defined in this Corrigendum shall have the meaning assigned to such capitalised terms in the DPS.

**In relation to the PA, the DPS and the DLOF, the public shareholders of the Target Company are requested to take note of the following developments/ amendments:**

1. **Update on the Share Subscription and Shareholders Agreement dated February 8, 2019 among Tag Holder Seller 1, Tag Holder Seller 2, Promoter, Promoter Seller and the Target Company, as amended by the Addendum dated April 1, 2021 amongst the same parties ("Share Subscription and Shareholders Agreement"):**
   The Acquirer has been informed by the Target Company that the parties to the Share Subscription and Shareholders Agreement have entered into a termination letter pursuant to which the Share Subscription and Shareholders Agreement shall stand terminated and cease to have any effect on the date on which the closing of the sale and purchase of the Promoter Sale Shares in terms of the Promoter SPA takes place.


**OTHER INFORMATION**

1. Except as detailed in this Corrigendum, all other terms, conditions and contents of the Offer and the PA, the DPS and the DLoF remain unchanged. The aforementioned developments and amendments shall be incorporated in the Letter of Offer to be sent to the shareholders.
2. The Acquirer and its Directors accept full responsibility for the information contained in this Corrigendum (other than information regarding the Sellers, the Target Company and information compiled from publicly available sources or provided by the Seller and the Target Company, which has not been independently verified by the Acquirer or the Manager to the Offer).
3. This Corrigendum is expected to be available on the website of SEBI at www.sebi.gov.in, Target Company at https://naclind.com, BSE at www.bseindia.com and NSE at www.nseindia.com.

| Issued on behalf of the Acquirer by the Manager to the Offer | Registrar to the Offer |
|---|---|
| JM FINANCIAL | KFINTECH |
| **JM Financial Limited**<br>**CIN**: L67120MH1986PLC038784<br>7th Floor, Cnergy, Appasaheb Marathe Marg, Prabhadevi, Mumbai - 400025, India.<br>**Tel. No.**: +91 22 6630 3030<br>**Fax No.**: +91 22 6630 3330<br>**Email ID**: naclopenoffer@jmfl.com<br>**Website**: www.jmfl.com<br>**Contact Person**: Ms. Prachee Dhuri<br>**SEBI Registration Number**: INM000010361 | **KFin Technologies Limited**<br>**CIN**: L72400TG2017PLC117649<br>Selenium, Tower B, Plot No- 31 and 32, Financial District, Serilingampally, Hyderabad, Rangareddy - 500032, Telangana, India<br>**Tel**: +91 40 6716 2222; **Toll free no.**: 18003094001<br>**Fax**: +91 40 67161563<br>**E-mail**: nacl.openoffer@kfintech.com; **Website**: www.kfintech.com<br>**Investor Grievance E-mail**: einward.ris@kfintech.com<br>**Contact Person**: M. Murali Krishna<br>**SEBI Registration Number**: INR000000221 |

For and on behalf of the Acquirer
Sd/-
**Date**: March 28, 2025
**Place**: Hyderabad

# రాష్ట్రంలో మండుతున్న ఎండలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఒక్కసారిగా ఎండల తీవ్రత పెరుగుతుంది. దీని ప్రభావంతో వడ గాలుల వీస్తున్నాయి. ఇక, నేడు తెలంగాణలోని 15 జిల్లాలకు హైదరాబాద్ లోని వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. ఆదిలాబాద్, కొత్తగూడెం, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, ఖమ్మం, కొమరంభీం, మంచిర్యాల, ములుగు, నాగర్ కర్నూల్, నారాయణపేట్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వనపర్తి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. అయితే, ఇప్పటికే తెలం గాణ రాష్ట్రంలో గరిష్టంగా 41 డిగ్రీలు ఉష్ణోగ్రతలు దాటిపోతున్నాయి. నేటి నుంచి మరింతగా ఉష్ణోగ్ర తలు పెరగనున్నాయని చెప్పుకొచ్చారు. అలాగే, ఉత్తర తెలంగాణలోని పలు జిలాల్లో 45 డిగ్రీల వరకు టెంపరేచర్స్ నమోదయ్యే అవకాశం ఉంది. అయితే, ప్రజలు మధ్యా హ్నం సమయంలో బయటికి రావొద్దని వాతావ రణ శాఖ అధికారులు సూచించారు. అవసరం అయితేనే తప్పా ఇంటి నుంచి బయటకు రావొద్ద న్నారు. బయటకు వెళ్ళిన ప్పుడు టోపీ, గొడుగులు లాంటివి ఉపయోగించాలని హెచ్చరించారు. కాగా శుక్రవారం నుంచి మరో మూడు రోజుల పాటు మరింత ఎండ వేడిమి పెరిగే ఛాన్స్ ఉంది.. మరో ఐదు రోజుల పాటు రాష్ట్రం లో పొడి వాతావరణం నెలకొంటుందని హైదరాబా ద్ లోని వాతావరణ కేంద్రం చెప్పింది.

THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND NEITHER DOES IT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES NOR IS IT A PROSPECTUS ANNOUNCEMENT. NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION, DIRECTLY OR INDIRECTLY, OUTSIDE INDIA.
INITIAL PUBLIC OFFERING OF EQUITY SHARES ON THE MAIN BOARD OF THE STOCK EXCHANGES (AS DEFINED IN THE DRHP) IN COMPLIANCE WITH CHAPTER II OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED (**"SEBI ICDR REGULATIONS"**)

**PUBLIC ANNOUNCEMENT**

(Please scan this QR Code to view the DRHP)

ardee

**ARDEE ENGINEERING LIMITED**

Our Company was originally formed as a partnership firm 'Ardee Engineering Company' pursuant to a partnership deed dated January 18, 2008 in Hyderabad, Andhra Pradesh, registered under the Indian Partnership Act, 1932 bearing firm registration number 253 of 2008, issued by Government of Andhra Pradesh dated February 6, 2008. Subsequently, pursuant to a certificate of incorporation dated July 20, 2020, issued by the Registrar of Companies, Central Registration Centre the partnership firm was converted into and was registered as a private limited company under the provision of Chapter XXI of the Companies Act, 2013 under the name 'Ardee Engineering Private Limited'. Further, pursuant to a board resolution dated June 3, 2024 and shareholders' resolution dated June 5, 2024, 'Ardee Engineering Private Limited' was converted into a public limited company and the name of our Company was changed to 'Ardee Engineering Limited', and a fresh certificate of incorporation dated August 5, 2024 was issued by the Registrar of Companies, Central Registration Centre. For details in relation to the changes in the name of our Company, see *"History and Certain Corporate Matters - Brief history of our Company"* on page 255 of the Draft Red Herring Prospectus dated March 27, 2025 ("**DRHP**").

**Corporate Identity Number:** U29100TG2020PLC141953
**Registered and Corporate Office:** 8-2-334/K/1, Flat Nos. 101, 102 and 103 Aditya Court, Road No.5, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India
**Contact Person:** Disha Jindal, Company Secretary and Compliance Officer, **Tel:** +91 40 2354 3451 | **E-mail:** compliance@ardee.co.in | **Website:** www.ardee.co.in

**OUR PROMOTERS: CHANDRA SEKHAR MOTURU, RAGDEEP MOTURU, ARUNDEEP MOTURU AND KRISHNA KUMARI MOTURU**

**INITIAL PUBLIC OFFERING OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹5 EACH ("EQUITY SHARES") OF ARDEE ENGINEERING LIMITED (OUR "COMPANY" OR THE "ISSUER") FOR CASH AT A PRICE OF ₹[●] PER EQUITY SHARE OF FACE VALUE OF ₹5 EACH (THE "OFFER PRICE") AGGREGATING UP TO ₹5,800.00 MILLION (THE "OFFER") COMPRISING A FRESH ISSUE OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹5 EACH BY OUR COMPANY AGGREGATING UP TO ₹5,000.00 MILLION (THE "FRESH ISSUE") AND AN OFFER FOR SALE OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹5 EACH AGGREGATING UP TO ₹800.00 MILLION BY CHANDRA SEKHAR MOTURU (THE "PROMOTER SELLING SHAREHOLDER") AND SUCH OFFER BY THE PROMOTER SELLING SHAREHOLDER, THE "OFFER FOR SALE", AND TOGETHER WITH THE FRESH ISSUE, THE "OFFER"). THE OFFER SHALL CONSTITUTE [●]% OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY.**

**OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS, MAY CONSIDER AN ISSUE OF SPECIFIED SECURITIES, AS MAY BE PERMITTED UNDER THE APPLICABLE LAW, AGGREGATING UP TO ₹1,000.00 MILLION, AT ITS DISCRETION, PRIOR TO FILING OF THE RED HERRING PROSPECTUS WITH THE ROC ("PRE-IPO PLACEMENT"). THE PRE-IPO PLACEMENT, IF UNDERTAKEN, WILL BE AT A PRICE TO BE DECIDED BY OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS. IF THE PRE-IPO PLACEMENT IS COMPLETED, THE AMOUNT RAISED PURSUANT TO THE PRE-IPO PLACEMENT WILL BE REDUCED FROM THE FRESH ISSUE, SUBJECT TO COMPLIANCE WITH RULE 19(2)(B) OF THE SECURITIES CONTRACTS (REGULATION) RULES, 1957, AS AMENDED. THE UTILIZATION OF PROCEEDS RAISED PURSUANT TO THE PRE-IPO PLACEMENT WILL BE DONE TOWARDS THE OBJECTS OF THE OFFER IN COMPLIANCE WITH APPLICABLE LAW. THE PRE-IPO PLACEMENT, IF UNDERTAKEN, SHALL NOT EXCEED 20.00% OF THE SIZE OF THE FRESH ISSUE. PRIOR TO THE COMPLETION OF THE OFFER, OUR COMPANY SHALL APPROPRIATELY INTIMATE THE SUBSCRIBERS TO THE PRE-IPO PLACEMENT, PRIOR TO ALLOTMENT PURSUANT TO THE PRE-IPO PLACEMENT, THAT THERE IS NO GUARANTEE THAT OUR COMPANY MAY PROCEED WITH THE OFFER OR THE OFFER MAY BE SUCCESSFUL AND WILL RESULT INTO LISTING OF THE EQUITY SHARES ON THE STOCK EXCHANGES. FURTHER, RELEVANT DISCLOSURES IN RELATION TO SUCH INTIMATION TO THE SUBSCRIBERS TO THE PRE-IPO PLACEMENT (IF UNDERTAKEN) SHALL BE APPROPRIATELY MADE IN THE RELEVANT SECTIONS OF THE RED HERRING PROSPECTUS AND PROSPECTUS.**

**THE FACE VALUE OF THE EQUITY SHARES IS ₹5 EACH AND THE OFFER PRICE IS [●] TIMES THE FACE VALUE OF EQUITY SHARES. THE PRICE BAND AND MINIMUM BID LOT WILL BE DECIDED BY OUR COMPANY, IN CONSULTATION WITH THE BOOK RUNNING LEAD MANAGERS, AND WILL BE ADVERTISED IN ALL EDITIONS OF [●] (A WIDELY CIRCULATED ENGLISH NATIONAL DAILY NEWSPAPER), ALL EDITIONS OF [●] (A WIDELY CIRCULATED HINDI NATIONAL DAILY NEWSPAPER), AND [●] EDITIONS OF [●] (A WIDELY CIRCULATED TELUGU DAILY NEWSPAPER, TELUGU BEING THE REGIONAL LANGUAGE OF TELANGANA, WHERE OUR REGISTERED OFFICE IS LOCATED), AT LEAST TWO WORKING DAYS PRIOR TO THE BID/ OFFER OPENING DATE AND SHALL BE MADE AVAILABLE TO THE STOCK EXCHANGES FOR UPLOADING ON THEIR RESPECTIVE WEBSITES IN ACCORDANCE WITH THE SEBI ICDR REGULATIONS.**

In case of any revision in the Price Band, the Bid/ Offer Period shall be extended for at least three additional Working Days after such revision in the Price Band, subject to the Bid/ Offer Period not exceeding 10 Working Days. In cases of force majeure, banking strike or similar unforeseen circumstances, our Company in consultation with the BRLMs may, for reasons to be recorded in writing, extend the Bid/ Offer Period for a minimum of one Working Day, subject to the Bid/ Offer Period not exceeding 10 Working Days. Any revision in the Price Band, and the revised Bid/ Offer Period, if applicable, shall be widely disseminated by notification to the Stock Exchanges, by issuing a public notice and also by indicating the change on the websites of the BRLMs and at the terminals of the Members of the Syndicate and by intimation to the Designated Intermediaries and Sponsor Banks, as applicable.

The Offer is being made in terms of Rule 19(2)(b) of the Securities Contracts (Regulation) Rules, 1957, as amended (the "**SCRR**"), read with Regulation 31 of the SEBI ICDR Regulations. The Offer is being made through the Book Building Process in accordance with Regulation 6(2) of the SEBI ICDR Regulations, wherein not less than 75% of the Offer shall be available for allocation on a proportionate basis to Qualified Institutional Buyers ("**QIBs**") (the "**QIB Category**"), provided that our Company, in consultation with the BRLMs, may allocate up to 60% of the QIB Category to Anchor Investors on a discretionary basis (the "**Anchor Investor Portion**"), of which one-third shall be reserved for domestic Mutual Funds, subject to valid Bids being received from domestic Mutual Funds at or above the price at which Equity Shares are allocated to Anchor Investors. In the event of under-subscription or non-allocation in the Anchor Investor Portion, the balance Equity Shares shall be added to the QIB Category (excluding the Anchor Investor Portion) (the "**Net QIB Category**"). Further, 5% of the Net QIB Category shall be available for allocation on a proportionate basis to Mutual Funds only, and the remainder of the Net QIB Category shall be available for allocation on a proportionate basis to all QIBs, including Mutual Funds, subject to valid Bids being received at or above the Offer Price. However, if the aggregate demand from the Mutual Funds is less than 5% of the Net QIB Category, the balance Equity Shares available for allocation will be added to the remaining QIB Category for proportionate allocation to QIBs. If at least 75% of the Offer cannot be Allotted to QIBs, then the entire application money will be refunded forthwith. Further, not more than 15% of the Offer shall be available for allocation to Non-Institutional Investors ("**NIIs**") ("**Non-Institutional Category**"), of which one-third of the Non-Institutional Category shall be available for allocation to Bidders with a Bid size of more than ₹200,000 and up to ₹1,000,000 and two-thirds of the Non-Institutional Category shall be available for allocation to Bidders with a Bid size of more than ₹1,000,000 and under-subscription in either of these two sub-categories of the Non-Institutional Category may be allocated to Bidders in the other sub-category of the Non-Institutional Category in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received at or above the Offer Price. Further, not more than 10% of the Offer shall be available for allocation to Retail Individual Investors ("**RIIs**") ("**Retail Category**"), in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received from them at or above the Offer Price. All Bidders (except Anchor Investors) shall mandatorily participate in this Offer only through the Application Supported by Blocked Amount ("**ASBA**") process and shall provide details of their respective bank account (including UPI ID in case of UPI Bidders (defined hereinafter)) in which the Bid Amount will be blocked by the Self Certified Syndicate Banks ("**SCSBs**") or the Sponsor Bank(s), as the case may be. Anchor Investors are not permitted to participate in the Offer through the ASBA process. For details, see *"Offer Procedure"* beginning on page 417 of the DRHP.

This public announcement is being made in compliance with the provisions of Regulation 26(2) of the SEBI ICDR Regulations to inform the public that our Company is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offering of its Equity Shares pursuant to the Offer and has filed the DRHP dated March 27, 2025 with the Securities and Exchange Board of India ("**SEBI**") on March 27, 2025. Pursuant to Regulation 26(1) of the SEBI ICDR Regulations, the DRHP filed with SEBI is made public for comments, for a period of 21 days from the date of publication of this public announcement in accordance with Regulation 26(2) of the SEBI ICDR Regulations. The DRHP has been filed by hosting it on the website of SEBI at www.sebi.gov.in, websites of the Stock Exchanges i.e. BSE and NSE at www.bseindia.com and www.nseindia.com, respectively, on the website of the Company at www.ardee.co.in and the websites of the BRLMs i.e. IIFL Capital Services Limited *(formerly known as IIFL Securities Limited)* and JM Financial Limited at www.iiflcap.com and www.jmfl.com, respectively. Our Company invites the public to give their comments on the DRHP filed with SEBI, with respect to disclosures made in the DRHP. The public is requested to send a copy of the comments sent to SEBI, to the Company Secretary and Compliance Officer of our Company and/or the BRLMs at their respective addresses mentioned herein. All comments must be received by our Company and/or the Company Secretary and Compliance Officer or the BRLMs at their respective addresses mentioned herein below in relation to the Offer on or before 5.00 p.m. on the 21st day from the date of publication of this public announcement in accordance with Regulation 26(2) of the SEBI ICDR Regulations.

Investments in equity and equity-related securities involve a degree of risk and investors should not invest any funds in the Offer unless they can afford to take the risk of losing their entire investment. Investors are advised to read the risk factors carefully before taking an investment decision in the Offer. For taking an investment decision, investors must rely on their own examination of our Company and the Offer, including the risks involved. The Equity Shares have not been recommended or approved by SEBI, nor does SEBI guarantee the accuracy or adequacy of the contents of this Draft Red Herring Prospectus. Specific attention of the investors is invited to *"Risk Factors"* beginning on page 33 of the DRHP.

Any decision whether to invest in the Equity Shares described in the DRHP may only be made after the Red Herring Prospectus ("**RHP**") for the same has been filed with the RoC and must be made solely on the basis of the RHP, as there may be material changes in the RHP from the DRHP.

The Equity Shares, when offered through the RHP, are proposed to be listed on the Stock Exchanges.

For details of the share capital and capital structure and the names of the signatories to the Memorandum of Association and the number of shares subscribed by them of the Company, see *"Capital Structure"* beginning on page 100 of the DRHP. The liability of the members of our Company is limited. For details of the main objects of the Company as contained in the Memorandum of Association, see *"History and Certain Corporate Matters"* beginning on page 255 of the DRHP.

| BOOK RUNNING LEAD MANAGERS | | REGISTRAR TO THE OFFER |
|---|---|---|
| IIFL CAPITAL | JM FINANCIAL | |
| **IIFL Capital Services Limited**<br>*(formerly known as IIFL Securities Limited)*<br>24th floor, One Lodha Place, Senapati Bapat Marg<br>Lower Parel (West), Mumbai 400 013<br>Maharashtra, India<br>**Tel:** + 91 22 4646 4728<br>**E-mail:** ardee.ipo@iiflcap.com<br>**Investor grievance e-mail:** ig.ib@iiflcap.com<br>**Contact person:** Yogesh Malpani / Khushi Bhatia<br>**Website:** www.iiflcap.com<br>**SEBI registration number:** INM000010940 | **JM Financial Limited**<br>7th Floor, Cnergy, Appasaheb Marathe Marg<br>Prabhadevi, Mumbai 400 025<br>Maharashtra, India<br>**Tel:** +91 22 6630 3030<br>**E-mail:** ardee.ipo@jmfl.com<br>**Investor grievance e-mail:**<br>grievance.ibd@jmfl.com<br>**Contact person:** Prachee Dhuri<br>**Website:** www.jmfl.com<br>**SEBI registration number:** INM000010361 | **Bigshare Services Private Limited**<br>S6-2, 6th Floor, Pinnacle Business Park<br>Mahakali Caves Road, next to Ahura Centre<br>Andheri East, Mumbai 400 093, Maharashtra, India<br>**Tel:** +91 22 6263 8200<br>**E-mail:** ipo@bigshareonline.com<br>**Investor grievance e-mail:**<br>investor@bigshareonline.com<br>**Contact person:** Vinayak Morbale<br>**Website:** https://www.bigshareonline.com<br>**SEBI registration number:** INR000001385 |

All capitalised terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the DRHP.

For **ARDEE ENGINEERING LIMITED**
On behalf of the Board of Directors
*Sd/-*
**Disha Jindal**
Company Secretary and Compliance Officer

**Place:** Hyderabad, Telangana
**Date:** March 28, 2025

**ARDEE ENGINEERING LIMITED** is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offering of its Equity Shares and has filed the DRHP with SEBI and the Stock Exchanges on March 27, 2025. The DRHP shall be available on the website of SEBI at www.sebi.gov.in, as well as on the websites of the Stock Exchanges i.e. BSE and NSE at www.bseindia.com and www.nseindia.com, respectively, on the website of the Company at www.ardee.co.in and the websites of the BRLMs i.e. IIFL Capital Services Limited *(formerly known as IIFL Securities Limited)* and JM Financial Limited at www.iiflcap.com and www.jmfl.com, respectively. Any potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, see *"Risk Factors"* on page 33 of the DRHP. Potential Bidders should not rely on the DRHP filed with SEBI and the Stock Exchanges for making any investment decision.

This announcement does not constitute an offer of the Equity Shares for sale in any jurisdiction, including the United States, and the Equity Shares may not be offered or sold in the United States in absence of registration under the U.S. Securities Act of 1933 or an exemption from registration. Any public offering of the Equity Shares to be made in the United States will be made by means of a prospectus that may be obtained from the Company and that will contain detailed information about the Company and management, as well as financial statements. However, the Equity Shares are not being offered or sold in the United States.

Adfactors 670/25

సంపాదకీయం
editpage@suryaa.com

# ట్రంప్ తో ఆర్థిక విచ్ఛిన్నం!

ట్రంప్ ఏ క్షణాన అధికారంలోకి వచ్చాడో,అప్పటినుండే యావత్ ప్రపంచం అతని నిర్ణయాలు ఎలా ఉండబోతాయో అన్న కలవరంతోనే ఉంది. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ట్రంప్ దూకుడుని మించి ఒక రకమైన నియంత తరహా నాయకుడిగా మారిపోతున్నాడు. ఆయన తీసుకునే ప్రతి నిర్ణయం, దానికి ఆయా దేశాల ప్రతిచర్యలు దాదాపుగా ఆర్థిక అల్లకల్లోలాన్ని సృష్టించే సూచనలు కనిపిస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షతన అమలైన విధానాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మాంద్యంలోకి నెట్టివేస్తూ, అమెరికా సైతం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతుంది.

ట్రంప్ తన పాలనలో అమెరికా వాణిజ్య లోటును తగ్గించేందుకు సుంకాలను ప్రధాన ఆయుధంగా ఉపయోగించారు. చైనా, మెక్సికో, కెనడా వంటి దేశాల నుండి దిగుమతులపై 25% సుంకాలను విధించడం ద్వారా, అమెరికా ఉత్పత్తులను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, ఈ చర్యలు ప్రతిస్పందనగా ఇతర దేశాల నుండి సుంకాల పెంపును తెచ్చిపెట్టాయి, దీని ఫలితంగా అమెరికా ఎగుమతిదారులు నష్టపోయారు. జేపీ మోర్గాన్ వంటి సంస్థలు ఈ విధానాలు ఆర్థిక మాంద్యానికి దారి తీస్తాయని హెచ్చరిస్తున్నాయి. సుంకాల విధానాల వల్ల సరఫరా గొలుసులు (సప్లై చైన్లు) విఘాతం చెందాయి, దీని కారణంగా వ్యాపారాలు పెట్టుబడులను తగ్గించాయి. వినియోగదారుల నమ్మకం కూడా తగ్గింది, ఎందుకంటే సుంకాల వల్ల వస్తువుల ధరలు పెరిగాయి.

ఉదాహరణకు, 2025లో ట్రంప్ ప్రకటించిన 25% సుంకాలు ఆటోమొబైల్ రంగంపై ప్రతికూల ప్రభావం చూపాయి, ఫలితంగా స్టాక్ మార్కెట్లో పెను మార్పులు చోటుచేసుకున్నాయి.

సుంకాల పెంపుతో పాటు, ఇమ్మిగ్రేషన్ నియంత్రణ, ప్రభుత్వ ఉద్యోగాలలో కోతలు వంటి ఇతర విధానాలు కూడా ఆర్థిక మాంద్యానికి దారి తీస్తాయని యుసి ఎల్ ఏ ఆర్థిక పరిశోధన కేంద్రం హెచ్చరిస్తోంది. ఈ విధానాలు పూర్తిగా అమలైతే, అమెరికా ఆర్థిక వ్యవస్థలో సంకోచం ఏర్పడే అవకాశం ఉంది. అమెరికా సుంకాల విధానాలు ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య యుద్ధాలను ప్రేరేపించాయి, దీని ఫలితంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి పెరిగింది. అంతర్జాతీయ వాణిజ్య మండలి (ఐసిసి ) ఈ పరిస్థితి 1930ల మహా మాంద్యాన్ని తలపిస్తోందని హెచ్చరిస్తోంది. అమెరికా సుంకాల విధానాలు భారతదేశంపై కూడా ప్రభావం చూపుతున్నాయి. అమెరికా డాలర్ బలపడటం, సుంకాల పెంపు వంటి కారణాలతో భారతీయ రూపాయి విలువ తగ్గింది, దీని ఫలితంగా దిగుమతుల వ్యయం పెరిగింది. అయితే, చైనా పట్ల విధించిన సుంకాల కారణంగా, భారతదేశానికి అమెరికా మార్కెట్లో అవకాశాలు పెరిగే అవకాశముంది.

డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షతన, అమెరికా ఆర్థిక విధానాల్లో ఫెడరల్ రిజర్వ్ (ఫెడ్) స్వతంత్రత మరియు అధ్యక్షుని మధ్య సంబంధాలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఫెడరల్ రిజర్వ్ ఒక స్వతంత్ర సంస్థ, దీని ప్రధాన లక్ష్యం ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం మరియు ఉపాధిని స్థిరంగా ఉంచడం. అయితే, ట్రంప్ అధ్యక్షుడు తన పాలనలో ఫెడ్ పై ప్రభావం చూపడానికి ప్రయత్నించారు, ముఖ్యంగా వడ్డీ రేట్లను తగ్గించేందుకు ఒత్తిడిని పెంచారు. ట్రంప్ అభిప్రాయాలు మరియు ఫెడ్ స్వతంత్రత మధ్య ఉన్న ఈ విభేదాలు ఆర్థిక విధానాలపై అనిశ్చితిని సృష్టించాయి. ట్రంప్ ప్రభుత్వం విదేశీ వాణిజ్యంపై సుంకాలను విధించడం ద్వారా, అమెరికా ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణంపై ఒత్తిడిని పెంచింది. ఫెడ్ ఈ పరిస్థితిని సమీక్షిస్తూ, వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి ప్రయత్నించింది. అయితే, ఈ విధానాలు ట్రంప్ అభిప్రాయాలకు విరుద్ధంగా ఉండడంతో, అధ్యక్షుడు మరియు ఫెడ్ మధ్య సంబంధాలు మరింత సంక్లిష్టమయ్యాయి. ట్రంప్ ఫెడ్ పై వడ్డీ రేట్లను తగ్గించేందుకు ఒత్తిడిని పెంచడం, ఆర్థిక విధానాలపై రాజకీయ జోక్యాన్ని సూచిస్తుంది. ఈ పరిస్థితి ఫెడ్ స్వతంత్రతను ప్రశ్నార్థకంగా మార్చి, ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితిని పెంచింది. ఫెడ్ స్వతంత్రతను కాపాడుకోవడం ద్వారా, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి ప్రయత్నించింది.

అమెరికా ఆర్థిక విధానాల్లో ఉన్న ఈ అనిశ్చితి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపింది. అమెరికా డాలర్ పై విశ్వాసం తగ్గడం, ఇతర దేశాలను డీ–డాలరైజేషన్ వైపు నడిచేలా చేస్తుంది , ఇది ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరం. ఫెడ్ స్వతంత్రతను కాపాడుకోవడం, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి కీలకం. రాజకీయ ఒత్తిడులు ఉన్నప్పటికీ, ఫెడ్ తన విధానాలను స్వతంత్రంగా కొనసాగించడం ద్వారా, ఆర్థిక మార్కెట్లలో విశ్వాసాన్ని నిలుపుకోగలదు. అమెరికా ఆర్థిక విధానాల్లో స్థిరత్వం మరియు విశ్వాసం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు చేస్తుంది.

అమెరికా విధానాల ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా కనిపిస్తుంది. అమెరికా సుంకాల కారణంగా, ఇతర దేశాల ఎగుమతులు తగ్గడం, వారి ఆర్థిక వృద్ధిని మందగించడం జరుగుతోంది. అంతర్జాతీయ సంస్థలు, ఈ పరిస్థితిని సమీక్షించి, ప్రపంచ ఆర్థిక మాంద్యం వచ్చే అవకాశాలను హెచ్చరిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ విధానాలు, ముఖ్యంగా వాణిజ్య సుంకాలు మరియు ఆర్థిక సంస్కరణలు, ప్రపంచ స్టాక్ మార్కెట్లను మరియు ఆర్థిక వ్యవస్థలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ విధానాల కారణంగా, పెట్టుబడిదారుల నమ్మకం తగ్గడం, స్టాక్ మార్కెట్ల పతనం, మరియు ఆర్థిక మాంద్యం భయాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిని మెరుగుపర్చేందుకు, స్థిరమైన మరియు సహకార వాణిజ్య విధానాలు అవసరం.

మొత్తం మీద ట్రంప్ ప్రపంచంలోని ప్రతి దేశం మీద తన ఆధిపత్యం ప్రదర్శించడానికి ఏదో ఒక విధంగా తదితర దేశాలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. ఈ నేపథ్యంలో ట్రంప్ ని వ్యతిరేకించే ప్రక్రియ వల్ల మిగిలిన దేశాలు కూడా అంతే దూకుడుగా ప్రవర్తిస్తూ ఉండటం ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయబోతున్నది అన్నది కాదనలేని సత్యం. అమెరికా మీద ప్రత్యక్ష దెబ్బ పడేవరకు ట్రంప్ దూకుడు ఆగేలా లేదు.

# రేవంత్ రెడ్డి రాజకీయ సమీకరణాలు మారబోతున్నాయా?



■ మెప్పించే పథకాలను ప్రవేశపెడుతున్న సర్కారు ■ అయినా ప్రచారం ప్రజల్లోకి ఎక్కువగా వెళ్ళడం లేదు ■ ఊహించిన స్థాయిలో మెప్పించాలేకపోతున్నాయన్నది వాస్తవం ■ కాంగ్రెస్ నాయకుల మధ్య నడుస్తున్న గొడవలతో పలు అడ్డంకులు ■ క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణలో ఎవరికి సముచిత స్థానం అన్న సందేహాలు

**తేజస్వి**
**హైదరాబాద్**

ఇప్పుడు తెలంగాణలో రాజకీయ వాతావరణం రోజురోజుకి వేడెక్కుతూ ఉంది. ఒకవైపు కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడి ప్రజలను మెప్పించే పథకాలు ప్రవేశపెడుతున్నా, ప్రజలను ఊహించిన స్థాయిలో మెప్పించాలేకపోతున్నారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలు కూడా ప్రజల్లోకి ఎక్కువగా వెళ్ళడం లేదు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు, పార్టీ ఫిరాయింపుల వల్ల వచ్చిన నాయకులకు ,అంతకుముందు నుండి ఉన్న కాంగ్రెస్ నాయకులకు మధ్య నడుస్తున్న గొడవలు అన్ని కూడా రేవంత్ రెడ్డికి ఎప్పటికప్పుడు అడ్డంకులుగా నిలుస్తూనే ఉన్నాయి. ఇంకో పక్క ప్రతి పనికి హై కమాండ్ ఆమోదం కోసం డిల్లి వెళ్ళాల్సి రావడం,వీటన్నిటికి తోడు ఇప్పుడు తెలంగాణా క్యాబినెట్ విస్తరణ కూడా ముందుకు రావడంబీ రేవంత్ రెడ్డి ని ఇరకాటంలో పెట్టింది. నిజానికి కాంగ్రెస్ కి ఇప్పుడు అధికారంగా ఒక్క ప్రతిపక్ష పార్టీ కూడా లేదు. బి ఆర్ ఎస్ పాత్ర మరి అధ్వాన్నంగా తయారైంది. కాని ఇంతకు మించిన ప్రమాదం ఏమిటంటే బిజెపి ఊహించని స్థాయిలో తెలంగాణలో మెల్లగా తన బలాన్ని పెంచుకుంటూ ఉండటం. ఇప్పుడు కాంగ్రెస్ సైతం బి ఆర్ ఎస్ బలమైన ప్రతిపక్షంగా ఉండాలని, ఆ అవకాశం బిజెపి అందిపుచ్చుకోకూడదని ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. ఆ అవకాశం బిజెపికి దక్కకూడదని కాంగ్రెస్ తాపత్రయం.ఇప్పుడు తెలంగాణలో ఉన్న అధిక జనాభా బిసిలే. ఏ పార్టీ అయితే బిసిలను మెప్పించగలదో ఆ పార్టీ బలంగా స్థిరపడే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ కి మీనాక్షి నటరాజన్ రావడం ఒక కీలక పరిమాణం. ఇదే సందర్భంలో బిజెపి తెలంగాణ అధ్యక్ష పదవి ఎవరికీ రాబోతుందో కూడా త్వరలోనే ప్రకటించబోతున్నారు.

రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం 2023 డిసెంబర్లో ఏర్పడినప్పటి నుండి, 18 మంది మంత్రుల స్థానాల్లో 12 మంది మాత్రమే నియమితులయ్యారు, ఇంకా 6 ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేయడం కోసం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలో వివిధ సామాజిక వర్గాలు ఉన్నందున, క్యాబినెట్లో సముచిత ప్రతినిధిత్వం కల్పించడం ముఖ్యమైన సవాల్. ముఖ్యంగా ముదిరాజ్, రెడ్డి, కమ్మ, బీసీ, ఎస్సీ, ఎస్టీ వంటి వర్గాల నుంచి నాయకులను ఎంపిక చేయడం ద్వారా సామాజిక సమతుల్యతను సాధించాలి. పార్టీలో సీనియర్ నాయకులు, కొత్తగా చేరిన నాయకులు, మరియు ఇతర ముఖ్య నేతల మధ్య సమతుల్యత ను కాపాడడం అవసరం. ఉదాహరణకు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బీజేపీ నుండి కాంగ్రెస్లో చేరిన తరువాత, మంత్రి పదవి ఆశిస్తున్నారు. కాంగ్రెస్ లో ముఖ్యమంత్రికి హై కమాండ్ దగ్గర ఎంత పట్టు ఉంటుందో ,సీనియర్ నాయకులకు అంతే పట్టు ఉంటుంది. కాంగ్రెస్ లో ఉండే ఈ ప్రజాస్వామ్యమే దానికి బలం, బలహీనత కూడా. గతంలో కూడా కాంగ్రెస్లో మంత్రివర్గ విస్తరణలో ముఖ్య మంత్రులు మర్రి చెన్నారెడ్డి,విజయ భాస్కర రెడ్డి లాంటి వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారు. అసంతృప్తి ఉన్న నాయకులు చేసే రచ్చ కూడా అంతా ఇంతా కాదు.ఒకవైపు రేవంత్ రెడ్డి తన సామాజిక వర్గ నేతలను తనకు వ్యతిరేకంగా కాకుండా చూసుకోవడం ఎంత అవసరమో,అదే విధంగా జనంలో కాంగ్రెస్ ఇమేజ్ నిలబెట్టుకోవ దానికి బిసి,ఎస్సి ,ఎస్టి నాయకులను కూడా మంత్రి వర్గంలో చేర్చుకోవడం కూడా అంతే కీలకం. ఒకవేళ మంత్రి పదవి బదులు కార్పోరేషన్ చైర్మెన్ ,ఇతర పదవులు ఇచ్చే ప్రయత్నం చేసినా అవి వ్యతిరే కతను ఎదుర్కోవడానికి ప్రధాన సాధనంగా మాత్రం నిలవలేవు.

ఈ క్యాబినెట్ విస్తరణలో కాంగ్రెస్ కు ఉన్న ఈ బలహీనతలను బిజెపి తనకు అనుకూలంగా మార్చుకునే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్లో క్యాబినెట్లో స్థానం పొందని నేతలు లేదా అసంతృప్తి చెందిన వారు ఉంటే, బీజేపీ వారికి తమ పార్టీలో ప్రాధాన్యత కల్పిస్తామని ఆహ్వానించవచ్చు. క్యాబినెట్లో సముచిత ప్రతినిధిత్వం లేకపోతే, బీజేపీ ఈ అంశాన్ని ప్రస్తావించి, కాంగ్రెస్పై విమర్శలు చేసి, తమకు మద్దతు కూడగట్టుకోవచ్చు. బీసీ వర్గం తెలంగాణలో ఓటర్లలో ముఖ్యమైన శాతం కలిగి ఉంది. ఈ వర్గాన్ని ఆకర్షించడం ద్వారా రెండు పార్టీలు తమ బలం పెంచుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. క్యాబినెట్లో బీసీ వర్గానికి చెందిన నాయకులను ప్రాధాన్యతగా నియమించడం ద్వారా, ఈ వర్గం మద్దతును పొందాలని కాంగ్రెస్ యోచిస్తోంది. ఉదాహరణకు, ముదిరాజ్ వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్కు మంత్రి పదవి ఇవ్వాలని భావిస్తున్నారు. కాంగ్రెస్లో బీసీ వర్గానికి సరిపడా ప్రాధాన్యత లేకపోతే, బీజేపీ ఈ విషయాన్ని ప్రస్తావించి, బీసీ వర్గం మద్దతును పొందడానికి ప్రయత్నిస్తుంది. రేవంత్ రెడ్డి క్యాబినెట్ విస్తరణలో సామాజిక సమీకరణాలు, పార్టీ అంతర్గత రాజకీయాలు వంటి సవాళ్లు ఉన్నాయి. ఈ సందర్భంలో, బీజేపీ ఈ పరిస్థితిని తమ అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నించవచ్చు. బీసీ వర్గం మద్దతును పొందడం కోసం, రెండు పార్టీలు కూడా ప్రత్యేక వ్యూహాలను అమలు చేస్తున్నాయి.

రేవంత్ రెడ్డి బీజేపీని "క్యాన్సర్"గా అభివర్ణిస్తూ, ఆ పార్టీ తెలంగాణ సమాజానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే శాంతి, భద్రతలు దెబ్బతింటాయని, సమాజంలో విభజనలు ఏర్పడతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్వహించిన డీలిమిటేషన్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని, పార్లమెంట్ సీట్ల పునర్విభజనలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా, బీజేపీ వ్యతిరేక కూటములతో కలిసి పనిచేయడం ద్వారా, రేవంత్ రెడ్డి బీజేపీని రాజకీయంగా ఎదుర్కోవచ్చు. తెలంగాణ బీజేపీ నేతలతో రేవంత్ రెడ్డి రహస్యంగా సమావేశమయ్యారనే ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై స్పష్టత ఇవ్వడం, ప్రజలకు నిజమైన సమాచారం అందించడం ద్వారా, ఆయన తన నైతిక స్థాయిని కాపాడుకోవచ్చు. ఇది బీజేపీకి వ్యతిరేకంగా ఆయన పోరాటంలో ప్రజల విశ్వాసాన్ని పొందడానికి సహాయపడుతుంది. రేవంత్ రెడ్డి బీజేపీకి వ్యతిరేకంగా రాజకీయంగా పోరాడేందుకు బీజేపీ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, బీజేపీ వ్యతిరేక కూటములతో కలిసి పనిచేయడం, బీజేపీ పాలనలో ఉన్న రాష్ట్రాల పరిస్థితులను ప్రస్తావించడం, బీజేపీ ఆర్థిక విధానాలపై విమర్శలు చేయడం వంటి వ్యూహాలను అనుసరించవచ్చు. ఈ విధంగా, ఆయన బీజేపీకి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని నిర్మించి, రాజకీయంగా బలపడగలరు.కాని ఇప్పుడున్న పరిస్థితుల్లో పార్టీ లోపల,బయటా వ్యూహాత్మకంగా వ్యవహరించడం మాత్రం రేవంత్ రెడ్డికి కత్తి ,మీద సామే!

# ఏఐయుగంలో విస్తరిస్తున్న కో-లివింగ్ పిజీ కల్చర్

■ భారతీయ యువత జీవనశైలిపై పాశ్చాత్య దేశాల ప్రభావం ■ పెద్దలను వీడి సహ జీవనం చేస్తున్న యువతీ యువకులు ■ పెళ్లికి ముందే అన్ని అనుభవాలను రుచి చూడడానికి పరుగులు ■ సహజీవన పిజీ గదుల సదుపాయం ఎంతవరకు సమంజసం ■ వల్గర్గా మారుతున్న కో-లివింగ్ పిజీ కల్చర్:



**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాదు లాంటి మెట్రో నగరాల్లో ఇప్పటికే "సహజీవన సంసారాలు(లివిన్ రిలేషన్షిప్)", "డేటింగ్ కల్చర్స్", "సిచువేషన్షిప్ రిలేషన్స్" లాంటి పాశ్చాత్య పోకడలు పెరిగిపోవడం చూస్తూ నిన్నటి తరం ఆశ్చర్యపడితున్నది, తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నది. మహానగరాల్లో విద్యార్థినీవిద్యార్థులు, ఉద్యోగాలు చేస్తున్న యువత జనాభా దినదినం పెరగడం జరుగుతోంది. డిజిటల్ యుగపు యువత జీవనశైలిపై పాశ్చాత్య దేశాల ప్రభావం క్రమంగా పెరుగుతున్న వేళ నేడు మెట్రో నగరాల్లో మరో అంకానికి తెరలేస్తున్నది. దీనినే ఆధునిక పరిభాషలో "కో–లివింగ్ పిజీ (పేయింగ్ గెస్ట్) కల్చర్" అని పిలుస్తున్నాం. మహానగరాల్లో స్టూడెంట్స్, యువ ఉద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడంతో గృహ వనరులు, హాస్టల్ వసతులు తగ్గుతూ, మరో సంస్కృతికి తెర లేస్తున్నది. యువత అభిరుచులకు అనుగుణంగా "సహజీవన పేయింగ్ గెస్ట్ (లేదా నగదు చెల్లించే అతిథి)" లేదా "కో–లివింగ్ పిజీ రూమ్"లు నేడు పుట్టుకురావడం చూస్తున్నాం.

మహానగరాల్లో చదువుతున్న లేదా ఉద్యోగాలు చేస్తున్న 20 నుంచి 30 ఏండ్ల వయస్సు కలిగిన యువతీయువకులు పూర్తి స్వేచ్ఛను, తమ అభిరుచులకు అనుగుణంగా జీవితాలను గడపడం లాంటి విషయాలు పరిగణనలోకి తీసుకుని మహానగర భవన యాజమాన్యాలు లేదా వ్యాపారవేత్తలు లేదా ఔత్సాహికులు సహజీవన పిజీ గదులను నడపడం, వాటికి క్రమంగా ఆదరణ పెరగడం జరుగుతున్నది. ఒక్కొక్కరికీ తమకు ఇష్టమైన వారితో ఒకే రూంలో కొన్ని నెలలు లేదా ఏండ్లు తమ జీవితాలను గడపడం నేటి కల్చర్ అయిపోయింది. ఇలాంటి సహజీవన పిజీ అకామడేషన్ లాంటి విలాసవంతమైన సదుపాయాలతో గృహ వసతులు అందుబాటులోకి రావడం, వీటికి యువత నెలకు ₹20,000 నుంచి ₹45,000 వరకు కిరాయి చెల్లించడం జరుగుతున్నది.

మంచి సదుపాయాలు కలిగిన ఒకే రూంలో ఇద్దరు యువకులు లేదా ఇద్దరు యువతులు లేదా వివాహం కాని ఒక యువకుడు ఒక యువతి ఒకే గదిలో సహజీవన పిజీ సౌకర్యాలను పొందడం చూస్తున్నాం. ఇలాంటి కో–లివింగ్ పిజీ గదుల్లో అసాంఘీక కార్యకలాపాలకు కూడా ఆస్కారం ఉండడం, కొన్ని సందర్భాల్లో పోలీసుల దీవెనలు కూడా అందడం, మరి కొన్ని సందర్భాల్లో అవసరమైన యువకులకు "అమ్మాయిలను ఏర్పాటు చేయడం (అరేంజ్ ఏ గర్ల్)" లాంటి వసతులు కూడా ఇలాంటి గదుల్లో జరుగుతున్నానే వార్తలు వింటున్నాం. సహజీవన పిజీ గదుల్లో ఉచిత వైఫై, టీవీ, వాషింగ్ మెషీన్, ఫ్రిజ్ లాంటి అన్ని సౌకర్యాలను కల్పిస్తూ అధిక మొత్తంలో డబ్బు లాగడం జరుగుతోంది. కరోనా కాలం నుంచి పెరిగిన ఇలాంటి సంస్కృతులతో తల్లిదండ్రులకు దూరంగా యువత విచ్చలవిడిగా, అపరిమిత స్వేచ్ఛతో పెళ్లి ముందే ఆడ మగ కలిసి ఒకే గదిని పంచుకోవడం, అన్ని రకాల అనుభవాలను పొందడం సాధారణంగానే జరుగుతోంది.

కో–లివింగ్ పిజీ కల్చర్ ద్వారా ఎక్కువ కాలం పాటు యువత ఒకే గదిలో సహజీవనం చేస్తూ తమ తమ పనులను చేసుకుంటూ, హద్దులు లేని పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. నేటి యువత పెళ్లికి ముందే అన్ని అనుభవాలను రుచి చూడడానికి పరుగులు పెడుతూ భారతీయ సంస్కృతి, సంస్కారం, శీలం లాంటి పదాలను పరిహాసం చేయడం ఆక్షేపణీయం. ఇలాంటి విపరీత ధోరణి పెరగడంతో రానున్న రోజుల్లో యువత మరే విచిత్ర ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారో అంటూ నిన్నటి తరం పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# న్యాయమేనా?

ఈ మధ్య దేశంలోని న్యాయ వ్యవస్థ ఎక్కువగా చర్చల్లోకి వస్తోంది.ప్రజాస్వామ్యం లోని మిగతా మూడు స్తంభాల తీరును శాసించగలిగిన మూల స్థంభం న్యాయ పాలిక.ఆ ప్రాముఖ్యత కు తగ్గట్టే,ప్రజల్లో దానిపై గౌరవము,నమ్మకము, అంచనాలు ఉంటాయి.అలా ఉన్నతమైన స్థానం ప్రజల గుండెల్లో ఉన్నంతవరకూ సమాజం ఆరోగ్యంగా ఉండగలదు. కాబట్టి ఆ స్థానం ఏ మాత్రం సడలకుండా చూడడం కూడా ఎంతో అవసరం.ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ,ఔన్నత్యాన్ని పదిలపర్చుకోవడం ఇప్పుడు ఆ వ్యవస్థ పైనున్న పెద్ద బాధ్యత.ఈ మధ్య వరసగా జరిగిన రెండు సంఘటనలు అలా ఎదురైన పెద్ద సవాళ్లే.వాటికి అత్యున్నత న్యాయ స్థానం సరిగ్గానే స్పందించి నప్పటికీ,మరింత మేధోమథనంతో శాశ్వత పరిష్కారాలు చూడాల్సిన అవసరం ఉంది.

మొదటిది ..పై స్థాయిలో అవినీతి.హై కోర్టు జడ్జి గారింట్లో అగ్నిప్రమాదం జరిగి,అనుకోకుండా నోట్ల కట్టలు బయటపడ్డాయి.వెంటనే సుప్రీం కోర్టు స్పందించి వాటిపై అంతర్గత విచారణ కమిటీ వేయడమే కాకుండా,ఆయన్ని విధులకు దూరం చేసి,వేరే చోటికి బదిలీ చేసింది.దొరికిన వీడియో ని ప్రజల ముందుంచింది.ఆహ్వానించ దగ్గ విషయమే.కానీ అవినీతిపై చర్య అసంపూర్ణం అనిపిస్తుంది.బదిలీ కాకుండా కొంతకాలం సస్పెండ్ చేయడం,అంతర్గత విచారణ తో బాటు,అందరిలానే ట్రీట్ చేస్తూ ఉన్న చట్టాల మేరకు నేర దర్యాప్తు,విచారణలకు అనుమతించడం చేస్తే బాగుండేది.అది సాధ్యం కాని పక్షంలో అందుకు తగ్గట్టుగా వ్యవస్థలో మార్పులు సూచించడమైనా చేయాలి.

హై కోర్టు జడ్జి, సుప్రీం కోర్టు జడ్జి లను తొలగించడానికి ఉండే ప్రక్రియ చాలా సంక్లిష్టం.వారు ఒత్తిడులకు,ప్రభావాలకు అతీతంగా ఉండాలని ఆ ఏర్పాటు. అయితే దాన్ని కొంత సులభతరం చెయ్యడం ద్వారా ప్రజల్లో నమ్మకం,వారిలో జవాబుదారీతనం పెరుగుతుంది.రెండోది..హై కోర్టు స్థాయిలో వస్తోన్న బాధ్యతారహిత వ్యాఖ్యానాలు,తీర్పులు గురించి.అలహాబాద్ హైకోర్టు జడ్జి తన తీర్పు లో క్రింది కోర్టు సవ్యంగానే ఇచ్చిన ఆర్డర్ ను కొట్టిపడేశారు.పదకొండేళ్ల బాలికపై అత్యాచార ప్రయత్నం జరిగితే,ఆ ప్రయత్నాలు అసలు ప్రయత్నాలే కావంటూ క్రింది కోర్టును అడ్డుకున్నారు.దానిపై కూడా సుప్రీం కోర్టు బాగా స్పందించి,సదరు హై కోర్టు జడ్జి ని మందలించి,క్రింది కోర్టు ను సమర్థించింది.ఒక హీనమైన నేరం,అదీ బాలికపై జరిగిన దానిపై ఆయన అలా తీర్పు చెప్పగలగడం అనూహ్యం.ఇలాంటివి కూడా అరికట్టేలా ఇంకా బలమైన అంతర్గత వ్యవస్థ ను న్యాయపాలిక ఏర్పరుచుకోవాలి.మందలింపుల కన్నా పెద్ద స్థాయిలో చర్యలుండాలి.మానవ సహజ తప్పిదాలు,లోపాలు,ఉద్వేగాలు అన్ని వ్యవస్థల్లోనూ ఉంటాయి.వాటి ప్రభావం ఎక్కువగా లేకుండా చూసుకోవడమే పటిష్టమైన వ్యవస్థ నిర్మాణానికి కీలకం.అది న్యాయ వ్యవస్థ కు మరీ ముఖ్యం.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**

# తిరుమలపై విమానాల నిషేధం సాధ్యమా !!

తిరుమలకొండపైన విమానాలుతిరగటం మా ఆగమశాస్త్రాలకు విరుద్ధం , కనుక తిరుమలపై విమానాలను తిరుగనియ్యవద్దు అంటు టీటీడి వారిప్రకటనలు అప్పుడపుడు వస్తున్నాయి. మీరు ఆగమశాస్త్రాలుఎపుడు వ్రాసుకున్నారు ? విమానాలు యెపుడువచ్చాయి ? క్రీస్తు శకం ఒకటి రెండు శతాబ్దాలలో ఆగమశాస్త్రాలు వ్రాసుకున్నారు . విమానాలు ఎపుడు వచ్చాయి ? ప్రపంచములో అమెరికన్ రైట్ సోదరులు1903 సంవత్సరం డిసెంబర్ 17 న మొదటి సారిగా విమానంలో 26 మైళ్ళు ప్రయాణం చేశారు . అసలు విమానము అంటే ఏమిటోకూడా తెలియనిరోజుల్లో , ఆగమశాస్త్రాల్లో తిరుమలపై విమానాల నిషేధం అనిఎలావ్రాస్తారు ? రామాయణంలో బుద్ధుడినిగురించి వ్రాసినట్లుగా !!

సనాతన ధర్మాలు కాలాన్నిబట్టి మారుతున్నాయి కదా ! ఇవికూడా అలానే మార్చుకోండి. ఉదాహరణకి ఎంత ఆకలి అయినను , ఎంతదప్పిక కలిగినను బ్రాహ్మడు సూద్రునిచేత అన్నముగాని , పానీయముగాని స్వీకరింపరాదు అని స్మృతి రత్నాకరం 33 లో వ్రాసుకున్నారుకదా ! మరి ఇపుడు అలాజరుగుతుందా ! హొటల్స్ లోఎవరు ఏమిటో తెలియదుకదా ! నూనె గానుగలు , చెరకుగానుగలు మొదలయిన ధ్వని వినబడేసమయంలో బ్రాహ్మడు భోజనంచేయరాదు అని అదే స్మృతిలో 30 శ్లోకంలో రాసుకున్నారు కదా ! అలా జరుగుతుందా ! వేదాలను విక్రయం చేసినచో బ్రాహ్మడు పతితుడై పోవును అని అదే స్మృతి 36 లో వ్రాసుకున్నారు కదా ! మరి అలాఉన్నారా ! వేదాలు అమ్మేది ఎక్కువమంది బ్రాహ్మలేకదా బ్రాహ్మడు సముద్రయానం చేయరాదని పరాశర 38 శ్లోకములో రాసుకున్నారు కదా ! మరి బ్రహ్మలు ఇతరదేశాల ఎలావెళ్తున్నారు ? వాహనములు ఎక్కి తిరిగే మతగురువులు అంటరానివారితో సమానమని శాస్త్రాలలో వ్రాసుకున్నారు . శాస్త్రాలలో రాసుకున్నవాటిని పక్కనపెట్టి ఎలా ఆధునికంగా జీవిస్తున్నారో , కాలానుగుణంగా మనిషి మారాలి. అరోజుల్లో ఏదో వ్రాసుకున్నారు . అలానేఉండాలి అంటే కుదరదు. అరోజుల్లో సతీసహగమనం ఉండేది . మరి ఈరొజు ఆమాటంటే జైలుకు పంపుతారు. అరోజుల్లో బాల్యవివాహాలున్నాయి. ఈరొజు జరుపుతున్నామా ! అరోజుల్లో గంగలో దూకిచనిపోతే పుణ్యం అని దూకి చనిపొయ్యేవారు . ఈరొజు అలాజరుగుతుందా ! అరోజుల్లో అంటరానితనం ఉండేది. ఈరొజు అది పాటిస్తే జైలు గతి . అత్మహత్య చేసుకుంటే బ్రాహ్మణత్వం అంతరించిపోతుంది , ఛండాలత్వం వస్తుంది అని రాసుకున్నారు . కనుక పాతకాలంలో మాగుడులపై విమానాలు తిరగరాదు అని వ్రాసుకుంటే , ఇప్పుడుఎలాసాధ్యం !!అసలు విమానాల పేరుకూడా తెలియనిరొజుల్లో విమానం తిరగరాదని ఎలా అంటారు.? అవన్నీ ప్రక్షిప్తాలు. కాకపోయినా కాలాన్నిబట్టి మారాలి.

**నార్నెవెంకటసుబ్బయ్య , 9290617819**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## నష్టాల్లో ముగిసిన సూచీలు

### సెన్సెక్స్ 191, నిఫ్టీ 72 పాయింట్ల చొప్పున నష్టం

ముంబయి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజును దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగించాయి. సెన్సెక్స్ 191 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 72 పాయింట్లు కోల్పోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై ప్రకటన చేయనున్న (ఏప్రిల్ 2) వేళ మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ముఖ్యంగా ఐటీ, ఆటోమొబైల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై ప్రభావం చూపించింది. సెన్సెక్స్ ఉదయం 77,690.69 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,606.43) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 77,185.62- 77,766.70 మధ్య కదలాడింది. చివరికి 191.51 పాయింట్లు నష్టంతో 77,414.92 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 72.60 పాయింట్ల నష్టంతో 23,519.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.48గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3077 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



## చందానగర్ లో కళ్యాణ్ జ్యువెలర్స్ కొత్త షోరూమ్

### ప్రారంభించిన సూపర్ స్టార్ నాగార్జున



దేశంలో అత్యంత విశ్వసనీయమైన , ప్రముఖ ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్, హైదరాబాద్లోని చందానగర్లో తమ షోరూమ్ను వైభవంగా ప్రారంభించినట్లు వెల్లడించింది. సూపర్స్టార్ నాగార్జున చేతుల మీదగా ప్రారంభించిన ఈ సరికొత్త షోరూమ్ ద్వారా రాష్ట్రంలో బ్రాండ్ కార్యకలాపాలను మరింత విస్తరించటమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ షోరూమ్ కళ్యాణ్ జ్యువెలర్స్ కు చెందిన అద్భుతమైన డిజైన్ల శ్రేణిని అందిస్తుంది, వీటిలో ముహూరత్ (వివాహ ఆభరణాల శ్రేణి), ముద్ర (చేతితో రూపొందించిన యాంటిక్ ఆభరణాలు), నిమా (టెంపుల్ జ్యువెలరీ) మరియు మరెన్నో ప్రసిద్ధ బ్రాండ్లు ఉన్నాయి. సూపర్స్టార్ నాగార్జున మాట్లాడుతూ, "కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉంది. 'ట్రస్ట్ ఈజ్ ఎవ్రీథింగ్' అనే కంపెనీ సిద్ధాంతానికి అనుగుణంగా వారు చూపుతున్న నిబద్ధత పరిశ్రమలో వారిని ప్రత్యేకంగా నిలబెట్టింది. ఈరోజు మీ అందరినీ కలుసుకునే అవకాశం లభించినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను" అని అన్నారు కొత్త షోరూమ్ గురించి కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్శ్రీ రమేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ, "ఒక కంపెనీగా, మేము గణనీయమైన మైలురాళ్లను చేరుకున్నాము. గత కొద్ది సంవత్సరాలుగా, మేము ఈ ప్రాంతంలో మా కార్యకలాపాలను వ్యూహాత్మకంగా విస్తరించాము. చందానగర్లోని కొత్త షోరూమ్ మా మార్కెట్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుందని, అదే సమయంలో మా విలువైన కస్టమర్లకు మరింత సౌలభ్యం , అవకాశాలను అందిస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు.

## కరూర్ వైశ్య బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం



విశాఖపట్నం: కరూర్ వైశ్య బ్యాంక్ (కేవీబీ) నగరంలో ఏర్పాటు చేసిన శాఖను ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యా దేవి ప్రారంభించారు. ఈ శాఖ పొదుపు, కరెంట్ ఖాతాలు సహా డిపాజిట్లు, రుణాలు వంటి సమగ్రమైన బ్యాంకింగ్ సేవలను అందిస్తుందని కరూర్ వైశ్యా బ్యాంక్ ప్రతినిధులు ఈ సందర్భంగా చెప్పారు. లాకర్ సదుపాయం కూడా ఈ శాఖ కలిగి ఉందని, కొత్త శాఖ అన్ని ప్రాథమిక బ్యాంకింగ్ లావాదేవీలను కస్టమర్ల నిర్దిష్ట అవసరాలను కూడా తీరుస్తుందన్నారు. రిటైల్, సంస్థాగత వినియోగదారుల రుణాలను కవర్ చేసే బ్యాంకింగ్ ఉత్పత్తులు, ఆర్థిక సేవల యొక్క మొత్తం సేవలను అందిస్తుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, బ్యాంక్ 46 శాఖలను ఏర్పాటు చేసిందని, చెన్నైలో ఇటీవల ప్రారంభించిన తరువాత బ్యాంకింగ్ సేవలు అందించే శాఖను అందుబాటులో తీసుకొచ్చిందని, మొత్తం బ్యాంకు శాఖల సంఖ్య 888 కి పెరిగిందని తెలిపారు.

ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యాలను కేవీబీ అందిస్తుందని, బ్యాంక్ యొక్క మొబైల్ బ్యాంకింగ్ యాప్ అయిన కేవీబీ డీలైట్ 150 కి పైగా ఫీచర్ల ద్వారా ఆర్థిక ఆర్థికేతర సేవల సౌలభ్యాన్ని అందిస్తుందని, ఈ యాప్ ఇటీవల అనేక కస్టమర్ అనుకూల ఫీచర్లతో అప్డేట్ చేయబడిందని తెలిపారు. చెన్నైలో ఏర్పాటు చేసిన శాఖను తమిళనాడు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్%ఎం%మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ కుమార్ యాదవ్ ప్రారంభించారన్నారు. తమిళనాడు (చెన్నై, కోయంబత్తూర్ %ు% కుంభకోణం)లో బ్యాంక్ మరో 3 కొత్త శాఖలను ప్రారంభించిందని అన్నారు.

## ఉత్తరాఖండ్‌లో జిమ్ కార్బెట్ మారియట్ రిసార్ట్ & స్పా ప్రారంభం



మారియట్ హోటల్స్, 30కి పైగా హోటల్ బ్రాండ్ల మారియట్ బోన్వాయ్ యొక్క అసాధారణ పోర్ట్‌ఫోలియో నేమ్సేక్ బ్రాండ్, ఉత్తరాఖండ్లోని సహజమైన అరణ్యంలో ఉన్న జిమ్ కార్బెట్ మారియట్ రిసార్ట్ %ు% స్పాను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్ యొక్క దట్టమైన అడవుల మధ్య మరియు కోసి నది ఒడ్డున ఉన్న ఈ తిరోగమనం ప్రకృతి అద్భుతాలు మరియు ప్రామాణికమైన స్థానిక అనుభవాలకు ప్రవేశ ద్వారం. అతిథులు థ్రిల్లింగ్ జంగిల్ సఫారీలను ప్రారంభించవచ్చు, నది ఒడ్డున ప్రశాంతమైన ప్రకృతి నడకలు లేదా పక్షులను వీక్షించే విహారయాత్రలు మరియు మార్గదర్శిత విలేజ్ టూర్ల ద్వారా శక్తివంతమైన సంస్కృతిని అన్వేషించడం ద్వారా కుమావోని వంటకాల యొక్క గొప్ప రుచులను ఆస్వాదించడంతో, ఈ ప్రాంతం యొక్క సంప్రదాయాలలో లోతైన అనుబంధాన్ని అందిస్తారు. "సహజ సౌందర్యం మరియు సుసంపన్నమైన జీవవైవిధ్యానికి ప్రసిద్ధి చెందిన జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్ని మారియట్ హోటల్స్ను తీసుకురావడం మాకు చాలా ఆనందంగా ఉంది" అని మారియట్ ఇంటర్నేషనల్ దక్షిణాసియా ఏరియా వైస్ ప్రెసిడెంట్ రంజు అలెక్స్ అన్నారు. "ఈ ప్రారంభోత్సవం భారతదేశం యొక్క అత్యంత కోరుకునే ప్రయాణ గమ్యస్థానాలలో విస్తరించడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, అతిథులకు ప్రకృతికి అనుగుణంగా ప్రపంచ స్థాయి ఆతిథ్యాన్ని అందిస్తుంది. జిమ్ కార్బెట్ మారియట్ రిసార్ట్ %ు% స్పా, భారతదేశంలో బ్రాండ్ క్రింద ఉన్న మా 13వ హోటల్, శుద్ధి చేసిన వసతిని అందించడానికి రూపొందించబడింది, అసాధారణమైన సేవలను మరియు ప్రయాణాల కోసం మేము ఎదురుచూసే అనుభవాన్ని సృష్టించడం కోసం మేము ఎదురుచూస్తున్నాము. సాహసం, విశ్రాంతి మరియు ప్రకృతితో లోతైన అనుబంధం, వారు వైల్డ్‌లైఫ్ ఫోటోగ్రాఫర్లు, ప్రకృతి ప్రేమికులు లేదా వారాంతంలో నగరం యొక్క సందడి నుండి తప్పించుకోవాలని కోరుకుంటారు.

## "నీలోఫర్ సుప్రీం టీ పౌడర్" విడుదల



హైదరాబాద్ : దేశంలో అతిపెద్ద టీ కేఫ్ గా గుర్తింపు పొందిన కేఫ్ నీలోఫర్ తాజా ఘ "నీలోఫర్ సుప్రీం టీ పౌడర్"ను విడుదల చేసింది. "కేవలం చాయ్ కాదు, ఛార్మర్" అనే తమ ప్రచార నినాదానికి అనుగుణంగా నీలోఫర్ సుప్రీం టీ పౌడర్ ను తీర్చి దిద్దారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్ శ్రీ అనుముల బాబు రావు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అనుముల శశాంక్ తో కలిసి పాల్గొన్నారు.

"ప్రతి ఒక్కరికీ ఆదర్శవంతమైన టీని తయారు చేయడంపైనే తమ లక్ష్యం ఎల్లప్పుడూ కేంద్రీకృతమై ఉంది" అని శ్రీ బాబు రావు అన్నారు. నీలోఫర్ సుప్రీం టీ పౌడర్ను తమ సిగ్నేచర్ బ్లెండ్ల ప్లాటినం డబుల్ డిలైట్తో పాటు అందించటం ద్వారా తమ కస్టమర్ల విభిన్న అభిరుచులను తీర్చడమే లక్ష్యమన్నారు. తాను బ్లెండింగ్ ప్రక్రియను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తుంటానని, ప్రీమియం అస్సాం టీ తోటల నుండి ఎంపిక చేసిన తేయాకు మాత్రమే ఉపయోగిస్తామని, ప్రతి దశలోనూ కఠినమైన నాణ్యత పరీక్షలను ఈ టీ పౌడర్ ఎదుర్కొంటుందన్నారు.

శశాంక్ మాట్లాడుతూ "ప్రతి ఇంటికి తమదైన ప్రత్యేక రుచి, ప్రాధాన్యతలు ఉంటాయని మేము గుర్తించాము. నీలోఫర్ సుప్రీం టీ వైవిధ్యత కోసం రూపొందించబడింది. ప్రతి తెలుగు కుటుంబం యొక్క అభిరుచులకనుగుణంగా ఉంటుంది." అని అన్నారు. ఆయనే మాట్లాడుతూ "ఆంధ్ర, తెలంగాణలలో విస్తృత స్థాయి పంపిణీ నెట్వర్క్ రెండు రాష్ట్రాలలో ఎఫ్ఎంసిజి రంగంలోకి ప్రవేశిస్తున్నామన్నారు. టిఎస్ఐఐసి సహకారంతో, చందనవల్లిలో 6 ఎకరాల భూమిని టీ, బిస్కెట్ ఉత్పత్తి కోసం కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. ఇది 600 మందికి పైగా ఉద్యోగాలను సృష్టించనుందన్నారు. టీ ప్యాక్టరీ కార్యకలాపాలు ఏప్రిల్‌లో ప్రారంభం కానుండగా, బిస్కెట్ ప్లాంట్ 2025 జూన్ లేదా జూలై నాటికి ప్రారంభించబడనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఫ్ నీలోఫర్ వైస్ ప్రెసిడెంట్ వేణు గోపాల్, శ్రేయ, త్రిగుణాథ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో బెర్గ్నర్ ఇండియన్ కుకింగ్ క్లబ్



హైదరాబాద్ – హై-ఎండ్ కుక్వేర్లో మార్కెట్ లీడర్గా ఉన్న బెర్గ్నర్, భారతీయ వంటల అభిరుచుల మరియు భారతీయ వంటలను పునర్నిర్వచనం అగ్రగామిగా ఉన్న శక్తివంతమైన కమ్యూనిటీని ప్రోత్సహించడం మరియు ప్రోత్సహించడం లక్ష్యంగా ఇండియన్ కుకింగ్ క్లబ్ హైదరాబాద్ ఎడిషన్ను నిర్వహించింది. 1973 నుండి నాణ్య మైన ఉత్పత్తులను అందించడంలో అగ్రగామిగా ఉన్న ప్రఖ్యాత రిటైల్ బ్రాండ్ ఇండియన్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం మక్కువతో కూడిన హోమ్ చెఫ్లను గుర్తించడం ద్వారా భారతదేశం యొక్క గొప్ప వంటల వారసత్వాన్ని జరుపుకుంది. ఈ పోటీ ప్రఖ్యాత చెఫ్లచే నిర్ణయించబడిన ప్రత్యేక వంట రౌండ్లలో పోటీ చేయడానికి పోటీదారులను ఆహ్వానించింది, విజేత నగరానికి చెందిన బెర్గ్నర్ ఐసిసి ఫ్లా కిరీటాన్ని పొందారు. ఉత్తేజకరమైన బహుమతులతో పాటు, విజేతలు పెరుగుతున్న పాక సంఘంలో భాగమయ్యారు. 28 మార్చి 2025న అగ్రోమెక్ ఇండస్ట్రీస్లో జరిగిన హైదరాబాద్ ఈవెంట్లో అనేక మంది హోమ్ చెఫ్లు, పాక ఔత్సాహికులు ఒకచోట చేరి గొప్ప సృజనాత్మకత మరియు వైవిధ్యాన్ని ప్రదర్శించారు. %ఇఅ% హైదరాబాద్ అధ్యాయం స్థానిక రుచుల సజీవ సమ్మేళనం, ఇక్కడ హోమ్ కుక్లు సాంప్రదాయ వంటకాలతో ప్రయోగాలు చేశారు మరియు వాటిని ఆధునిక మలుపుతో తిరిగి రూపొందించారు. నగరం యొక్క ఉత్తమమైన వాటిని ఫిల్టర్ చేసిన అనేక రౌండ్ల ఆప్లికేషన్ (ప్రాసెస్), అభిప్రాయం మరియు సంప్రదాయం రెండింటినీ గౌరవించే పాక యుద్ధానికి సన్నివేశం సెట్ చేయబడింది.

ఆకర్షణీయమైన పోటీ తరువాత, స్మితా బోస్ను హైదరాబాద్కు చెందిన అధికారిక బెర్గ్నర్ %ఇఅ% చెఫ్గా ప్రకటించారు. విన్నింగ్ డిష్, నవాబీ కేసరి రావా కునాఫా, సాంప్రదాయ రుచులు మరియు కొత్త టెక్నిక్ సంపూర్ణ సమ్మేళనంతో న్యాయనిర్ణేతలు మరియు ప్రేక్షకులను ఒకేలా ఆకట్టుకుంది. బెర్గ్నర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉమేష్ గుప్తా మాట్లాడుతూ , "హైదరాబాద్లో జరిగిన మా ఈవెంట్లో ప్రదర్శించిన ప్రతిభకు మేము చాలా గర్వపడుతున్నాము. ఈ ప్రాంతంలోని హోమ్ కుక్లు చూపించిన అభిరుచి మరియు సృజనాత్మకత ఐసిసి స్ఫూర్తికి గొప్ప బలాన్ని చేకూర్చాయి. ఈ కార్యక్రమం భారతీయ పాకశాస్త్ర ప్రతిభను కాపాడుకోవడంలో మా నిబద్ధతకు నిదర్శనం." అని అన్నారు.

అగ్రోమెక్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ మాట్లాడుతూ , "ఈ గౌరవ కోసం మేము బెర్గ్నర్తో భాగస్వామి అయినందుకు మేము సంతోషిస్తున్నాము. ఐసిసి ఈవెంట్ హైదరాబాద్లోని గొప్ప వంటల వైవిధ్యాన్ని ప్రదర్శిస్తుంది మరియు స్థానిక ప్రతిభావంతులు ఈ వేదికకు మద్దతు ఇస్తున్నందుకు మేము గర్విస్తున్నాము.

"ఈ విజయం హైదరాబాద్ యొక్క పాకశాస్త్ర వారసత్వం యొక్క వేడుక. నా వంటకం సమకాలీన ట్విస్ట్తో పునర్నిర్మించబడిన తరతరాల స్థానిక సంప్రదాయాన్ని సూచిస్తుంది మరియు దానిని సంఘంతో పంచుకోవడం నాకు గౌరవంగా ఉంది" అని స్మితా బోస్ అన్నారు.




## గ్రీన్ టీఎంటీ బార్లు ట్రిమెట్రో గ్రూప్ కు అందజేసిన ఆర్స్ స్టీల్





హైదరాబాద్: స్థిరమైన మౌలిక సదుపాయాల వైపు ఒక మార్గదర్శక దశలో, ఆర్స్ స్టీల్ ఒడిశాలోని భువనేశ్వర్లో ఎపిక్ గ్రూప్ యొక్క స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ తయారీ సౌకర్యం నిర్మాణానికి భారత దేశం యొక్క మొట్టమొదటి గ్రీన్ టీఎంటీ బార్లు ట్రిమెట్రో గ్రూప్ విజయవంతంగా అందించింది. ఇది భారతదేశ నిర్మాణ రంగంలో ఒక ప్రధాన మైలురాయిని పర్యావరణ అనుకూలమైన భవన నిర్మాణ పద్ధతులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్న నెట్-జీరో లక్ష్యాలపై దాని నిబద్ధతను సూచిస్తుందని ఆర్స్ స్టీల్ ప్రతినిధి అశ్విని కుమార్ భాటియా, ఎపిక్ ప్రతినిధి రంజన్ మహతని చెప్పారు. ఎపిక్ గ్రూప్ భారతదేశంలో హరిత ఉత్పాదక సదుపాయాన్ని ఏర్పరచుకోవడానికి 37 కోట్లలో పెట్టుబడి పెడుతోందన్నారు. ఆర్స్ స్టీల్ యొక్క అల్ట్రా తక్కువ ఉద్గార టీఎంటీ బార్ల వాడకం, ఇండస్ట్రియల్ తయారీకి డెకార్బోనైజింగ్ చేయడానికి అంకితమైన టెక్నాలజీ-నడిచే స్టార్టప్ సెంట్రా వరల్డ్ చేత మద్దతు ఇవ్వబడిందన్నారు. గ్రీన్ స్టీల్ ను నిర్వచించడంలో భారతదేశం యొక్క ప్రత్యేక నాయకత్వం ఈ ప్రాజెక్టులో హైలైట్ చేయబడిందన్నారు. జాతీయ ప్రమాణాల ప్రకారం, తక్కువ ఉద్గార తీవ్రత కలిగిన ఉక్కు 5 స్టార్ రేట్ ఆర్స్ స్టీల్ అర్హత సాధిస్తుందన్నారు. ఆర్స్ స్టీల్ యొక్క టీఎంటీ బార్లను జాతీయ సగటు కంటే నాలుగు రెట్లు తక్కువ పచ్చగా చేస్తుందని, వాటిని దేశంలో అత్యల్ప ఉద్గార ఉక్కు ఉత్పత్తిదారులలో ఒకటిగా చేస్తుందన్నారు. ఆర్స్ స్టీల్ గ్రీన్ స్టీల్ను ఎంచుకోవడం ద్వారా, ఎపిక్ గ్రూప్ వారి భవనం యొక్క మూర్తీభవించిన కార్బన్ ఉద్గారాలను సుమారు 20 శాతం తగ్గించిందని తెలిపారు.

## జియోహాట్ స్టార్ కు వంద మిలియన్ల సబ్స్క్రైబర్లు





భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన స్ట్రీమింగ్ ప్లాట్ఫామ్గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకునే ఒక అద్భుతమైన విజయంలో భాగంగా జియోహాట్స్టార్ 100 మిలియన్ల సబ్స్క్రైబర్ల సంఖ్యను అధిగమించింది. భారతదేశంలోని విభిన్న ప్రేక్షకులను అర్థం చేసుకోవడంలో , వారికి సేవ చేయడంలో జియోహాట్స్టార్ యొక్క అచంచలమైన నిబద్ధతకు ఈ చారిత్రాత్మక ఘనత ఒక అద్భుతమైన నిదర్శనం. భారతదేశంలో స్ట్రీమింగ్ను విప్లవాత్మకంగా మారుస్తూ , ఎంపిక చేసిన కొద్దిమందికి ప్రీమియం సేవ గా అనే భావనను తొలగిస్తూ లక్షలాది మందికి రోజువారీ జీవితంలో అంతర్భాగంగా స్ట్రీమింగ్ ను మార్చింది. ప్రత్యేకమైన లోతైన-వీక్షణ నమూనా ప్రతిపాదన, ఆలోచనాత్మక సబ్స్క్రిప్షన్ ధరల వ్యూహం మరియు ప్రముఖ టెలికాం ప్రదాతలతో లోతైన భాగస్వామ్యాలు, లభ్యతను సర్వవ్యాప్తం చేయడంతో పాటుగా కంటెంట్ను విస్తృతంగా ఎలా ఆస్వాదించాలో చూపుతో జియోహాట్స్టార్ కొత్త ప్రమాణాలను నిర్దేశించింది. ఈ మైలురాయి గురించి జియోస్టార్, డిజిటల్ – సీఈఓ , కిరణ్ మణి మాట్లాడుతూ, "ప్రపంచ స్థాయి వినోదం అందరికీ అందుబాటులో ఉండాలని మేము ఎల్లప్పుడూ నమ్ముతుంటాము. ఇప్పుడు 100 మిలియన్ల మంది సబ్స్క్రైబర్ల సంఖ్యను దాటడం ఆ నమ్మకకు నిదర్శనం. ఈ మైలురాయి భారతదేశం యొక్క అపరిమిత సామర్థ్యాన్ని నొక్కి చెప్పడమే కాకుండా, అపూర్వమైన స్థాయిలో కేటగిరీ-ఫస్ట్ అనుభవాలను అందించాలనే మా నిబద్ధతను మరింతగా వెల్లడిస్తోంది . మేము ఆవిష్కరణలు , విస్తరణలు కొనసాగిస్తున్న వేళ , స్ట్రీమింగ్ యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దడం , అందరికీ దానిని చేరువ చేయటం , బిలియన్ స్క్రీన్లకు అనంతమైన అవకాశాలను అందించడం పై మా దృష్టి కొనసాగుతుంది" అని అన్నారు.

## యమహా ఉగాది పండుగ ఆఫర్లు



ఉగాది పండుగ ఉత్సాహంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ కొత్త సంవత్సరాన్ని స్వాగతించినందున, ఇండియా యమహా మోటార్ ఈ ప్రాంతంలోని వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లతో సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉంది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, యమహా ప్రత్యేకమైన డీల్స్ ప్రముఖ 150 సిసి ఎఫ్ జెడ్ మోడల్ రేంజ్ మరియు 125 సిసి ఎఫ్ ఐ హైబ్రిడ్ స్కూటర్లకు ఉత్తేజకరమైన ప్రయోజనాలను అందిస్తోంది, ఇది మీ డ్రీమ్ స్కూటర్ను ఇంటికి తీసుకెళ్లడానికి సరైన సమయం.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో యమహా ఉగాది స్పెషల్ ఆఫర్లు:

ఎఫ్ జెడ్ – ఎస్ ఎఫ్ ఐ %ు% ఎఫ్ జెడ్ – ఎక్స్ (149సిసి) మోటార్ సైకిళ్లపై ₹4,000/- వరకు క్యాష్బ్యాక్ మరియు ₹14,999/- తక్కువ డౌన్ పేమెంట్.

ఫాసినో 125 ఎఫ్ఐ హైబ్రిడ్ (125 సిసి ) స్కూటర్లపై ₹ 3,000/- క్యాష్బ్యాక్ మరియు ₹ 9,999/- తక్కువ డౌన్ పేమెంట్. ఉగాది కొత్త ప్రారంభాలను యమహా యొక్క ప్రీమియం శ్రేణి మోటార్ సైకిళ్లు మరియు స్కూటర్లతో ఘనంగా జరుపుకోండి! ఉత్సాహం, పనితీరు, మరియు ప్రత్యేక పండుగ ఆఫర్లను అందుకునేందుకు, మీ సమీప యమహా డీలర్షిప్ను సందర్శించండి.

## రా మ్యాంగో లో అదితి రావ్ హైదరీ హల్ చల్



నటి అదితి రావ్ హైదరీ గార్డెండ్ %-% రా మ్యాంగో ఫెస్టివ్ 2024 నుండి గులే రా చీరలో గ్రేస్ను వెదజల్లింది. జమున పర్పుల్ శాటిన్ సిల్క్ ఇది నక్షి మరియు మెటల్ సీక్విన్లతో చేతితో ఎంబ్రాయిడరీ చేసిన జర్జోజీని కలిగి ఉంటుంది, ఇది మూడు స్ట్రింగ్ పల్లూ గార్లాండ్ జోల్లు గుర్తుకు తెస్తుంది. ఆమె దానిని కాదంబై వారణాసి సిల్క్ బ్రోకేడ్ బ్లౌజ్ జత చేసింది, వారసత్వం మరియు అందం యొక్క సంతకం అయిన మొఘల్ గ్రంథాల నుండి ప్రేరణ పొందింది. గులే రా చీర రా మ్యాంగోస్ హైదరాబాద్ స్టోర్లో మరియు raw mango.comలో ఆన్లైన్ స్టోర్లో అందుబాటులో ఉంది.

## దేశంలో ఆస్తి ధరలు మరింత పెరిగాయి





న్యూఢిల్లీ 5: సంపన్న భారతీయుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, భారతదేశంలోని మెట్రో నగరాల్లో సగటు ఆస్తి ధరలు నిరంతర తీవ్రతతో పెరుగుతున్నా యని ఆల్-ఇండియా హౌసింగ్ ప్రైస్ ఇండెక్స్ 2024 తెలిపింది. భారతదేశంలో అధిక సంపన్నుల మరియు అత్యధిక సంపన్నుల సంఖ్య ప్రతి సంవత్సరం 12% సమగ్ర వార్షిక వృద్ధి రేటు తో వేగంగా పెరుగుతున్న ప్రస్తుత సందర్భంలో, పెద్ద స్థాయిలో నిర్మితమైన ప్రీమియం ప్రాపర్టీలకు ఉన్న డిమాండ్ సాధారణ గృహ అవసరాలకు మించి కొనసాగుతోందని ఇండెక్స్ తెలియజేస్తుంది. ఇంతకు ముందు ఎన్నడూ లేనంతగా విస్తరిస్తున్న వాణిజ్య అవకాశాలు బెంగళూరు మరియు హైదరాబాద్ను దేశంలోని అగ్రశ్రేణి ఐటీ కేంద్రాలుగా నిలిపి, వరుసగా ఇండెక్స్లో రెండో మరియు మూడో స్థానాల్లో ఉండేలా చేశాయి. "ధరల స్థిరీకరణ ప్రపంచంలోని బదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు వృద్ధి మరియు సంపన్నత కథను తెలియజేస్తోంది. అయితే, ఇవి భారత మధ్య తరగతి ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారం సూచించే సంకేతాలు కూడా. రియల్ ఎస్టేట్ సమతుల్య వృద్ధిని కొనసాగించాలంటే, గృహాల అందుబాటు అనివార్యంగా మారుతుంది. ఇప్పటికే 2025–26 కేంద్ర బడ్జెట్లో ప్రకటించిన అధిక పన్ను మినహాయింపులు మరియు వడ్డీ రేట్ల సడలింపులు గృహ మార్కెట్ను ఉత్తేజిస్తుండగా, జియో-పాలిటికల్ (భౌగోళిక-రాజకీయ) సమస్యలు నిర్మాణ ఖర్చులను మరింత పెంచే ప్రమాదం ఉంది," అని హౌసింగ్.కామ్ ప్రొప్టైగర్.కామ్ గ్రూప్ సీఈఓ శ్రీ ధ్రువ్ అగర్వాలా పేర్కొన్నారు.

"తాజా హౌసింగ్ ప్రైస్ ఇండెక్స్ ప్రకారం, 2024 చివరి త్రైమాసికంలో దేశవ్యాప్తంగా గృహ ధరలు స్థిరంగా ఉన్నాయి," అని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో ఆర్థికశాస్త్రం మరియు ప్రజా విధానాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ శేఖర్ తోమర్ పేర్కొన్నారు. "3బిహెచ్ కె విభాగం స్థిరమైన ధరల పెరుగుదల చూపుతుండగా, దీని ప్రధాన కారణం పెద్ద ఇళ్లకు కొనసాగుతున్న డిమాండ్. దీనికి విరుద్ధంగా, 1 బిహెచ్ కె మార్కెట్ మందగించిపోతోంది, అక్కడ అమ్మకాలు మరియు ధరలు రెండూ తగ్గుతున్నాయి. ఇది ఖర్చు పరిమితి గల గృహ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ తగ్గిందని, లేదా విస్తృత స్థలమున్న ప్రాపర్టీల వైపు కొనుగోలుదారుల అభిరుచులు మారుతున్నాయని సూచించవచ్చు," అని శ్రీ తోమర్ విశ్లేషించారు.

## ఏఐ తో వచ్చిన గెలాక్సీ ఏ 26 5జి





గురుగ్రామ్ : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, ఏఐ శక్తితో కూడిన తమ అత్యంత సరసమైన స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఏ 26 ని విడుదల చేయటం ద్వారా ఏఐ ప్రతి ఒక్కరికి చేరువ చేసే తీరును మరింతగా పునర్నిర్వచిస్తోంది. సౌకర్యవంతమైన అనుభవం అందించటం కోసం రూపొందించబడిన గెలాక్సీ ఏ 26 5జి తైల, మన్నిక, పనితీరు మరియు ఆవిష్కరణల సమతుల్యతను అందిస్తుంది, ఇది రోజువారీ ఉపయోగం కోసం సరైన ఎంపికగా మారుతుంది.

గెలాక్సీ ఏ 26 కి అద్భుతమైన మేధస్సు ను సామ్సంగ్ తీసుకువస్తుంది, ఇది రోజువారీ పనులను మరింత తెలివిగా , సులభంగా చేస్తుంది. ఇంటెలిజెంట్ ఏఐ సూట్, గూగుల్ తో సర్కిల్ టు సెర్చ్ విత్ , ఏఐ సెలెక్ట్, ఆబ్జెక్ట్ ఎరేజర్, మై ఫిల్టర్స్ మరియు మరిన్ని వంటి ఫీచర్లతో వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. గత సంవత్సరం గెలాక్సీ ఏ సిరీస్ పరికరాల్లో అభిమానులకు ఇష్టమైన సర్కిల్ టు సెర్చ్ విత్ గూగుల్ – ఇప్పుడు కేవలం చిత్రాలకు మించి, వినియోగదారుల పాటలను గుర్తించడానికి, సమాచారాన్ని కనుగొనడానికి మరియు కనీస ప్రయత్నంతో తక్షణ చర్యలు తీసుకోవడానికి అనుమతిస్తుంది. తాజా ఆధునీకరణలతో, వినియోగదారులు ఇప్పుడు తమ ఫోన్లో మరిన్ని చేయవచ్చు. గూగుల్ తో సర్కిల్ టు సెర్చ్ తో ఫోన్ నంబర్లు, ఇమెయిల్ చిరునామాలు మరియు యుఆర్ఎల్ లను స్క్రీన్పై త్వరగా గుర్తిస్తుంది, తద్వారా వినియోగదారులు కనీస ప్రయత్నంతో చర్యలు తీసుకోవచ్చు. గెలాక్సీ ఏ 26 5జి కూడా ఆబ్జెక్ట్ ఎరేజర్తో వస్తుంది, ఇది ఫోటోల నుండి అవాంఛిత అంశాలను తొలగించడానికి వినియోగదారులను అనుమతిస్తుంది. వినియోగదారులు తుడిచివేయడానికి ఆ అంశాలను మాన్యువల్గా లేదా స్వయంచాలకంగా ఎంచుకోవచ్చు, కేవలం కొన్ని ట్యాప్లతో స్వచ్ఛమైన , మరింత మెరుగుపెట్టిన ఋటు చిత్రాన్ని సాధించవచ్చు.

ఏఐ సెలెక్ట్ ఒకే క్లిక్తో తక్షణ శోధన మరియు సమాచారాన్ని సంగ్రహించడం ద్వారా సందర్భాన్ని సహజంగా అర్థం చేసుకుంటుంది. వినియోగదారులు తమ వ్యక్తిగతీకరించిన ఫిల్టర్లను సృష్టించడానికి మై ఫిల్టర్స్ వీలు కల్పిస్తాయి. ఈ వినూత్న ఫంక్షన్ వినియోగదారులు తమ రంగులు మరియు శైలులను అనుకరించడం ద్వారా , వాటిని కొత్త చిత్రాలకు తక్షణమే వర్తింపజేయడం ద్వారా తాము ఇష్టపడే ఫోటోల నుండి ప్రత్యేకమైన ఫిల్టర్లను సృష్టించుకోవడానికి అనుమతిస్తుంది. ప్రతి కస్టమ్ ఫిల్టర్ భవిష్యత్ ప్రాజెక్ట్లలో సులభంగా పొందడం కోసం కెమెరా యాప్లో సౌకర్యవంతంగా సేవ్ చేయబడుతుంది, ఇది మరింత వ్యక్తిగతీకరించిన, సృజనాత్మక ఫోటోగ్రఫీ అనుభవాన్ని అనుమతిస్తుంది.

## అమెరికా పర్యటనకు రాహుల్ గాంధీ..!

న్యూఢిల్లీః కాంగ్రెస్అ గ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ (%ఋష్ట్రబశ్రీ +ఖఅఙష్ట్రఱ%) అమెరికా పర్యటనకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఆ కథనాల ప్రకారం.. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యం )లో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారు. బోస్టన్లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.

ఇక, గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉ ంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు.

ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియాగాంధీ నివాసం వెలుపల నిరసనలు సైతం తెలియచేసింది.



# మయన్మార్లో భూ ప్రళయం

### కూలిన 1,000 పడకల ఆసుపత్రి..! - మయన్మార్ రాజధాని నేపిడాలో ఘటన
### రిక్టర్ స్కేల్పై 7.7గా నమోదు.. బెంబేలెత్తిపోయిన ప్రజలు - చైనా, బంగ్లాదేశ్, దావోస్లోనూ భూప్రకంపనలు
### భూకంపాలపై ప్రధాని మోడీ ఆరా - బ్యాంకాక్, మయన్మార్కి అండగా ఉంటామని హామీ

నెపిడా: తాజా భూకంపం తీవ్రతకు మయన్మార్ రాజధాని నేపిడాలోని 1,000 పడకల ఆసుపత్రి కుప్పకూలింది. దీంతో అత్యధికంగా క్షతగాత్రులు ఇక్కడే ఉండొచ్చని అనుమానిస్తున్నారు. కొత్తగా నిర్మించిన ఈ ఆసుపత్రికి ఇంకా పేరు పెట్టలేదు. ఈ ప్రాంతంలో ఆందోళనకర పరిస్థితి నెలకొంది. ఇక్కడ అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఓ ఆంగ్లవార్తా సంస్థ కూడా పేర్కొంది. చాలా మంది తమ ఆత్మీయుల కోసం శిథిలాల్లో గాలింపు కొనసాగిస్తున్నారు. మయన్మార్ దేశవ్యాప్తంగా చాలా చోట్ల భవనాలు, పాత వంతెనలు కుప్పకూలినట్లు వార్తలొస్తున్నాయి.

శుక్రవారం ఉదయం మయన్మార్, థాయ్లాండ్ సహా చైనా, భారత్, వియత్నాం తూర్పు ఆసియా దేశాల్లో 7.7, 6.4 తీవ్రతతో రెండు భూకంపాలొచ్చాయి. ఫలితంగా థాయ్లాండ్, మయన్మార్లో భారీగా ఆస్తినష్టం చోటు చేసుకొంది. మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మాండల్యా అనే ప్రదేశంలో మసీదు కూలి దాదాపు 20 మంది చనిపోగా.. టవుంగూలో పునరావాస కేంద్రం ధ్వంసమై మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

**మయన్మార్, బ్యాంకాక్లలో భారీ భూకంపం.. అత్యవసర స్థితి ప్రకటన**

మయన్మార్లోని సైనిక పాలకులు అంతర్జాతీయ సమాజం సాయం చేయాలని కోరారు. ఈ మేరకు మిలటరీ జుంటా ఓ ప్రకటన విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా అత్యవసర పరిస్థితి ప్రకటించింది. నేపిడాలో క్షతగాత్రులకు చికిత్స చేస్తున్న ఆసుపత్రిని మిలటరీ చీఫ్ మిన్ ఆంగ్ లయాంగ్ సందర్శించారు.



**బ్యాంకాక్లో ఇద్దరి మృతి..** భూకంపం కారణంగా బ్యాంకాక్లో ఇద్దరు చనిపోయారు. నగరంలో కుప్పకూలిన 30 అంతస్తుల భారీ భవనం కింద 43 మంది చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల కోసం దీనిని నిర్మిస్తున్నారు.


**అన్ని సర్వీసులు బంద్** తొలుత మయన్మార్లో భూకంపం సంభవించింది. నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భూమి కంపించడంతో వందల సంఖ్యలో భవనాలు కూలిపోయాయి. వాటి కింద వేలాది మంది చిక్కుకున్నారని సమాచారం. మండేల్లోని చారిత్రక అవా బ్రిడ్జి నేలమట్టమైంది. ఒక భవనంలోనైతే 43 మంది వరకు గల్లంతు అయినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత థాయ్లాండ్లో భూప్రకంపనలు మొదలయ్యాయి. దీంతో బ్యాంకాక్లోని భవనాలను ఖాళీ చేయిస్తున్నారు అధికారులు. అక్కడి ప్రధాని ఎమర్జెన్సీ ప్రకటించారు. రైల్వేతో పాటు విమాన సర్వీసులను వెంటనే నిలిపివేశారు. ఆ దేశ స్టాక్ ఎక్స్ఛేంజి కార్యకలాపాలను సస్పెండ్ చేశారు. దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ఇక తొలిసారి ప్రకంపనలు రాగానే బ్యాంకాక్లో మెట్రో సేవలను నిలిపివేశారు. దీంతో భారీ ప్రమాదం తప్పినట్లైంది. రెండో సారి ప్రకంపనలకు ఏకంగా మెట్రో రైళ్లు కూడా ఊగిపోయాయి. చైనాలోని యునాన్ ప్రావిన్స్లో కూడా తీవ్ర స్థాయిలోనే భూకంపం వచ్చింది. మేఘాలయ ఈస్టారో హిల్స్లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. బంగ్లాదేశ్లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఆయా ప్రభుత్వాలు అప్రమత్తం అయ్యాయి. థాయ్లాండ్, మయన్మార్ ప్రభుత్వాలు అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వాలు పిలుపునిచ్చాయి. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాయి. ఇక ఆస్తి, ప్రాణ నష్టంపై మాత్రం ఇంకా వివరాలు రాలేదు. రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహాయ చర్యలు చేపట్టారు.

మయన్మార్లో సంభవించిన భూకంపాలు ఎంత తీవ్రంగా ఉన్నాయంటే.. వాటికి ధాటికి.. థాయ్ రాజధాని బ్యాంకాక్కు 900 కిమీ దూరంలో ఉన్న ప్రాంతంలోని అతి పెద్ద భవనం ఒకటి కుప్ప కూలింది. సుమారు 40 మంది ఇక్కడ చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. భూకంప తీవ్రతకు భవనాలు షేక్ అవుతున్నాయి. దాంతో జనాలు భయంతో రోడ్ల మీదకు పరుగులు తీస్తున్నారు.

**చైనాలో** చైనాలోని నైరుతి యునాన్ ప్రాంతంలో కూడా బలమైన ప్రకంపనలు సంభవించాయి. ఇక బ్యాంకాక్ చాటుచక్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న హైరైజ్ బిల్డింగ్ ఒకటి కూప్ప కూలింది. భూప్రకంపనల నేపథ్యంలో ఈ ప్రాంతంలో హోటల్స్ మూసి వేశారు. జనాలు భయంతో రోడ్ల మీదకు పరుగులు తీశారు. భూకంపానికి సంభందించిన భయంకర వీడియోలను జనాల్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. బ్యాంకాక్లో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని తెలుస్తోంది.

**భారత్లో :** భారత్లో రిక్టర్ స్కేల్పై 6.8గా నమోదైనట్లుగా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ సహా కోల్కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో





భూప్రకంపనలు సంభవించాయి. దీంతో భయంతో విద్యార్థులు, అధ్యాపకులు క్లాస్ రూమ్లోంచి బయటకు వచ్చేశారు. అలాగే అధికారులు కూడా కార్యాలయాల్లోంచి ఇళ్లకు వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు

**ప్రధాని ఆరా :** ఇదిలా ఉంటే శుక్రవారం చోటుచేసుకున్న భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. సాధ్యమైన అన్ని సహాయాలను అందించడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

**శిథిలాల క్రింద బాధితులు :** ఓ చోట భారీ భవనం కుప్పకూలగా.. శిథిలాల కింద ఓ కార్మికుడు ఆర్తనాదాలు చేస్తూ కనిపించాడు. అతడు సాయం కోసం అభ్యర్థిస్తున్న తీరు కలచివేస్తోంది. శిథిలాల కింద అనేక మంది ఉండవచ్చని భావిస్తున్న అధికారులు.. సహాయక బృందాలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు.

**మయన్మార్ భూకంపం: కూలిన 1,000 పడకల ఆసుపత్రి..!** మయన్మార్లోని మాండలేలో అనేక భవనాలు కుప్పకూలాయి. 13 మంది మృతి చెందగా.. 200 మంది గాయపడినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇక్కడ అనేక ప్రాంతాల్లో అత్యవసర స్థితి ప్రకటించారు. బ్యాంకాక్లోనూ అనేక ప్రాంతాల్లో భారీ ఆస్తి




నష్టం జరిగింది. దీంతో ఈ ప్రాంతాన్ని ఎమర్జెన్సీ జోన్గా ప్రకటించిన థాయ్లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్ర.. అనేక ప్రాంతాలకు అలర్టు జారీ చేశారు.

**బ్యాంకాక్ కోసం ప్రార్థించండి: స్థానికుల విజ్ఞప్తి :** ఒక్కసారిగా భూమి కంపించడంతో తీవ్ర భయాందోళనకు గురైనట్లు బ్యాంకాక్లో స్థానికులు చెబుతున్నారు. చిన్నారులు ఆకలితో ఇళ్ల బయటే కూర్చున్నారంటూ అక్కడి నెలకొన్న పరిస్థితులను షేర్ చేస్తున్నారు. బ్యాంకాక్లో పలుచోట్ల పరిస్థితి బాగాలేదని.. ప్రధానమంత్రి ఎమర్జెన్సీ ప్రకటించారని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో ప్రతి ఒక్కరూ బ్యాంకాక్ కోసం ప్రార్థనలు చేయాలని అక్కడి స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఢిల్లీ హైకోర్టు జడ్జి యశ్వంత్ వర్మ బదిలీకి
# కేంద్రం గ్రీన్ సిగ్నల్



ఢిల్లీ : హోలీ పండుగ రోజు రాత్రి ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో కోట్లు విలువ చేసే కాలిన కరెన్సీ నోట్లు వెలుగులోకి వచ్చాయనే వార్త దేశవ్యాప్తంగా సర్వత్రా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై విచారణ చేపట్టేందుకు సుప్రీం కోర్టు ఉపక్రమించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. నోట్ల కట్టల విషయంపై విచారణ చేపట్టేందుకు ముగ్గురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో కమిటీని ఏర్పాటు చేసింది. పంజాబ్ హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి షీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జీఎస్ సందవాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి అను శివరామన్లను సభ్యులుగా చేర్చింది. సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన కమిటీ రెండురోజుల కిందట ఘటన జరిగిన జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసానికి వెళ్లింది. అయితే, సుప్రీం కోర్టు కొలీజియం జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్తో పాటు దేశంలో పలు రాష్ట్రాల హైకోర్టు బార్ అసోసియేషన్లు సుప్రీం కోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. దీంతో ఈ నెల 21న సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆయనను బదిలీ చేయాలని కేంద్రానికి సిఫారసు చేసింది. ఈ క్రమంలో శుక్రవారం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఆయన తన పదవిని చేపట్టి ఉత్తరప్రదేశ్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించారు. కాగా, జస్టిస్ వర్మ విషయాన్ని సమీక్షిస్తున్నామని, ఒకటి లేదా రెండు రోజుల్లో ఆయన బదిలీపై నిర్ణయం తీసుకుంటామని ప్రకటించిన ఒక రోజు తర్వాత కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

# ఇక మీ మెసెజ్లు అన్నీ చదివేస్తారు

### కేంద్రం సంచలన నిర్ణయం
### ఆదాయపు పన్ను 2025 బిల్లు పై కేంద్ర ఆర్థిక మంత్రి వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, మార్చి 28: మరికొద్ది రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. అలాంటి వేళ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్తోపాటు టెలిగ్రాఫ్ను యాక్సెస్ చేసుకోవచ్చని తెలిపారు. అయితే వాటిని ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఓ కంట కనిపెడతారని చెప్పారు. ఆదాయపు పన్ను బిల్లు -2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

గురువారం లోక్సభలో ఆమె మాట్లాడుతూ.. ఈ కొత్త బిల్లు వల్ల కొత్త సాంకేతికతతో పన్ను అమలుకు సంబంధించని వివరాలను ఆమె వివరించారు. క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుందన్నారు. డిజిటల్ ఖాతాల నుండి వచ్చే ఆధారాలను అధికారులు కోర్టులో పన్ను ఎగవేతను నిరూపించడంతోపాటు పన్ను ఎగవేత ఖచ్చితమైన మొత్తాన్ని లెక్కించడానికి ఈ ఆధారాలను అందిస్తాయన్నారు.

**ఈ బిల్లును ప్రభుత్వం ఎందుకు తీసుకువచ్చిందంటే..?**

ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఆదాయపు పన్ను బిల్లు -2025ను కేంద్రం తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం లెక్కల్లో చూపని నగదు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించడానికి ఈ బిల్లు అనుమతి ఇస్తుందన్నారు. అక్రమ కార్యకలాపాల కోసం వినియోగిస్తున్న లెక్కల్లో చూపని నగదును గుర్తించేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. మొబైల్ ఫోన్లలో ఎన్క్రిప్ట్ చేసిన సందేశాలు రూ. 250 కోట్ల లెక్కల్లో లేని నగదును బయటపెట్టాయని గణాంకాలతో సహా ఆమె వివరించారు. అలాగే వాట్సాప్ సందేశాలతో క్రిప్టో ఆస్తులకు సంబంధించిన ఆధారాలు గుర్తించినట్లు తెలిపారు. వాట్సాప్ కమ్యూనికేషన్లో రూ. 200 కోట్లు లెక్కల్లో లేని నగదును వెలికి తీయడానికి సహాయ పడిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇక గూగుల్ మ్యాప్స్.. నగదును దాచడానికి తరచు సందర్శించే ప్రదేశాలను గుర్తించడంలో సహాయపడిందని ఆమె వివరించారు. బినామీల ఆస్తి యాజమాన్యాన్ని నిర్ణయించడానికి ఇన్స్టాగ్రామ్ ఖాతాలను సైతం విశ్లేషించామన్నారు.

**ఈ నూతన బిల్లు ద్వారా అధికారులు ఏమి యాక్సెస్ చేయవచ్చునంటే..**

కొత్త బిల్లుతో వాట్సాప్, టెలిగ్రామ్, ఈ మెయిల్ వంటి డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్ఫారమ్లను యాక్సెస్ చేసే హక్కును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు కల్పిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు. ఇవి కాకుండా అదనంగా, ఆర్థిక లావాదేవీలను దాచడానికి ఉపయోగించే వ్యాపార సాఫ్ట్వేర్తోపాటు సర్వర్లను కూడా ప్రభుత్వం యాక్సెస్ చేస్తుందని స్పష్టం చేశారు. వెల్లడించని ఆదాయం తాలుక వ్యవహారాలను ఈ బిల్లు వెలుగులోకి తీసుకు వస్తుందని ఆమె స్పష్టం చేశారు.

ఆదాయపు పన్ను శాఖ సోదాలు, నగదు స్వాధీన సమయంలో.. వర్చువల్ డిజిటల్ స్థలాలను యాక్సెస్ చేయడానికి ఆ శాఖ అధికారులకు అనుమతి ఇస్తుందన్నారు. ఇది ఈ మెయిల్ సర్వర్లు, సోషల్ మీడియా ఖాతాలు, ఆన్లైన్లో పెట్టుబడితోపాటు వాణిజ్య ప్లాట్ఫారమ్లు, ఆస్తి యాజమానుల వివరాలను నిల్వ చేసే వెబ్సైట్లను కవర్ చేస్తుందని సోదాహరణగా ఆమె వివరించారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025, ఫిబ్రవరి 13వ తేదీన లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

# దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు 'డిజిటల్ ఇండియా'

### వాట్ ఇండియా థింక్స్ టుడే శిఖరాగ్ర సదస్సు లో ప్రధాని మోడీ - పదకొండు సంవత్సరాలలో దేశం సాధించిన పురోగతి పై వ్యాఖ్యలు
### "జిడిపిని రెట్టింపు చేయడం అంటే సంఖ్యలను మార్చడం కాదు జూ 25 కోట్ల మంది పేదలను పేదరికం నుంచి బైటకు తీసుకురావటం
### 2 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని హర్షం - దేశం సాధించిన అద్భుతమైన విజయాల ప్రస్తావన

న్యూఢిల్లీ : భారతదేశం నేడు ఏం ఆలోచిస్తుందో, ప్రపంచం రేపు ఆ ఆలోచన చేస్తుందనేది ఈ మధ్య కాలంలో అనేక సందర్భాల్లో జరుగుతున్న వాదన. అందుకే ఈ విషయాన్ని నొక్కి చెప్పేందుకు భారతదేశంలోనే అతి పెద్ద న్యూస్ నెట్వర్క్ టీవీ 9 ఢిల్లీ వేదికగా నిర్వహిస్తోన్న ప్రతిష్ఠాత్మక వాట్ ఇండియా థింక్స్ టుడే శిఖరాగ్ర సదస్సు ది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. భారత్ నేడు ఏం ఆలోచిస్తోందనే అనే విషయం స్వయంగా ప్రధాని వెల్లడించారు. ఇండియాను సూపర్ పవర్గా నిలబెట్టేందుకు ఉన్న అవకాశాలను వివరించారు. టివి9 వి గ్రాండ్ వేదికపైకి వచ్చిన ప్రధాని మోదీకి మై హోమ్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ రామేశ్వర్ రావు స్వాగతం పలికారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందని ఆయన అన్నారు. మోదీ 'డిజిటల్ ఇండియా' దార్శనికత దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునిచ్చిందన్నారు. నేడు ప్రపంచం దృష్టి భారతదేశం వైపు ఉందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అది మన దేశానికి సంబంధించిన గొప్ప విషయం అన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్ళినా, అక్కడి ప్రజలు భారతదేశం గురించి ఆసక్తిగా ఉన్నారు. వారికి భారతదేశం గురించి ఆసక్తి ఉందన్నారు మోదీ. టీవీ9 నెట్వర్క్ మెగా ఈవెంట్ 'వాట్ ఇండియా థింక్స్ టుడే' శుక్రవారం(మార్చి 28) న్యూఢిల్లీలోని భారత మండపంలో ప్రారంభమైంది. రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ సమావేశానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. గత పదకొండు సంవత్సరాల్లో దేశ పురోగతిని వివరించారు. గత కొన్ని సంవత్సరాలలో భారతదేశం సాధించిన అద్భుతమైన విజయాలను ఆయన ప్రస్తావించారు. టీవీ నైన్ చేపట్టిన వాట్ ఇండియా థింక్స్ టుడే కార్యక్రమం చాలా వినూత్నమని ప్రధాని మోదీ కొనియాడారు. రోటిన్కు భిన్నంగా నిర్వహించిన ఇలాంటి కార్యక్రమాన్ని ముందు ముందు మిగిలిన మీడియా సంస్థలు అనుసరించాల్సిందేనని అన్నారు. ఒకప్పుడు మీడియా సంస్థలు నిర్వహించే సదస్సులు స్టార్ హోటల్స్లో జరిగేవని గుర్తు చేశారు. వాట్ ఇండియా థింక్స్ టుడే శిఖరాగ్ర సదస్సులో దాదాపు 32 నిమిషాలు ప్రసంగించిన మోదీ అనేక సమకాలీన అంశాలతో పాటు దేశ, విదేశీ వ్యవహారాలపై మాట్లాడారు. ప్రపంచానికి భారత్ ఏం చేయగలదో టీవీ నైన్ వేదికగా విస్పష్ట సందేశాన్ని ఇచ్చారు. ఒకప్పుడు భారత్ ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో పోల్చిచూపారు. గత పదకొండు సంవత్సరాలలో భారతదేశం సాధించిన పురోగతి గురించి నరేంద్ర మోదీ వివరించారు. 70 సంవత్సరాలలో దేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉందని అన్నారు. గత ఏడు, ఎనిమిది సంవత్సరాలలో ఇది ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది. ఇప్పుడు అంతర్జాతీయ ద్రవ్య నిధి ) నుండి కొత్త



గణాంకాలు వెలుగులోకి వచ్చాయి. దీని ప్రకారం, భారతదేశం ప్రపంచంలోని ఏకైక ముఖ్యమైన ఆర్థిక వ్యవస్థగా మారింది. గత 10 సంవత్సరాలలో మన వృద్ధి రేటు (జిడిపి) రెట్టింపు అయింది. గత దశాబ్దంలో భారతదేశం తన ఆర్థిక వ్యవస్థకు 2 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని ప్రధాని మోదీ అన్నారు. వృద్ధి రేట్లు పెంచడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి నరేంద్ర మోదీ వివరించారు "జిడిపిని రెట్టింపు చేయడం అంటే సంఖ్యలను మార్చడం మాత్రమే కాదు" అని అన్నారు. ఇందుకు సంబంధించి ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. 250 మిలియన్ల మంది పేదరికం నుండి బయటపడ్డారు. ఈ 250 మిలియన్ల మంది కొత్త మధ్యతరగతిలో భాగమయ్యారు. ఈ కొత్త మధ్యతరగతి కుటుంబాలు కొత్త జీవితాన్ని ప్రారంభిస్తోంది. కొత్త కలలను మోసుకెళ్తున్నారు. ఇది మన ఆర్థిక వ్యవస్థకు ఒక ముఖ్యమైన సహకారాన్ని అందిస్తోందని ప్రధాని మోదీ అన్నారు.

ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో యువత మన దేశంలోనే ఉంది. ఈ యువత నైపుణ్యం సాధిస్తున్నారు. ఆవిష్కరణలను వేగవంతం చేస్తున్నారు. ఇందులో భారత్ విదేశాంగ విధాన మంత్రంగా మారిందన్నారు. ఒకప్పుడు, భారతదేశ విధానం అందరి నుండి సమాన దూరం పాటించారు. అందరితో కలిసి జీవించడమే నేటి భారతదేశం విధానం. అందరినీ మనతో తీసుకెళ్దాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు నేడు భారతదేశం అభిప్రాయానికి, భారత ఆవిష్కరణలకు, భారతదేశ ప్రయత్నాలకు ప్రాముఖ్యత ఇస్తున్నాయన్నారు ప్రధాని మోదీ. అలా ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదు. "నేడు ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తోంది" అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'వాట్ ఇండియా థింక్స్ టుడే' కార్యక్రమంలో అన్నారు. ఢిల్లీ భారతమండపం వేదికగా రెండు రోజులు జరిగే వాట్ ఇండియా థింక్స్ టుడే సమిట్లో అనేక మంది కేంద్ర మంత్రులు, ఐదు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతున్నారు. విపక్షం నుంచి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, బిహార్ విపక్ష నేత తేజస్వీ యాదవ్ హాజరుకానున్నారు. ఆలోచనల మహాకుంభమేళాగా అభివర్ణించే ఈ సదస్సును టీవీ నైన్ నెట్వర్క్ నిర్వహించడం ఇది వరుసగా మూడోసారి. గతేడాది నిర్వహించిన సదస్సులోనూ ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీవీనైన్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందించారు. సినిమా, క్రీడలు, పరిశ్రమ నుంచి కూడా అనేక మంది ప్రముఖులు ఈ సదస్సులో పాల్గొన్నారు. హీరో విజయ్ దేవరకొండ, బాలీవుడ్ తార యామి గౌతమ్, పారిశ్రామికవేత్త వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ సహ అనేక మంది లబ్దప్రతిష్ఠులు ఇందులో పాలుపంచుకుంటున్నారు. ఐదు దేశాలతో పాటు భారత్లోని వివిధ రాష్ట్రాల్లోని 16 ప్రదేశాల నుంచి విద్యార్థులు, వివిధ రంగాల ప్రముఖులు వర్చువల్గా వాట్ ఇండియా థింక్స్ టుడే సమ్మిట్లో పాలుపంచుకున్నారు.





# సిఎస్‌తో భేటీ అయిన నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌పై నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం శుక్రవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో భేటీ అయింది. ఈ సమావేశంలో ముఖ్యంగా ఖర్చు–సమర్థవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పనకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో నిరకరసున్నా లక్ష్యాలను సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి వివరించారు. ముఖ్యంగా 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్ల()కు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని దానిలో భాగంగా సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తి మరియు గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించి పలు ప్రాజెక్టులు నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్టు సిఎస్ వివరించారు. ఎన్టిపిసి మరియు ఎన్ఆర్ఇడిసిఎపి జెవి లచే ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి వారి చేతుల మీదగా శంఖుస్థాపన చేసుకోవడం జరిగిందని సిఎస్ విజయా నంద్ నీతి ఆయోగ్ బృందానికి వివరించారు. గ్రీన్కో గ్రూప్ చే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ఎలక్ట్రోలైజర్ తయారీ, ఎపి జెన్కో సొంతంగా మరియు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థతో ద్వారా 6,000 సామర్థ్యానికి మించి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు మరి యు ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధిలో ఉన్నాయని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి తెలిపారు. ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ అందిస్తున్న సేవలు మరియు ఆరాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సీఎస్ కు వివరించింది.

# ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్రంగా ఏపీ

**● ఏపీ తీసుకొచ్చిన ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శిగా ఉంది ● ఐఐటీ మద్రాస్ భాగస్వామ్యంతో ఏపీలో క్వాంటమ్ వ్యాలీ ● సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఇండియన్స్ ముందుంటారు ● అమెరికా దేశంలోని ధనిక ప్రాంతాల్లో తెలుగు, తమిళులే అధికం ● ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



చెన్నై, మార్చి 28 : ఏపీ రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారంతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని, 1995లో హైదరాబాద్ హైటెక్ సిటీని స్థాపించిన విధంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మార్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భారతదేశంలో 65 శాతం మంది ఏఐ వినియోగిస్తున్నారని, ఇది ప్రపంచ సగటు 30 శాతం కన్నా అధికమన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త సాంకేతికతలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్–() 2025కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు.

**ప్రపంచం చూపు ఇక భారత్ వైపే**



1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని పూర్తిగా మార్చేశాయి. చైనా ఆర్థిక సంస్కరణలతో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. బ్రిటిష్ పాలకులు మనం దేశం నుంచి వెళ్తూవెళ్తూ ఇంగ్లీష్ భాషను మనకు వదిలేసి పోయారు. ఏపీలోని కోహినూర్ వజ్రాన్ని కూడా తీసుకెళ్లారు. టెలికాం రంగంలో అనేక మార్పులు వచ్చాయి. ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ ఆధిపత్యం ఉండేది. సంస్కరణలు రావడంతో ప్రైవేట్ సంస్థలు కూడా టెలికాం రంగంలోకి వచ్చాయి. ఇదొక గేమ్ ఛేంజర్ అయింది. ప్రస్తుతం ప్రపంచం చూపు భారతదేశం వైపు మళ్లింది. రాబోయే రోజులంతా భారతదేశానివే. ఐఐటీ మద్రాస్ చాలా విషయాల్లో మొదటి స్థానంలో ఉంది. వివిధ రకాల ఆన్లైన్ కోర్సులు కూడా అందిస్తోంది. ఐఐటీ మద్రాస్ కొత్త ఆవిష్కరణలు,స్టార్టప్ అగ్నికుల్ కోస్మోస్, మైండ్‌గ్రో టెక్నాలజీస్ వంటి స్టార్టప్‌ల్లో నూతన పరిశోధనలు భారతదేశాన్ని అంతరిక్షం, సెమీ కండక్టర్ రంగాల్లో ముందుండేలా చేస్తున్నాయి. ఇక్కడి స్టార్టప్‌లు దాదాపు 80 శాతం సక్సెస్ అయ్యాయి. ఈ ఐఐటీలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు 40 శాతం దాకా ఉన్నారు. అని సీఎం అన్నారు.

**అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**

1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాక తర్వాత బిల్ గేట్స్‌ను కలవాలని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సత్సంబంధాలు లేవని, కలవడం కుదరదని అన్నారు. అయినప్పటికీ ఆయనతో సమావేశం కావాలని ఒప్పించి దాదాపు 45 నిమిషాలు మాట్లాడాను. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ స్థాపించాలని బిల్ గేట్స్‌ను కోరాను. ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌కు తెలుగువాడైన సత్య నాదెళ్ల సీఈఓగా ఉన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు ఐదవ స్థానానికి ఎగబాకింది. మనమంతా మరింత కృషి చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుంది.

**అక్కడ తెలుగు, తమిళులే ఎక్కువ**

భారతదేశానికి జనాభా గొప్పవరం లాంటింది. మన దేశానికి ఇంకో 40 ఏళ్ల దాకా జనాభా సమస్య ఉండదు. దక్షణ భారతదేశంలో కూడా జనాభాను పెంచాల్సి ఉంది. అమెరికా దేశంలో అత్యధిక తలసరి ఆదాయం మన దేశీయులదే. అక్కడి ధనిక ప్రాంతాల్లోకి వెళ్లి చూస్తే తెలుగు, తమిళం వారే ఎక్కువ మంది ఉంటారు. భారతీయులు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుంటారు. సిలికాన్ వ్యాలీ, నాసా, వాల్ స్ట్రీట్‌లలో భారతీయుల ఆధిపత్యాన్ని సాధిస్తున్నారు.

**ఎనర్జీ రంగంలో ఏపీ ముందు**

ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుంది. భవిష్యత్తులో ఏపీ రూ.2 రూపాయలకే యూనిట్ విద్యుత్తు ఉత్పత్తి చేస్తుంది. భారతదేశం మొత్తం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం ఉంటే, ఇందులో 160 గిగావాట్లు ఒక్క ఏపీలోనే ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నాం. ఎనర్జీలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి 7.5 లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ యూనిట్ స్థాపిస్తోంది. రిలయన్స్ బయోఎనర్జీ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. రాబోయే రెండేళ్లలో 20 లక్షల ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేస్తున్నాం.

**ఏపీ ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శి**

అభివృద్ధి సాధించాలంటే సుస్థిర పాలన అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఐటీ విధానం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. ఏఐ వినియోగాన్ని మరింత ప్రోత్సహిస్తాం. భారతదేశం డేటా సేకరణలో ముందుంది. నేను చేతి వేలుకు పెట్టుకున్న రింగ్ నా ఆరోగ్యం ఎలా ఉందో కూడా ట్రాక్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రూఫ్–ఆఫ్–కాన్సెప్ట్ అవకాశాలను కల్పిస్తాం. భారతదేశ ఆధునిక టెక్నాలజీ, సరైన నాయకత్వంతో అభివృద్ధి చెందుతుంది. అని సీఎం అన్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కామకోటి మాట్లాడుతూ... సైబరాబాద్ అభివృద్ధికి మార్గదర్శకుడు చంద్రబాబు నాయుడు అని ప్రశంసల వర్షం కురిపించారు.

# లేపాక్షి ఉద్యోగులకు గుడ్ న్యూస్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లేపాక్షి ఉద్యోగులకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత గుడ్ న్యూస్ తెలిపారు. గత ప్రభుత్వం నిలిపేసిన ఇన్సెంటీవ్ లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేశారు. లేపాక్షి షోరూమ్ ల ద్వారా హ్యాండీ క్రాఫ్టు ఉత్పత్తుల విక్రయాలు పెంచేలా ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లు ఇస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. అయితే, కరోనా పేరుతో గత జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఇన్సెంటీవ్ లను అయిదేళ్ల నుంచి నిలిపేసింది. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడంతో, లేపాక్షి ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో 97 లేపాక్షి షోరూమ్ లున్నాయి. ఆయా షోరూమ్ ల ద్వారా 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నెల వరకూ హ్యాండీ క్రాఫ్టు అమ్మకాల ద్వారా రూ.5.50 కోట్ల మేర లాభాలు ఆర్జించినట్లు మంత్రి సవిత శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.

**రూ.32.42 లక్షల మేర ఇన్సింటీవ్ లు**

లేపాక్షి ద్వారా హ్యాండీ క్రాఫ్టు అమ్మకాలు మరింత పెరిగేలా, ఉద్యోగులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసేలా ఇన్సింటీవ్ లు అందజేయాలని నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉద్యోగులకు రూ.32.42 లక్షల మేర ఇన్సింటీవ్ లు అందజేస్తున్నామన్నారు. శాశ్వత ఉద్యోగులకు మూల వేతనంలో 2/3 మేర ఇన్సెంటీవ్ మంజూరు చేశామన్నారు. లేపాక్షి షో రూమ్ ల్లో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.15 వేలు చొప్పున, రోజువారీ వేతనం తీసుకునే ఉద్యోగులకు రూ.4 వేల చొప్పున ఇన్సెంటీవ్ లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. లేపాక్షి ఉద్యోగులు ఉత్సాహంతో పనిచేసి, హ్యాండీ క్రాఫ్టు అమ్మకాలు మరింత పెంచడానికి ఇన్సెంటీవ్ లు దోహదపడతాయని మంత్రి సవిత వెల్లడించారు.

**ఆకర్షణీయంగా లేపాక్షి షోరూమ్ ల అభివృద్ధి**

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న లేపాక్షి షో రూమ్ లను మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలను ఉట్టిపట్టేలా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న లేపాక్షి షోరూమ్ లకు మరమ్మతులు చేపట్టి, ఆకర్షణీయమైన ఆకృతుల్లో నిర్మాణాలు చేపట్టానున్నారు. షో రూమ్ ల బయట, లోపల కూడా మరమ్మతులు చేపట్టనున్నారు. వినియోగదారులను ఆకట్టుకునేలా షోరూమ్ లను రూపొందించడం ద్వారా వివిధ కళా రూపాల అమ్మకాలు పెరిగే అవకాశం ఉందని మంత్రి సవిత వెల్లడించారు.

# 23 కోట్ల 75 లక్షలతో భీమవరంలో ప్రభుత్వ ఆసుపత్రి

**● క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ ఏర్పాటు ● ఏప్రిల్ నెలలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తాం ● రాష్ట్రంలో అత్యధికంగా సిఎస్ఆర్ నిధులను తీసుకువచ్చి నరసాపురం పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు ● కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ**



భీమవరం, సూర్య బ్యూరో : పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరం ఏరియా ఆసుపత్రికి పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకంలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ ఏర్పాటుకు 23 కోట్ల 75 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడంతో ఏప్రిల్ నెలలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. శుక్రవారం భీమవరంలోని బీజేపీ నరసాపురం పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భీమవరం ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ ఏర్పాటు చేయటం వల్ల జిల్లా వాసులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఇప్పటివరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలలో క్రిటికల్ కేర్ ఐసీయూ బెడ్స్ లేకపోవడం వల్ల ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి అత్యవసర చికిత్స కోసం పేషెంట్లను తీసుకొని వెళ్లవలసిన పరిస్థితి ఉందని ఉందన్నారు. భీమవరంలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ విభాగం ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ఢిల్లీలో కలిసి తాను గత డిసెంబర్ పదో తేదీన విజ్ఞప్తి చేయడం జరిగిందని, అడిగిన వెంటనే స్పందించి భీమవరంలో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుకు సహకారం అందించిన మంత్రి సత్య కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఏప్రిల్ నెలలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించి త్వరగా నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా తాడేపల్లిగూడెం, భీమవరం టౌన్, నర్సాపురం రైల్వే స్టేషన్ లలో అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ కు 32 కోట్ల 37 లక్షలు రూపాయలతో అమృత్ భారత్ పథకంలో పనులు జరుగుతుండగా ఇప్పటికే 55శాతం పనులు జరిగాయి అన్నారు. ఎన్ హెచ్ 165 బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేందుకు నేషనల్ హైవే అధికారులతో ఢిల్లీలో సమావేశం నిర్వహించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాల ప్రకారం పీఎం గతిశక్తి అధికారులకు నివేదికను సమర్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా సిఎస్ఆర్ నిధులను నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తీసుకురావడం జరిగిందని, మరిన్ని నిధులను సాధించి అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీనివాస వర్మ తెలిపారు. చెన్నై నుండి విజయవాడ వరకు నడుస్తున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు నర్సాపురం వరకు నడపాలని కేంద్ర రైల్వే మంత్రి తోపాటు ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందని అయితే కొన్ని సాంకేతిక సమస్యలు వల్ల అది ఆలస్యమవుతోందని, త్వరలోనే నర్సాపురం నుండి చెన్నైకు వందే భారత్ రైలుకు ప్రయత్నిస్తున్నామన్నారు. నాగర్ సోల్ ఎక్స్ప్రెస్ వీరవాసరంలో హాల్ట్ కోసం, తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్లో హైదరాబాద్ నుండి విశాఖపట్నం వెళ్లే వన్దే భారత్ రైలు హాల్ట్ కోసం కూడా ప్రయత్నిస్తున్నానని కేంద్రమంత్రి వర్మ తెలిపారు.

# కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నం, మార్చి, 28; వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు బలైన అనస్థీషియా డాక్టర్ సుధాకర్ ఇంటికి హోంమంత్రి అనిత స్వయంగా వెళ్లారు. తనను కలవాలనుకుంటున్నట్లు డాక్టర్ సుధాకర్ తల్లి కావేరిబాయి ఫోన్ చేసి హోంమంత్రిని సమయం కోరారు. నన్ను కలవడానికి మీరెందుకమ్మా నేనే వస్తానని చెప్పి హోంమంత్రి అనిత శుక్రవారం స్వయంగా వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. తన బిడ్డను కోల్పోయిన నాటి పరిస్థితులను, నేటికీ సీబీఐ దర్యాప్తు పూర్తికాకపోవడం తలచుకుని కావేరిబాయి ఈ సందర్భంగా భావోద్వేగానికి లోనయ్యారు. ధైర్యంగా ఉండాలని ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుందని హోంమంత్రి అనిత ఆమెకు ధైర్యాన్నిచ్చారు. కూటమి ప్రభుత్వం తరపున అన్ని విధాల అండగా ఉంటామని ఆ కుటుంబ సభ్యులని ఆమె ఓదార్చారు. డాక్టర్ సుధాకర్ బాబు తల్లి కావేరిబాయి తన దృష్టికి తీసుకువచ్చిన అన్ని విషయాలను ముఖ్యమంత్రిగారికి వివరించి తగు చర్యలు చేపడతామని హోంమంత్రి అనిత భరోసానిచ్చారు. కరోనా సమయంలో మాస్కుల వంటి కనీస వైద్య సౌకర్యాలు కూడా లేవని, రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ఎవరూ తమకు సహకరించడం లేదని తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో సుధాకర్‌ను వైసీపీ ప్రభుత్వం విధుల నుంచి సస్పెండ్ చేసింది. దీనిపై హైకోర్టులో కేసు నడిచింది. కోర్టు కూడా సీబీఐతో విచారణ జరిపించి ఆయనకు సంబంధించిన ఫిర్యాదులపై నివేదిక సమీకరించింది. టీడీపీ మహిళా అధ్యక్షురాలిగా అనిత రాసిన లేఖను సుమోటోగా తీసుకుని వైసీపీ ప్రభుత్వానికి ఆ నాడు హైకోర్టు నోటీసులు ఇచ్చింది.

# సూర్యలంక బీచ్‌లో పర్యాటకానికి పెద్దపీట



**● బ్లూఫ్లాగ్ బీచ్‌గా సూర్యలంక బీచ్‌ను రూపాంతరం చెందిస్తాం ● బాపట్ల జిల్లా అవిడి గ్రామంలో వి రిసార్ట్స్‌లో వాటర్ పార్క్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి ● పర్యాటకుల భద్రతకు, అంతర్జాతీయ ప్రమాణాలకు పెద్దపీట వేస్తున్న వి రిసార్ట్స్ యాజమాన్యానికి అభినందన ● చీరాల, బాపట్ల మధ్యలో టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని వెల్లడి**

బాపట్ల: కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీం 2.0 ద్వారా మంజూరైన రూ.97.52 కోట్ల నిధులతో సూర్యలంక బీచ్ లో అధునాతన సదుపాయాలు కల్పించి, మరింత సుందరంగా తీర్చిదిద్ది బ్లూఫ్లాగ్ బీచ్ గా రూపాంతరం చెందించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శుక్రవారం బాపట్ల జిల్లా పర్యటనకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ అవిడి గ్రామంలో వి వాటర్స్ వాటర్ పార్క్ ను ప్రారంభించారు. అంతకుముందు మంత్రి కందుల దుర్గేష్ కు స్థానిక శాసనసభ్యులు వేగేశ్న నరేంద్రవర్మ, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇప్పటికే పీపీపీ విధానంలో పెట్టుబడులకు పలువురు ఇన్వెస్టర్లకు ఆహ్వానం పలికామన్నారు. అందులో భాగంగా నేడు వి రిసార్ట్స్ పేరుతో బాపట్లలో అధునాతనమైన రిసార్ట్స్ నిర్మించి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వాటర్ స్పోర్ట్స్ ప్రవేశపెట్టి, భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేసి పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నందుకు అధినేత సందీప్ ను మంత్రి దుర్గేష్ అభినందించారు. చాలా మంది రిసార్ట్స్ ఏర్పాటుకే పరిమితం అవుతారు కానీ ఇలాంటి యాక్టివిటీస్ ప్రవేశపెట్టడం అరుదు అన్నారు. ఒక రోజు కుటుంబం అంతా సంతోషంగా గడిపేలా వసతులు కల్పించడం బాగుందన్నారు. పీపీపీ విధానంలో వి రిసార్ట్స్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అద్భుతమైన ప్రకృతి రమణీయత కలిగిన బాపట్ల ప్రాంతంలో వి రిసార్ట్స్ ఏర్పాటు చేయడంతో మరింత శోభ చేకూరిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చే పర్యాటకులు ఈ రిసార్ట్స్ ను వినియోగించుకోవాలని సూచించారు. బాపట్ల, చీరాల సమీపంలో ఏర్పాటు చేసిన వి– రిసార్ట్స్ పర్యాటకులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచుతుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. వాటర్ స్పోర్ట్స్ కార్యక్రమం ప్రారంభోత్సవంలో తనను భాగస్వామ్యం చేసినందుకు మంత్రి దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే చీరాల–బాపట్ల మధ్య ఉన్న ప్రాంతాన్ని టూరిజం సర్క్యూట్ గా చేసేందుకు సన్నాహాలు చేస్తామన్నారు. గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగం అడుగంటి పోయిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో పర్యాటక రంగం అద్భుతమైన ప్రగతి సాధిస్తుందన్నారు. అందుకు నిదర్శనంగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సూర్యలంక బీచ్ కు రూ.97 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఈ నిధులతో సూర్యలంక బీచ్ లో పర్యావరణ విద్య, పరిశుభ్రత, టాయిలెట్స్, బట్టలు మార్చుకునే గదులు, వ్యర్థాల నిర్వహణకు విధానం తదితర అంశాలకు ప్రాధాన్యతనిస్తామన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూనే పర్యాటకానికి పెద్దపీట వేస్తామన్నారు. తద్వారా చీరాల, బాపట్ల నియోజకవర్గంలో భారీ ఎత్తున ఉపాధి కల్పించనున్నామన్నారు. బాపట్ల, చీరాల ప్రాంతాలు పర్యాటక రంగానికి ఉపయోగపడే ప్రాంతాలని ఇటీవల జరిగిన అసెంబ్లీలో శాసనసభ్యులు నరేంద్ర వర్మ, కొండయ్యలు అడిగారని మంత్రి దుర్గేష్ అన్నారు. వాళ్లు అడిగిన 15 రోజుల్లోనే సూర్యలంక బీచ్ అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు రావడం జరిగిందన్నారు. ఇందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయశాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఇతోధికంగా కృషి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా తాను పలుమార్లు ఢిల్లీ వెళ్లిన సందర్భంలో బీచ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయమని కోరడం ..ఇలా సమిష్టి కృషితో బాపట్ల సూర్యలంక బీచ్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లకు పెద్దపీట వేస్తున్నామన్నారు. పర్యాటకులు ఏదైనా ఒక ప్రాంత పర్యటనకు వస్తే రెండు మూడు రోజులు గడిపేలా మౌలిక వసతులు కల్పించి, చుట్టూ ఉన్న ప్రాంతాలను సందర్శించేలా సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో టెంపుల్ టూరిజంతో పాటు బీచ్, అగ్రి, మెడికల్, అడ్వెంచర్, స్పోర్ట్స్, వెల్ నెస్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను ప్రవేశపెడుతున్నామన్నారు. తద్వారా రాష్ట్రానికి ఆదాయంతో పాటు పర్యాటకులకు ఆహ్లాదం కలుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఇజం ఉండదు టూరిజం మాత్రమే ఉంటున్న సీఎం ఆలోచనకు కార్యరూపం దాల్చుతామన్నారు. టూరిజం ద్వారా భారీగా ఉద్యోగాల కల్పన చేపడుతామన్నారు. 2014–19లో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పర్యాటక రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించామన్నారు. 2019–24 మధ్యలో పర్యాటక రంగం కుంటుపడిందన్నారు. నాటి పర్యాటక మంత్రి చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యమిచ్చారు తప్ప పర్యాటక రంగ ప్రగతిని పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం అనుక్షణం పర్యాటక రంగం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సూచించనట్లు రాబోయే 4 ఏళ్ల కాలంలో రాష్ట్రంలో 50వేల గదులు ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశ్న నరేంద్రవర్మ, చీరాల ఎమ్మెల్యే కొండయ్య, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు స్వాములు, బాపట్ల సమన్వయ కర్త శ్రీమన్నారాయణ, వి రిసార్ట్స్ అధినేత సందీప్, భాస్కర్, కుటుంబీకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ సమావేశానికి మంత్రి గొట్టిపాటి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లఖ్‌నవూ వేదికగా శనివారం జరగనున్న విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హాజరుకానున్నారు. కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశం లో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యుత్ శాఖ మంత్రులు హాజరుకానున్నారు. ఆయా రాష్ట్రాల్లో డిస్కంల ఆర్థిక ప్రిస్థితుల ఈ సమావేశంలో మంత్రులు చర్చించనున్నారు. బకాయిల కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన డిస్కంలను ఏ విధంగా లాభాల బాట పట్టించి ముందుకెళ్లాల్నే అంశాలపై మంత్రులు, సంబంధిత అధికారులు సమాలోచనలు చేయనున్నారు. అంతేగాకుండా నష్టాల నుంచి రాష్ట్రాల డిస్కంలు కోలుకునేందుకు విద్యుత్ శాఖ మంత్రులు కేంద్రానికి పలు వినతులు చేయడంతో పాటు, కేంద్రం నుంచి వచ్చే పథకాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సహాయ, సహకారాలు కోరే అవకాశం ఉంది.

# ఖజానా నింపే బాధ్యతలతో కలెక్టర్లు

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :** ఖజానాను నింపే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. దీనితో జిల్లా అధికారులు పన్నులకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా మున్సిపాల్టీలు, సేల్స్ టాక్స్ అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. కలెక్టర్ల సదస్సులో ముఖ్య మంత్రి చంద్రబాబు ఆధేశాలకు అనుగుణంగా అధికారులు ఈ చర్యలు తీసుకుంటున్నారు. మొండి బకాయిల వసూళ్లలో అవసరమైతే కలెక్టర్లు సంబంధిత శాఖలకు సహకరించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని సిఎం సూచించినట్లు తెలిపింది. అదే విధంగా వృత్తి పన్నును పెంచాలన్న ప్రతి పాదనల నేపథ్యంలో జిల్లాలలో కూడా దీనిపై దృష్టి సారించాలని చెప్పినట్లు సమాచారం.

**ఆస్తి పన్ను వసూలుకు ప్రత్యేక కౌంటర్లు :** ఆస్తి పన్ను వసూళ్లను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. నగరపాలక సంస్థలు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశాయి. మొండి బకాయిలు చెల్లించని ఆస్తిపరులకు నోటీసులు జారీ చేశారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు, వ్యక్తుల నుంచి జిఎస్టి బకాయిల వసూలుకు వ్యాపారులతో సేల్స్ టాక్సు అదికారులు సమావేశాలు నిర్వహిస్తున్నారు.

**ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరి :** జిల్లాలో పలు హోటళు రెస్టారెంట్లు రిజిస్ట్రేషన్ కూడా చేసుకోకుండా నడుస్తున్నాయి. వాటిని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చూడాలని అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. . గనులకు సంబంధించి భారీ ఎత్తునున్న బకాల వసూలుకు ఆ శాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నది. గనులకు అనుమతులు, నిబంధనలను అతిక్రమించి తవ్వకాలు జరుపుతుం డడం, ఇసుక తవ్వకాల్లో డీసిల్టేషన్ విధానం వంటి వాటిని కూడా సక్రమంగా అమలు చేసి ఆదాయానికి గండి పడకుండా చూడాలని భావిస్తున్నారు.

# 30న పి-4 విధానం ప్రారంభానికి అమరావతిలో శరవేగంగా ఏర్పాట్లు

అమరావతి,28 మార్చి:ఈనెల 30వ తేది ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయం వెనుక పి-4 విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంచనంగా ప్రారంభించ నున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. పి-4 (ప్రభుత్వ, ప్రవేట్, ప్రజల, భాగస్వామ్యం)తో సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. ముఖ్యంగా సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుండి పైకి తీసుకురావాలనే ఆశయంతో పి-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇప్పటికే ఈ పీ4 విధానంపై ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలు,సలహాలు స్వీకరించడం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పి-4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉగాది పర్వదినం నాడు అమరావతి వేదికగా నిలవనుంది. 30వ తేదీ సాయంత్రం 5గం.ల నుండి రాత్ర 7గం.ల వరకూ ఈకార్యక్రమం జరగనుంది. ఈకార్యక్రమానికి వచ్చే వారంద రినీ ఆదివారం మధ్యాహ్నం 3గం.ల లోవు వేదిక వద్దకు తీసుకు వచ్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుండి స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులు, రైతులు, ఉపాధి కూలీలను ఆహ్వానించి ప్రత్యేక బస్సులు ద్వారా తీసుకురానున్నారు. సుమారు 13వేల మందిని ఈకార్యక్రమానికి తరలించనుండగా సమీప జిల్లాలైన ఏలూరు,కృష్ణా,ఎన్టిఆర్,గుంటూరు జిల్లాల నుండి సుమారు 7వేల మందిని, పల్నాడు,తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల నుండి కనీసం 500 మంది వంతున మిగతా జిల్లాల నుండి 300 మంది వంతున,దూర ప్రాంత జిల్లాలైన మన్యం,అల్లూరి సీతారామరాజు, చిత్తూరు,అన్నమయ్య,కర్నూల్,అనంతపురం,శ్రీ సత్యసాయ జిల్లాల తీసుకురాన్నున్నారు. ఇందుకు అవసరమైన ఆర్టీసీ బస్సులను ఆయా జిల్లాల నుండి అందుబాటులో ఉంచారు.



# త్వరలో రానున్న 'సహాకార్ ట్యాక్సీ'


## ఎలాంటి కమీషన్ చెల్లించాల్సిన అవసరం లేకుండా జీవనోపాధి
## ప్రయివేటు ట్యాక్సీ లకు అడ్డుకట్టకు అవకాశం



**రవాణా వ్యవస్థలో ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సంస్థలు పెను మార్పులు తీసుకొచ్చాయి. ఆన్ లైన్ లో బుక్ చేస్తే చాలు నిమిషాల్లో వెహికల్ ఇంటి ముందుకు వచ్చేస్తోంది. ఇదే సమయంలో టూవీలర్, త్రీవీలర్, ఫోర్ వీలర్ వాహనదారులు ఉపాధి పొందుతున్నారు. అయితే ఆయా సంస్థలు కమిషన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల తాము నష్టపోతున్నామని ఓలా, ఉబర్ వంటి సర్వీసులతో వాహనాలు నడిపే డ్రైవర్లు ఆందోళన చేసిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ట్యాక్సీ డ్రైవర్లకు గుడ్ న్యూస్ అందించింది. నివేదికల ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం త్వరలో 'సహాకార్ ట్యాక్సీ' పేరుతో కొత్త ట్యాక్సీ సర్వీసును ప్రారంభించబోతున్నట్లు తెలుస్తోంది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశం వ్యాప్తంగా 'సహకర్ ట్యాక్సీ' పేరుతో ట్యాక్సీ సర్వీసులు ప్రారంభించాలని యోచిస్తోంది. ఉబెర్, ఓలా, బ్లూస్మార్ట్, రాపిడో వంటి పాపులర్ రైడింగ్ సంస్థలకు ప్రత్యామ్నాయంగా ఈ సేవలను ప్రజలకు అందుబాటులో తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఈ మేర కు కేంద్ర హెం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రణాళికలను ప్రకటించారు. ఈ కార్యక్రమం.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన 'సహకర్ సే సమృద్ధి' (సహకారం ద్వారా శ్రేయస్సు) విధానానికి అనుగుణంగా ఉండబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. ప్రభుత్వ ప్రతిపాదిత సర్వీసు వల్ల ప్రైవేట్ క్యాబ్ అగ్రిగేటర్లకు గట్టి పోటీ ఏర్పడే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించిన వివరాల ప్రకారం.. అధిక జనాభా ఉన్న దేశంలో విస్తారమైన మార్కెట్ కోసం అన్ని సంస్థలు పోటీ పడుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం ప్రారంభించాలను కుంటున్న సహకర్ ట్యాక్సీలో భాగంగా టూ వీలర్ టాక్సీ, రిక్షాలు, ఫోర్ వీలర్ టాక్సీ సేవలు అందించబోతున్నట్లు పేర్కొన్నారు. అంతేకాక, ప్రస్తుతం ఇలాంటి సర్వీసుల వల్ల సమకూరే లాభాలను ప్రైవేట్ కంపెనీ యాజమాన్యాల మాదిరిగా కాకుండా, నేరుగా డ్రైవర్లకు చేరవేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




### కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు

పశ్చిమ బెంగాల్లో ఇప్పటికే ఇలాంటి నమూనా అమలులో ఉంది. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం 'యాత్రి సతి' అనే ప్రభుత్వ ట్యాక్సీ సర్వీస్ను గతంలోనే ప్రారంభించింది. మొదట్లో కోల్కతాలో ప్రవేశపెట్టిన ఈ సర్వీసు ఆ తరువాత సిలిగురి, అసన్సోల్, దుర్గాపూర్ సహా ఇతర నగరాలకు విస్తరించింది. యాత్రి సతి త్వరగా వినియోగదారులను తమ గమ్యాలకు చేరవేస్తుంది. లోకల్ లాంగ్వేజ్ సపోర్ట్ (బెంగాలీ లేదా ఇంగ్లీష్)తో సరసమైన ఛార్జీలు, 24/7 కస్టమర్ సపోర్ట్ను అందిస్తుంది. కర్ణాటకలో 'నమ్మ యాత్రి' అనే ప్రైవేట్ యాజమా న్యంలోని టాక్సీ సేవల యాప్ కూడా కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత నమూనాను అనుసరిస్తుంది. లాభాలన్నీ నేరుగా డ్రైవర్లకు వెళ్లేలా చేస్తుంది.

### ఎలాంటి కమీషన్ లేకుండా

ట్యాక్సీ డ్రైవర్ ఎక్కడా ఎలాంటి కమీషన్ చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ట్యాక్సీ డ్రైవర్లకు లాభాల పంట పండనున్నది. త్వరలోనే దేశవ్యాప్తంగా సహకార్ ట్యాక్సీలు ప్రారంభమవుతాయని ప్రభుత్వం చెబుతోంది. ఈ సేవలో చేరడానికి టూవీలర్స్, క్యాబులు సహకార్ ట్యాక్సీలో నమోదు చేయబడతాయని చెబుతున్నారు. సహకార్ ట్యాక్సీ ప్రధాన లక్ష్యం ప్రజలకు చౌక రవాణా సేవలను అందించడం. ఇది డ్రైవర్లకు డబ్బు సంపాదించడానికి ప్రయోజనకరంగా ఉండనున్నది. రోజుకు రూ.25 చెల్లిస్తే చాలు. అన్లిమిటెడ్ రైడ్స్ చేసుకోవచ్చు. తీరా రూ.25 చెల్లించాక ఆరోజు ఒక్క రైడ్ కూడా రాకపోతే.. ఆ రూ.25 తిరిగిచ్చేస్తారు. అలా కాకుండా.. ఒక్కో రైడ్కూ రూ.3.5 చొప్పున రోజుకు 10 రైడ్స్కు రూ.35 చెల్లించవచ్చు. ఆరోజు 10 రైడ్స్ పూర్తయ్యాక వచ్చే మిగతా రైడ్స్కు ఏమీ చెల్లించక్కర్లేదు. అదే క్యాబ్ డ్రైవర్లయితే రోజు కు రూ.45, రైడ్కు రూ.9 చొప్పున 10 రైడ్స్కు రూ.90 దాకా చెల్లించాలి. అలాగే.. పశ్చిమబెంగాల్లో మమ త సర్కార్ కూడా 'యాత్రీ సాథీ' పేరుతో ఒక యాప్ను అభివృద్ధి చేసింది. దాంట్లో నమోదు చేసుకునే డ్రైవర్లు ఎలాంటి కమీషన్లూ చెల్లించక్కర్లేదు. సాఫ్ట్వేర్ సేవలు అందించినందుకుగానీ.. రోజులో మొదటి పది రైడ్లకు ప్రతి రైడ్కూ రూ.10 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అంటే 10 రైడ్స్కు రూ.100. ఆ తర్వాత ఎన్ని బుకింగ్లు వచ్చినా ఒక్క రూపాయి కూడా చెల్లించక్కర్లేదు. రోజులో ఒక్క రైడ్ కూడా రాకపోతే ఏమీ చెల్లించక్కర్లేదు. సహకార్ ట్యాక్సీ కూడా వీటి తరహాలోనే పనిచేయనుంది.

**విద్య వెంకట్ , తెలంగాణ బ్యూరో 9391618181**




### ఓలా, ర్యాపిడో, ఉబెర్ పై విమర్శలు




ఓలా, ఉబెర్ వంటి సంస్థలు అమలు చేస్తున్న అనుచిత ధరల విధానాలపై విమర్శలు వస్తున్నాయి. ఈ తరుణంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేయడం గమనార్హం. యూజర్ డివైజ్ల ఆధారంగా ఛార్జీలలో వ్యత్యాసాలు నమోదవుతున్నట్లు ప్రైవేట్ కంపెనీ సర్వీసులు పొందుతున్నవారు ఇటీవల పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశారు. దాంతో ప్రభుత్వ ఆధీనంలోని సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) సదరు కంపెనీలకు నోటీసులు జారీ చేయడంతో న్యాయమైన వాణిజ్య విధానాలపై

### ప్రయాణికులకూ మేలు..



ప్రభుత్వమే నిర్వహించే సహకార్ ట్యాక్సీ అందుబాటులోకి వస్తే.. ప్రయాణికులకు కూడా మేలు జరుగుతుందని.. వానపడినా, ట్రాఫిక్ రద్దీ పెరిగినా, పీక్ అవర్స్ పేరిట.. ఇలా రకరకాలుగా బాదుతున్న క్యాబ్ అగ్రిగేటర్ కంపెనీల దూకుడుకు అడ్డుకట్ట పడుతుందని సామాన్యపౌరులు అభిప్రాయపడుతున్నారు. పైగా, పోటీ పెరిగి చార్జీలు తగ్గుతాయని పేర్కొంటున్నారు. ఉదాహరణకు.. 'నమ్మయాత్రి' యాప్ ప్రభావంతో ఇప్పటికే ప్రముఖ అగ్రిగేటర్ కంపెనీలు ఆటో డ్రైవర్లకు కమీషన్ విధానాన్ని తీసేసి సబ్స్క్రిప్షన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చాయి. అందు లో భాగంగా ఆటో డ్రైవర్లు రోజుకు రూ.49 చెల్లిస్తేచాలు. ప్రతి రైడ్లో వచ్చే లాభాల్లో కమీషన్ కింద 20-30శాతాన్ని అగ్రిగేటర్లకు చెల్లించాల్సిన పని లేదు. ఇవే కాదు.. ఖరీదైన ఫోన్లు వాడేవారికి ఎక్కువ చార్జీలు.. ఫోన్లో బ్యాటరీ తక్కువగా ఉన్నా కూడా అధిక చార్జీలు చూపించేలా అగ్రిగేటర్లు చేస్తున్న గిమ్మిక్కులకు కూడా సహకార్ ట్యాక్సీ చెక్ పెడుతుందని అభిప్రాయపడుతున్నారు. కాగా.. సహకార్ ట్యాక్సీ సర్వీసుతోపాటు, త్వరలో సహకార రంగంలో ఉన్నవారికి ఆర్థిక రక్షణ కల్పించేలా సహకార్ బీమా కంపెనీని ఏర్పాటు చేసే ఆలోచన కూడా ఉన్నట్టు అమిత్ షా గురువారం సభలో వెల్లడించారు.



# 17 ఏళ్ల ఆర్సీబీ కల నెరవేరిన వేళ

**చెపాక్ లో చెన్నైపై ఘన విజయం.. సొంతగడ్డపై చిత్తుగా ఓడిన చెన్నై..**
**బెంగళూరు కు రెండో విజయం - చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్**
**50 పరుగుల తేడా తో బెంగళూరు విజయం**



కొత్త కెప్టెన్ మరియు కొత్త సీజన్ తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఎదురుచూపులు చివరకు ముగిశాయి. 17 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న బెంగళూరు.. చెన్నై సొంత మైదానం చెపాక్ స్టేడియంలో జరిగిన తొలి సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ను ఓడించిన 17 ఏళ్ల తర్వాత నేడు విజయం సాధించింది. %ఖూా% 2025 లో రెండవ మ్యాచ్ లో, కొత్త కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వంలో, బెంగళూరు చెన్నై సూపర్ కింగ్స్ను వారి సొంత మైదానంలో 50 పరుగుల భారీ తేడాతో ఓడించింది. ఈ విధంగా, 18 ఐపీఎల్ సీజన్ల చరిత్రలో, చెపాక్ స్టేడియంలో చెన్నైపై బెంగళూరు విజయం సాధించడం ఇది రెండోసారి మాత్రమే. అలాగే, బెంగళూరు ఈ సీజన్లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేయగా, చెన్నై రెండు మ్యాచ్లో తొలి ఓటమిని ఎదుర్కొంది.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ చాలా రసవత్తరంగా కొనసాగింది. అయితే ఈ టోర్నమెంటులో భాగంగా ఇవాళ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య కీలక మ్యాచ్ జరుగింది .చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా.. రాయల్ చాలెంజర్స్ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య ఎనిమిదవ మ్యాచ్

చెన్నై: చెపాక్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అదరగొట్టింది. చెన్నై సొంతగడ్డపై 17 ఏళ్ల తర్వాత ఆర్సీబీ విజయం సాధించింది. 197 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన చెన్నై 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 146 పరుగులకే పరిమితం అయింది. దీంతో ఆర్సీబీ 50 పరుగుల తేడాతో గెలుపొందింది. చెన్నై టీమ్లో రచిన్ రవీంద్ర (41: 31 బంతుల్లో 5 ఫోర్లు) టాప్ స్కోరర్. రాహుల్ త్రిపాఠి (5), కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (0), దీపక్ హుడా (4), సామ్ కరన్ (8), శివమ్ దూబే (19), అశ్విన్ విఫలమయ్యారు. ధోనీ (30లి), జడేజా (25) రాణించారు. బెంగళూరు బౌలర్లలో జోష్ హేజల్ వుడ్ 3, యశ్ దయాల్ 2, లివింగ్స్టోన్ 2 వికెట్లు తీయగా, భువనేశ్వర్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు.

## చివరి ఓవర్లో ధోని మెరుపులు..



చేపాక్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్లో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈసారి చెన్నై సూపర్ కింగ్స్ సొంత మైదానంలో గెలవగలదా లేదా అనే దానిపై అందరి దృష్టి ఉంది. కానీ, ఈసారి బెంగళూరు బాగా సిద్ధమై వచ్చి చివరకు చెన్నై అనే అభేద్యమైన కోటను జయించడంలో విజయం సాధించింది. ఇందులో బెంగళూరు బ్యాట్స్మెన్స్, బౌలర్లు కీలక పాత్ర పోషించారు. కానీ, చెన్నై పేలవమైన ఫీల్డింగ్ కూడా దీనికి చాలా దోహదపడింది. ఐపీఎల్-2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. శుక్రవారం ఆ జట్టు చెన్నై సూపర్ కింగ్స్ను 50 పరుగుల తేడాతో ఓడించింది. 17 ఏళ్ల తర్వాత బెంగళూరు తన సొంత మైదానంలో చెన్నైని ఓడించింది. ఆ జట్టు చివరిసారిగా 2008 సీజన్లో గెలిచింది.

చెపాక్ స్టేడియంలో 197 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చెన్నై 20 ఓవర్లలో 8 వికెట్లకు 146 పరుగులు మాత్రమే చేయగలిగింది. మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని 16 బంతుల్లో 30 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు. అతను 3 ఫోర్లు, రెండు సిక్సర్లు కొట్టాడు. రచిన్ రవీంద్ర 41 పరుగులతో టాప్ స్కోరర్గా నిలిచాడు, రవీంద్ర జడేజా 25 పరుగులు చేశాడు.

**ప్లేయింగ్-11..**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: రజత్ పాటిదార్ (కెప్టెన్), ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, లియామ్ లివింగ్స్టోన్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హాజిల్వుడ్, యష్ దయాళ్.

**చెన్నై సూపర్ కింగ్స్:** రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్) , రచిన్ రవీంద్ర, రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, రవీంద్ర జడేజా, సామ్ కుర్రాన్, ఎంఎస్ ధోని (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, నూర్ అహ్మద్, మతిషా పతిరానా, ఖలీల్ అహ్మద్.

**రెండు జట్ల ఇంపాక్ట్ ప్లేయర్స్:**

చెన్నై సూపర్ కింగ్స్ ఇంపాక్ట్ ప్లేయర్స్: శివమ్ దూబే, కమలేష్ నాగర్కోటి, విజయ్ శంకర్, జామీ ఓవర్టన్, షేక్ రషీద్.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇంపాక్ట్ ప్లేయర్స్: సుయాష్ శర్మ, రసిఖ్ దార్ సలాం, జాకబ్ బెథెల్, స్వప్నిల్ సింగ్, మనోజ్ భాండాగే.





ఇది అయితే ఇందులో గెలిచిన చెన్నై సూపర్ కింగ్స్ మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో రాయల్ చాలెంజ్ బెంగుళూరు మొదట బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోనే మొదట బ్యాటింగ్ చేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి 196 పరుగులు చేసింది.

చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ వేయడంతో భారీ స్కోర్ చేయలేక పోయింది రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు. చెన్నై కాస్త లూస్ బౌలింగ్ వేస్తే% 250 కి పైగా రాయల్ చాలెంజెస్ బెంగళూరు జట్టు స్కోర్ చేసేది. ఇక రాయల్ చాలెంజర్స్ బ్యాటింగ్ విషయానికి వస్తే.. ఓపెనర్ సాల్ట్ 16 బంతుల్లో 32 పరుగులు చేశారు. ఇందులో ఒక సిక్సర్ తో పాటు నాలుగు బౌండరీలు ఉన్నాయి. 200 స్ట్రైక్ రేటుతో రఫ్ ఆడించాడు సాల్ట్. అటు డేంజర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 30 బంతుల్లో 31 పరుగులు చేశాడు. ఇందులో ఒక సిక్సర్ తో పాటు రెండు బౌండరీలు ఉన్నాయి. ఎక్కువ బంతులు తిని తక్కువ రన్స్ చేశాడు విరాట్ కోహ్లీ. టెస్ట్ మ్యాచ్ తరహాలో ఆడాడు. దేవదత్ పడిక్కల్ 14 బంతుల్లో 27 పరుగులు చేసి రెచ్చిపోయాడు. ఇందులో రెండు సిక్సర్లతో పాటు రెండు బౌండరీలు ఉన్నాయి. అటు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటీదర్ 32 బంతుల్లో 51 పరుగులు చేసి దుమ్ము లేపాడు. ఇందులో మూడు సిక్సర్లు అలాగే నాలుగు బౌండరీలు ఉన్నాయి.

159 స్ట్రైక్రేట్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రెచ్చిపోయాడు. అటు డేంజర్ ఆల్ రౌండర్ లివింగ్స్టన్ మరో సారి దారుణంగా విఫలమయ్యాడు. 9 బంతుల్లో పది పరుగులు మాత్రమే చేసి వెనుతిరిగాడు. జితేష్ శర్మ ఆరు బంతుల్లో 12 పరుగులు చేశాడు. టీమ్ డేవిడ్ 8 బంతుల్లో 22 పరుగులు చేసి.. దుమ్ము లేపాడు. ఇందులో మూడు సిక్సర్లతో పాటు ఒక బౌండరీ కూడా ఉంది. అటు చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ ( మూడు వికెట్లు తీయగా%ొ%. మతిషా పతిరన రెండు వికెట్లు పడగొట్టాడు. ఖలీల్ అహ్మద్ ఒక వికెట్ తీయగా అశ్విన్ ఒక వికెట్ తీశాడు.



సూర్య
హైదరాబాద్
శనివారం
29 మార్చి 2025

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## అభిమన్యు సింగ్ నటనలో కొత్తకోణం చూపిస్తాడు



నటుడు అభిమన్యుసింగ్ 'L2: ఎంపురాన్'తో మలయాళ సినిమాలో అరంగేట్రం చేశారు. ఆయన మొదటి సినిమానే ఇంత విస్తృత స్థాయి, బిగ్ స్కేల్ ఉన్న చిత్రం కావడంతో ఆయన్ను అదృష్టం వరించిందనే చెప్పాలి. 'గబ్బర్ సింగ్' చిత్రంతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకొని పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించారు. ఇప్పుడు సూపర్‌స్టార్ మోహన్‌లాల్, పృధ్వీరాజ్ సుకుమారన్, కరోలిన్ కోజియోల్ వంటి హాలీవుడ్ నటులతో కలిసి ఎంపురాన్ చిత్రంలో మెయిన్ విలన్‌గా నటించారు. ఈ సినిమాలో అభిమన్యు సింగ్ నటన చాలా బాగుందని, ఎంతో ప్రత్యేకంగా ఉందని ప్రేక్షకులు మాట్లాడం విశేషం. ఈ సందర్భంగా నటుడు అభిమన్యు.. ఎంపురాన్ సినిమాలోని తన పాత్రను ప్రజలు ఆదరిస్తున్నందుకు చాలా కృతజ్ఞుడిని తెలిపారు. దేశవ్యాప్తంగా మంచి ప్రశంసలు అందుతున్నాయి. ఒక నటుడికి ఇంతకంటే ఎక్కువ ఏమీ కావాలి అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అభిమన్యు సింగ్ ప్రస్తుతం 'OG' చిత్రంలో నటిస్తున్నారు. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తుండగా అభిమన్యు విలన్‌గా నటిస్తున్నాడు. తెలుగు సినిమాల్లో ఉండే రెగ్యూలర్ విలన్ లా కాకుండా 'OG'లో తన పాత్ర సరికొత్తగా ఉంటుందని చెప్పాడు. "ఈ పాత్రకు భిన్నమైన షేడ్స్ ఉన్నాయి. పాత్ర ప్రారంభం ఎంత భిన్నంగా మొదలౌతుందో అంతే భిన్నంగా ముగుస్తుందని పేర్కొన్నారు. ఈ పాత్రను తెర మీద చేస్తున్న ప్రేక్షకులు కొన్నిసార్లు ద్వేషిస్తారు, కొన్నిసార్లు ఇష్టపడతారు అన్నారు. అలాగే డైరెక్టర్ సుజిత్ ఒక మంచి విజన్ ఉన్న దర్శకుడు అని పేర్కొన్నారు. ఓజీ సినిమా చాలా బాగా రూపొందుతుందని పవన్ కల్యాణ్ తో రెండోసారి కలిసి పనిచేసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.


## కంగారు దేశంలో

సమంత రూత్ ప్రభు కొద్దిరోజులుగా ప్రకృతి అందాల నడుమ సేద దీరుతోంది. సిటాడెల్ హనీ బన్నీ సిరీస్ తర్వాత కొంత గ్యాప్ తీసుకున్న సమంత రక్త్ బ్రహ్మండ్ సిరీస్ పైనా దృష్టి సారించింది. ఇటీవల సొంత బ్యానర్ సినిమా బంగారం షెడ్యూల్ గురించి ప్రణాళికల్ని సిద్ధం చేస్తోంది. ఇలాంటి సమయంలో కొంత గ్యాప్ తీసుకుని ఆస్ట్రేలియా టూర్‌ని ప్లాన్ చేసింది. ప్రస్తుతం కంగారూ దేశం నుంచి సామ్ ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లోకి వచ్చాయి. తాజాగా ఫెదర్‌డేల్ సిడ్నీ వైల్డ్‌లైఫ్ పార్క్‌ను సందర్శించిన సమంత అక్కడ ప్రకృతి - జంతువుల మధ్య వెకేషన్ దేని ఆస్వాధించింది. గురువారం సమంత ఇన్‌స్టాలో చాలా ఫోటోలను పోస్ట్ చేసారు. ప్రకృతి, జంతువులు.. మంచి వైబ్‌లు! కంగారూలకు ఆహారం ఇవ్వడం నుండి నిద్రపోతున్న కోలాలను గుర్తించడం



వరకు, ఇది చాలా అందమైన సమయం! వన్యప్రాణుల కోసం ఆస్ట్రేలియన్ లు చేసే అద్భుతమైన పునరావాస పనులన్నింటికీ పార్క్ నిర్వాహకులకు ప్రధాన అభినందనలు అని రాశారు.కటాప్, నీలిరంగు డెనిమ్ ప్యాంటు, స్టైలిష్ బూట్లు - హ్యాట్ ధరించి, సమంత అభయారణ్యంలో షికార్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. నెటిజన్లు హార్ట్ ఎమోజీలతో చిలిపిగా మాట్లాడారు. సమంతకు విష్ చేసారు. సమంత చివరిగా ప్రైమ్ వీడియో సిరీస్ సిటాడెల్: హనీ బన్నీలో వరుణ్ ధావన్‌తో కలిసి కనిపించింది. భారతదేశంలో ఈ సిరీస్ చక్కని ఆదరణ దక్కించుకుంది. ఈ యాక్షన్-ప్యాక్డ్ సిరీస్ 2024 ఫిల్మ్‌ఫేర్ ఓటిటి అవార్డ్స్‌లో ఉత్తమ సిరీస్ (విమర్శకులు), ఉత్తమ స్క్రీన్‌ప్లే అవార్డులను గెలుచుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. సిటాడెల్: హనీ బన్నీ .. అమెజాన్ ప్రైమ్ వీడియోలో అమెరికన్ టెలివిజన్ సిరీస్ సిటాడెల్‌కి భారతీయ స్పిన్-ఆఫ్.

## జాన్వీ, అనన్యపై కన్నేసిన హీరో



షష్ఠిపూర్తికి ఇంకొన్ని రోజులే మిగిలి ఉంది. 60 వయసు హీరో తన వయసులో సగం కంటే తక్కువ (28 ఏళ్ల) వయసున్న హీరోయిన్ తో నటించాడు. అది సరిపోదు అన్నట్టు జాన్వీ, ఖుషీ, అనన్య లాంటి యంగ్ అమ్మాయిలతోను నటించాలనుకుంటున్నాడట. ఇది విచిత్రమే అయినా కానీ, అందుకు ఏమాత్రం అవకాశం లేనందుకు చాలా బాధపడిపోతున్నాడు పాపం. అంటే .. ది గ్రేట్ సల్మాన్ భాయ్. అతడు మరికొద్ది రోజుల్లోనే షష్ఠిపూర్తి చేసుకోవడానికి రెడీగా ఉన్నాడు. అమీర్ ఖాన్ 60వ పుట్టినరోజు జరుపుకోగా, ఖాన్‌ల త్రయంలో షారూఖ్, సల్మాన్ కూడా 60వ పుట్టినరోజు జరుపుకోవడానికి రెడీ అవుతున్నారు. అయినా ఇంకా టీనేజీ అమ్మాయిలతో ఛాన్స్ వస్తే నటించేందుకు సిద్ధంగా ఉన్నారు. జనం ఏం అనుకుంటారోననే సందేహం కారణంగా వీళ్లు ఎవరూ టీనేజీ హీరోయిన్లతో నటించడం లేదట. ఇప్పుడు ఇదే విషయాన్ని పబ్లిక్ వేదికపై ధృవీకరించాడు సల్మాన్‌భాయ్. సికందర్ ప్రచారంలో మాట్లాడుతూ... అనన్య పాండే, జాన్వీ కపూర్‌లతో కలిసి పనిచేయాలనుకుంటున్నా కానీ.. వయస్సు అంతరం కారణంగా ప్రజలు తనను తిడతారని భయపడుతున్నానని భాయ్ అన్నాడు. వయసు అంతరం గురించి మాట్లాడుతూ తనను యంగ్ బ్యూటీస్ కి దూరం చేసారని కూడా ఆవేదన చెందాడు. వారితో కలిసి నటిస్తే అది మంచి అవకాశం అని భావిస్తాను కానీ! అంటూ నసిగాడు. నేను ఎవరితో అయినా కలిసి పని చేస్తూనే ఉంటాను! అని సల్మాన్ అన్నాడు.

# దసరా బరిలో సినిమాల లెక్క


**సంక్రాంతి తర్వాత సినిమాల పండగ అంటే అది దసరా మాత్రమే. ఇయర్ సెకండ్ హాఫ్‌లో ఎక్కువ రోజులు స్కూల్ హాలిడేస్ ఇచ్చే పెద్ద పండగ కాబట్టి ఆ టైంలో సినిమాలు రిలీజ్ చేస్తే బాక్సాఫీస్ కళకళలాడుతుందని అంటారు. ప్రతి ఏడాది లాగానే దసరాకి భారీ సినిమాలు రిలీజ్ అవుతాయి. స్టార్ సినిమాల మధ్య ఫైట్ సంక్రాంతికి ఎంత ఇంట్రెస్టింగ్‌గా ఉంటుందో తెలిసిందే ముఖ్యంగా ఫెస్టివల్ టైంలో ఈ పోటీ మరింత రసవత్తరంగా ఉంటుంది.**







ఈసారి దసరా బరిలో దిగే సినిమాల మీద ఆడియన్స్ ఆసక్తిగా ఉన్నారు. ఐతే ప్రస్తుతానికి అఫీషియల్‌గా ఏ సినిమా చెప్పకపోయినా ఈ దసరాకి సినిమాల ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా ఉండబోతుందని అర్థమవుతుంది. ఈ దసరాకి బాలకృష్ణ అఖండ 2 వస్తుంది. బోయపాటి శ్రీను డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. దసరాకి పర్ఫెక్ట్ ఫీస్ట్ ఇచ్చేలా అఖండ 2 రెడీ అవుతుంది. మరోపక్క మెగా మేనల్లుడు సాయి తేజ్ సంబరాల యేటి గట్టు సినిమా కూడా దసరాకి రిలీజ్ అవబోతుంది. రోహిత్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా కూడా భారీ అంచనాలతో వస్తుంది. ఐతే ఈ మూవీని దసరా రిలీజ్‌కి రెడీ అవుతున్నారు. వీటితో పాటుగా రెబల్ స్టార్ రాజా సాబ్‌ని కూడా సరా బరిలో దించే ప్లానింగ్‌లో ఉన్నారని టాక్. అదే జరిగే మాత్రమే



దసరా కచ్చితంగా సంథింగ్ స్పెషల్‌గా ఉండబోతుందని తెలుస్తుంది. ఇవే కాకుండా ఫెస్టివల్ సీజన్ వస్తే తెలుగు బాక్సాఫీస్ పై డబ్బింగ్ సినిమాల హంగామా తెలిసిందే. అందుకే కచ్చితంగా దసరా ఫైట్ మన సినిమాలతో పాటు మరి కొన్ని ఇంట్రెస్టింగ్ కాంబినేషన్స్‌తో ఫైట్ ఉంటుందని అర్థమవు తుంది. ప్రస్తుతానికి బాలయ్య, తేజ్, ప్రభాస్ సినిమాలు మాత్రమే లైన్ లో ఉన్నాయి. ఐతే అప్పటికప్పుడు ఏ సినిమాలైనా దసరాకి రిలీజ్ చేసినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర సినిమా జూన్, జూలై రిలీజ్ అంటున్నారు. ఒకవేళ ఆ సినిమా కూడా దసరాకి వస్తే మాత్రం సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది. ఈ సినిమాల ఫైట్ తో దసరాని మరింత కలర్ ఫుల్‌గా చేసుకోవాలని ఫ్యాన్స్ ఖుషిగా ఉన్నారు.




## పాప్‌కార్న్, కూల్ డ్రింక్స్‌లో నిర్మాతలకూ... వాటా

**ఎంటర్‌టైన్మెంట్ కు డిమాండ్ ఎక్కువైన నేపథ్యంలో దాదాపు చాలా మంది ఫ్యామిలీతో కలిసి నెలకోసారైనా సినిమాకు వెళ్లాల్సిందే అనుకుంటున్నారు. సినిమాకు వెళ్లాలనే కోరిక ఉన్నప్పటికీ ఫ్యామిలీతో కలిసి వెళ్తే ఖర్చు గురించి చూసుకుని వెనుకడేగుస్తున్నారు. దానికి కారణం పెరుగుతున్న టికెట్ రేట్లతో పాటూ పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ రేట్లు. అన్ని సినిమాలకు టికెట్ రేట్లు పెరగకపోయినా పాప్ కార్న్, కూల్ డ్రింక్ రేట్లు మాత్రం ఎప్పుడూ ఒకేలా ఉంటున్నాయి. వాటి రేటు మాస్ థియేటర్లలో ఒకలా ఉంటే మల్టీప్లెక్సుల్లో మరోలా ఉంటుంది.**



మల్టీప్లెక్సులో అయితే టికెట్ రేటు కంటే పాప్‌కార్న్ రేటే ఎక్కువ. ఫ్యామిలీతో కలిసి నలుగురు సినిమాకు వెళ్లాలంటే అయ్యే ఖర్చును ముందుగానే లెక్కేసుకుని వెనుకడుగేస్తున్నారు నార్మల్ ఆడియన్స్. ఈ విషయంపై సికిందర్ ప్రమోషన్స్ లో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ గొంతు విప్పారు. టికెట్ రేట్లు, పాప్‌కార్న్, కూల్ డ్రింక్స్ రేట్లను పరిమితం చేయడానికి ఆయన తన మద్దతును తెలిపారు. అంతేకాదు ఈ ఆదాయంలో నిర్మాతలకు కూడా వాటా దక్కాలని సల్మాన్ నొక్కి మరీ చెప్తున్నారు. ఇదే సందర్భంగా దేశంలో ఉన్న థియేటర్ల కొరత గురించి కూడా సల్మాన్ మాట్లాడారు. భారతదేశంలో చాలా తక్కువ థియేటర్లు ఉన్నాయని, ఎంతలేదన్నా ఇండియా మొత్తానికి 20 వేలకు పైగా థియేటర్లు కావాలని ఆయన అన్నారు. రాజస్తాన్‌లోని మండవాలో ఎంతోమంది బిలీయనీర్లు ఉన్నప్పటికీ అక్కడ మూవీ థియేటర్ లేకపోవడం వల్ల ఆ ఏరియా ప్రజలు సినిమా చూడాలంటే దాని కోసం రెండున్నర కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని సల్మాన్ తెలిపారు. మాస్, క్లాస్ సినిమాల మధ్య తేడా రోజురోజుకీ తగ్గిపోతుందన్న సల్మాన్, మల్టీప్లెక్స్ ఆడియన్స్ కూడా థియేటర్లలో రచ్చ చేస్తున్నారని, అందుకే మాస్ థియేటర్లకు క్రేజ్ బాగా పెరిగిందని ఆయన అన్నారు. పీవీఆర్, ఐనాక్స్ లాంటి పెద్ద ఎద్ద మల్టీప్లెక్సులున్న వాళ్లు కూడా మాస్ మూవీని, ఆ యుఫోరియాను ఎంజాయ్ చేయడానికి మాస్ థియేటర్లకు వెళ్లి సినిమాలు చూస్తున్నారని ఆయన అన్నారు. ఇక సల్మాన్ విషయానికొస్తే, గత కొన్ని సినిమాలుగా ఆయన నటించిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచినవే. ఇప్పుడు ఆయన హీరోగా కోలీవుడ్ డైరెక్టర్ మురుగదాస్ దర్శకత్వంలో సికిందర్ అనే సినిమా చేశాడు. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా ఈద్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సల్మాన్ ఈ సినిమా సక్సెస్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

## 27మంది టాప్ స్టార్స్‌తో...!

మార్వెల్ స్టూడియోస్ నుంచి మోస్ట్ అవైటెడ్ మూవీ అవెంజర్స్: డూమ్స్‌డే రాక కోసం ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉత్కంఠగా వేచి చూస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానులను ఉర్రూతలూగించేదే. తాజాగా ఈ మూవీ తారాగణాన్ని ఎంసియు వెల్లడించింది. నిజానికి ఇందులో సుపరిచితమైన మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ (MCU) ముఖాలు -X-మెన్, ఫెంటాస్టిక్ ఫోర్ ఫ్రాంచైజీల నుండి కొత్త నటీనటులను చిత్రబృందం ఎంచుకుంది. మొత్తం 27 మంది టాప్ స్టార్లు ఈ సినిమాలో నటిస్తుండడం నిజంగా సంచలనం. మార్వెల్ స్టూడియోస్ షేర్ చేసిన వివరాల ప్రకారం... తారాగణంలో క్రిస్ హెమ్స్‌వర్త్ (థోర్), టామ్ హిడిల్‌స్టన్ (లోకీ), ఆంథోనీ మాకీ (కెప్టెన్ అమెరికా), పాల్ రూడ్ (యాంట్-మ్యాన్), లెటిటియా రైట్ (బ్లాక్ పాంథర్), సిము లియు (షాంగ్-చి), విన్‌స్టన్ డ్యూక్ (ఎం బాకు) ఉన్నారు. ఇతర తారాగణంలో సెబాస్టియన్ స్టాన్ (ది వింటర్ సోల్జర్), ఫ్లోరెన్స్ పగ్ (యెలెనా బెలోవా), వ్యాట్ రస్సెల్ (యుఎస్ ఏజెంట్) వంటి త్వరలో రానున్న థండర్‌బోల్ట్స్ చిత్రం నుండి నటులు కూడా ఉన్నారు. ఈ చిత్రంలో ఎక్స్-మెన్ నటులు పాట్రిక్ స్టీవర్ట్ (ప్రొఫెసర్ X), ఇయాన్ మెక్‌కెల్లెన్ (మాగ్నెటో), జేమ్స్ మార్స్‌డెన్ (సైక్లోప్స్), రెబెక్కా రోమిజ్న్ (మిస్టిక్) లను చేర్చినట్లు మార్వెల్ ప్రకటించింది. గతంలో గాంబిట్ సినిమాలో నటించిన చానింగ్ టాటమ్ కూడా ఈ చిత్రంలో కనిపిస్తారు. ది ఫెంటా స్టిక్ ఫోర్ స్టార్లు పెడ్రో పాస్కల్ (మిస్టర్ ఫెంటాస్టిక్), వెనెస్సా కిర్బీ (ది ఇన్విజిబుల్ ఉమెన్), ఎబోన్ మోస్-బాచ్రాచ్ (ది థింగ్), జోసెఫ్ క్విన్ (ది హ్యూమన్ టార్చ్) తారాగణంలో చేరతారు. 2023లో లైంగిక దుష్ప్రవర్తన ఆరోపణలు ఎదుర్కొన్నా కానీ... బ్లాక్ పాంథర్: వకాండ ఫరెవర్‌లో నామోర్ పాత్ర పోషించిన టెనోచ్ హుయెర్టా మెజియా కూడా తారాగణంలో చేరుతున్నారు.





## డిజైనర్ లుక్‌లో మలైకా

**బికినీలు స్విమ్ సూట్లు జిమ్ వేర్.. దుస్తులు ఏవైనా అందులో వేడెక్కించడం మలైకా ప్రత్యేకత. చీరకట్టులోను చిల్లింగ్ అందాలతో మతులు చెడగొడుతుంది. ఇప్పుడు అందమైన వైట్ అండ్ గోల్డ్ లెహంగాలో మలైకా ఫోజులు కుర్రకారు గుండెల్లో గుబులు పెంచుతున్నాయి. ఇది సురిలీ గోయెల్ లెహెంగా... మలైకా ఫోటోషూట్ బ్యాక్ గ్రౌండ్ పెయింటింగు ప్రత్యేకంగా హైలైట్ అయింది. 51 ఏళ్ల మలైకా కు సెలబ్రిటీ స్టైలిస్ట్ ఆస్తా శర్మ ఈ లుక్‌ను స్టైలింగ్ చేసారు.**

ఈ ఖరీదైన డిజైనర్ లెహంగా తొమ్మిది అడుగుల పొడవుతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. చురిదార్ స్లీవ్స్ ఐవరీ బ్లౌజ్‌తో బంగారు రంగు పూల ఎంబ్రాయిడరీ డిజైన్ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా మలైకా అందాలను ప్లంగింగ్ వి-నెక్‌లైన్ అద్భుతంగా ఎలివేట్ చేసింది. ఇది అభిమానులకు ప్రత్యేకమైన కనువిందు. మలైకా తన లుక్ కు ఎత్నిక్ గోల్డ్ చోకర్ నెక్లెస్, స్టేట్మెంట్ రౌండ్ చెవిపోగులు, తెల్లటి ముత్యాల పూసలను జోడించింది. మత్తు చల్లే కనుల అందాలతో మలైకా మైమరిపించింది. మలైకా అరోరా ఎత్నిక్ చిక్ అవతార్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. ఏజ్ లెస్ బ్యూటీగా చెలమాణి అవుతున్న మలైకా అర్జున్ కపూర్ నుంచి విడిపోయాక పూర్తిగా ఒంటరి. ప్రస్తుతం కెరీర్ పై మాత్రమే దృష్టి సారించింది. రియాలిటీ షోలు ఫ్యాషన్ షోలతో భారీగా ఆర్జిస్తోంది. సోషల్ మీడియా ప్రకటనలు, పోస్టింగులతోను లక్షల్లో ఆదాయం ఆర్జిస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044